సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

ఆదివారం | 25 జనవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 95
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం సప్తమి రా.9.10, రేవతి మ.12.16, వర్జ్యం లేదు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.07 నుంచి 4.51 వరకు

## విదేశీ పెట్టుబడులు
# యువతకే

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మేళా ప్రారంభించిన మోడీ**

- ఆ దిశగానే విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు
- రోజ్‌గార్ మేళాలో జాబ్స్ పొందిన 61వేల మందికి ప్రధాని పిలుపు
- అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ చేసిన మోడీ
- దేశ రక్షణ, ఆరోగ్య, విద్యా, ఇంధన రంగాలను బలోపేతం చేయాలి
- ఎఫ్‌డీఐలు ఎంతగా పెరిగితే, అంతగా ఉద్యోగ అవకాశాలు


6 లో

ప్రపంచ దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య, వలస విధానాల ఒప్పందాలు కూడా దేశ యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. నూతన అవకాశాలు భారత గడ్డపైన, విదేశాల్లోనూ ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత భారత్‌లో ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే అంశానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 61వేల మందికిపైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేసే కార్యక్రమాన్ని శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

## అమెరికాకు విమానాలు
# రద్దు



యూఎస్‌కు విమానాల రద్దుపై ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది.. అమెరికాలో సంభవించే.. చారిత్రాత్మకంగా నమోదయ్యే అవకాశం ఉన్న శీతాకాల తుఫాను నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఈ ప్రకటన చేసింది.

- ఎయిర్ ఇండియా ప్రకటన
- ప్రయాణాలపై వాతావరణం తీవ్ర ప్రభావం
- ప్రయాణికులు మరియు సిబ్బంది భద్రత కోసమే ఈ నిర్ణయం

6 లో

# స్టార్టప్‌లకు కేంద్రంగా 'టీ-హబ్'


వివరాలు-2లో

టీ-హబ్ లక్ష్యాలను నీరుగార్చేలా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందని, అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టీ-హబ్?కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖండించారు. టీ-హబ్??ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయం గురించి అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. టీ-హబ్?ను ప్రత్యేక స్టార్టప్?ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు. ఇంక్యుబేటర్?గా, ఇన్నోవేషన్? క్యాటలిస్ట్?గా స్టార్టప్లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ-హబ్??లో ఇతర ఆఫీసులు ఉండకూడదని, అలాంటి ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## యూనస్ ఒక ఫాసిస్ట్,
# దేశ ద్రోహి

- స్వార్థంతో దేశాన్ని రక్తమోడించాడు
- దేశప్రజలంతా ఏకం కావాలి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి
- బంగ్లాదేశీయులకు మాజీ ప్రధాని షేక్ హసీనా పిలుపు


6 లో

# సింగరేణిపై కట్టుకథల ప్రచారం


2 లో

- సింగరేణి ఉద్యోగుల మానసికస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు
- పుకార్లు పుట్టిస్తున్నారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆగ్రహం
- తప్పుడు కథనాలతో తన ప్రతిష్టను భంగం చేస్తానంటే ఊరుకోనని హెచ్చరిక
- టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలేనని మండిపాటు

తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా కథనాలు, పుకార్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు అంటూ ఒక పత్రిక రాసిన విషపు కథనంతో వివాదం మొదలైందని గుర్తు చేశారు. కట్టుకథలు, ఊహాగానాలతో రోజుకో కథ వండివారుస్తున్నారని, ఏ దోపిడీదారు కోసమే, ఎవరి ప్రయోజనాల కోసమో ఈ కథనాలు వస్తున్నట్లు అనిపిస్తోందని, కొద్దిమందికి లబ్ధి చేసేందుకు సింగరేణిలో సైట్ విజిట్ అనే నిబంధన పెట్టారని ఊహించుకుని రాశారని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్
# చాలా దుర్మార్గం


2 లో

- ఇది రాజకీయ కక్ష అని అనడం సరికాదు
- దోషులకు కఠిన శిక్షలు తప్పవు
- మంత్రి జూపల్లి

ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఫోన్?ట్యాపింగ్ అనేది చాలా దుర్మార్గమని.. దానిని రాజకీయ కక్ష అని అనడం సరికాదని ఆయన అన్నారు.

## అంతా ఇంతే!




మెల్లగా ట్రంప్ మీ దారికొస్తున్నాడు సార్ !

## దేనికైనా
# మేం రెడీ



- ట్రంప్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన ఇరాన్ ప్రతినిధి
- అమెరికా అధ్యక్షుడి హెచ్చరికలు తమకు కొత్తవి కాదని వెల్లడి

ఇరాన్‌ను నాశనం చేస్తానని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్ హాకీం ఇలాహీ మండిపడ్డారు. ట్రంప్ వ్యాఖ్యలు కొత్తవి కాదని, అయినా దేనికైనా తాము సిద్ధంగా ఉన్నట్లు భారత్‌లో ఉన్న ఆయన వెల్లడించారు.

## బీసీల హక్కులు
# కొల్లగొడుతున్న ప్రభుత్వాలు

- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- నేడు కర్నూల్లో బీసీ ఉద్యోగుల మహాసభ
- వేలాదిగా తరలి రానున్న దక్షిణ భారత బ్యాంక్ ఉద్యోగులు
- బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య

కేంద్ర - రాష్ట్ర బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్లు కల్పించాలని ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలనీ డిమాండ్ చేస్తూ నేడు కర్నూలులో దక్షిణ భారత బ్యాంక్ ఉద్యోగుల మహాసభ జరుగుతుంది. ఈ సభకు తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర నుంచి ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సభకు బ్యాంక్ ఉద్యోగుల హాజరు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు.


7 లో

## కాంగ్రెస్ - బిఆర్ఎస్‌లు సింగరేణి దోచుకుంటున్నాయి



- కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమే
- సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దు
- సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## గవర్నర్ పదవిని ఆర్ఎన్ రవి
# అవమానిస్తున్నారు

- గతంలో ఆయనలా ఎవరూ లేరు
- తమిళనాడు గవర్నర్‌పై సీఎం స్టాలిక్ కీలక వ్యాఖ్యలు
- దేశభక్తి గురించి తమకు పాఠాలు నేర్పించాల్సి అవసరం లేదన్న సీఎం స్టాలిన్


6 లో

అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా గవర్నర్ ఆర్ఎన్ రవి తన పదవిని అవమానించారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఆయన చర్యలను విమర్శించక తప్పడం లేదని, గతంలో తమిళనాడుకు వచ్చిన గవర్నర్లు ఎవరూ రవిలా లేరని అన్నారు. దేశభక్తి తమకు గౌరవం ఉందని, ఎవరూ పాఠాలు నేర్పించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.




# సింగరేణిపై కట్టుకథల ప్రచారం



● సింగరేణి ఉద్యోగుల మానసికస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు ● పుకార్లు పుట్టిస్తున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆగ్రహం

● తప్పుడు కథనాలతో తన ప్రతిష్టను భంగం చేస్తానంటే ఊరుకోనని హెచ్చరిక

● టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలేనని మండిపాటు

హైదరాబాద్ : తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా కథనాలు, పుకార్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు అంటూ ఒక పత్రిక రాసిన విషపు కథనంతో వివాదం మొదలైందని గుర్తు చేశారు. కట్టుకథలు, ఊహాగానాలతో రోజుకో కథ వండివారుస్తున్నారని, ఏ దోపిడీదారు కోసమే, ఎవరి ప్రయోజనాల కోసమో ఈ కథనాలు వస్తున్నట్లు అనిపిస్తోందని, కొద్దిమందికి లబ్ధి చేసేందుకు సింగరేణిలో సైట్ విజిట్ అనే నిబంధన పెట్టారని ఊహించుకుని రాశారని తెలిపారు. అనుకున్న వ్యక్తులకు టెండర్లు ఇచ్చేందుకే నిబంధనలు మార్చారని కథలు అల్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైట్ విజిటింగ్? అనేది తనకు మేలు జరిగేందుకే పెట్టారని రాశారని, ఒక పత్రిక కథనం ఆధారంగా మరో నేత ఒక లేఖ రాశారని పేర్కొన్నారు.

సింగరేణి అనేది ఒక అటానమస్ సంస్థ అని, సింగరేణి సంస్థలో ప్రతి నిర్ణయం మంత్రిమండలి వద్దకు రాదని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ ప్రోసీజర్స్ ప్రకారమే నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఆరోపణలు రాగానే టెండర్లు రద్దు చేయాలని చెప్పి వెళ్లిపోయానని, తర్వాత అయినా తప్పు గ్రహించి మార్చుకుంటారని భావించానని తెలిపారు. సైట్ విజిట్ అనే నిబంధన కోల్? ఇండియా 2018లో పెట్టిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోల్? ఇండియా నిబంధన ప్రకారమే సైట్? విజిట్? తప్పనిసరి అని సింగరేణి సంస్థ 2021లో పెట్టిందని అన్నారు. 2018, 2021లో తాము అధికారంలో ఉన్నామా అని ప్రశ్నించారు. సెంట్రల్ మైనింగ్?, డిజైనింగ్? అండ్ ప్లానింగ్? అనే సంస్థ సైట్ విజిట్? అనే నిబంధన పెట్టిందని, కేంద్ర ఆధీనంలోని ఎన్?ఎండీసీ కూడా 2021లో బిడ్డర్లు సైట్? విజిట్? సర్టిఫికెట్? అప్?లోడ్? చేయాలని నిబంధన పెట్టిందని అన్నారు.దేశంలోని చాలా కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ నిబంధనలు అమలు చేస్తున్నాయని, అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ రైల్వే, హిందూస్థాన్ కాపర్? లిమిటెడ్?లోనూ ఇదే నిబంధన ఉందని, కాంట్రాక్టర్, వెండర్? సైట్ విజిట్? చేయాలని హెచ్‌పీసీఎల్‌లోనూ ఉందని గుర్తు చేశారు.

టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలే : సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారని, ఒక పత్రిక దురుద్దేశంతో రాసిన కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని గుర్తు చేశారు. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించానని గుర్తు చేశారు. మైనింగ్? సంస్థల్లో వాహనాలు నడుపుతున్న వారికి డీజిల్‌పై పన్ను మినహాయింపు దేశంలో ఎక్కడా లేదని, డీజిల్ చోరీ జరగకుండా చూడాలని ఆదేశించానని, నైనీ కోల్? బ్లాక్?కు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని అన్నారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే 20 టెండర్లు బీఆర్?ఎస్? హయాంలోనే జరిగాయని, సృజన్?రెడ్డి మామ ఉపేందర్‌రెడ్డిని బీఆర్?ఎస్?లో చేర్చుకున్నది వాళ్లేనని, కాంట్రాక్టుల ఆశ చూపి కందాల ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు. సృజన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కల్యాణఖని ఓపెన్? టెండర్ దక్కించుకున్నది ఆర్.విద్యాసాగర్‌రావు సంస్థ అని, ఆర్?జీ ఓసీ-2 టెండర్ దక్కించుకున్నది సీ-5 ఇంజినీరింగ్? సంస్థ, సీ-5 ఇంజినీరింగ్? డైరెక్టర్లు నిశాంత్‌రావు, మదన్‌మోహన్‌రావు బీఆర్ఎస్ నేతల బంధువులేనని తెలిపారు. ఎస్ఆర్‌పీ- ఓపీ2 టెండర్? సంస్థ దక్కించుకున్నది హర్ష కంపెనీ అని, తమ హయాంలో వేసిన 5 టెండర్లలో 4 టెండర్లు దక్కించుకున్నది బీఆర్?ఎస్? నేతలేనని, పారదర్శక టెండర్ల వల్లే బీఆర్ఎస్ నేతలు కూడా టెండర్లు పొందగలిగారని వివరించారు.

నా ప్రతిష్టను భంగం చేస్తానంటే ఊరుకోను : తెలంగాణ ఆస్తులు పరిరక్షించడం తన బాధ్యతని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి ప్రాంతంలో మండుటెండల్లో పాదయాత్ర చేశానని గుర్తు చేశారు. మంచి క్వాలిటీ ఉన్న బొగ్గు గనులను సింగరేణి సంస్థ దక్కించుకునేలా కృషి చేస్తున్నామని, సింగరేణి సంస్థ కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా కీలక ఖనిజాల మైనింగ్ చేపట్టేలా చేస్తున్నామని పేర్కొన్నారు. తన పరువు, ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు కథనాలు రాశారన్న ఆయన 40 ఏళ్లుగా తాను సంపాదించుకున్న ప్రతిష్టను ఒక్క కథనంలో భంగం చేస్తానంటే ఊరుకోనని హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవం తెలుసుకుని తప్పు ఒప్పుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు.

## స్టార్టప్‌లకు కేంద్రంగా ‘టీ-హబ్’

### సీఎస్‌కు సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో స్టార్టప్‌ల సంస్కృతిని బలోపేతం చేసేందుకు ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన టీ-హబ్ ప్రాధాన్యతను తగ్గించే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీ-హబ్‌లోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తున్నారనే వార్తలపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన అక్కడి నుంచే ఫోన్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో మాట్లాడి కీలక ఆదేశాలు జారీ చేశారు.

టీ-హబ్ అనేది కేవలం ఒక భవనం కాదని, అది వేలాది మంది యువ పారిశ్రామికవేత్తల కలలకు ప్రతిరూపమని సీఎం పేర్కొన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను టీ-హబ్?కు తరలించాలనే ఆలోచన ఉంటే దానిని వెంటనే విరమించుకోవాలని అధికారులను ఆదేశించారు. టీ-హబ్ కేవలం స్టార్టప్?ల కేంద్రంగా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్?గా మాత్రమే కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.

**స్టార్టప్‌ల కోసమే ప్రత్యేక కేటాయింపు**

ప్రభుత్వ కార్యాలయాల వల్ల స్టార్టప్ వాతావరణానికి విఘాతం కలగకూడదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఒకవేళ ప్రభుత్వ కార్యాలయాలకు స్థల సమస్య ఉంటే, అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలను వెతకాలని, అంతేకానీ టీ-హబ్ ఉనికిని దెబ్బతీయవద్దని సూచించారు. దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్?గా పేరుగాంచిన ఈ సంస్థను అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**నూతన ఆవిష్కరణలకు పెద్దపీట**

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చడంలో టీ-హబ్ పాత్ర కీలకమని, అక్కడ పని చేసే యువతకు స్వేచ్ఛాయుతమైన, సృజనాత్మకమైన వాతావరణం అవసరమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల జోక్యం అక్కడ ఉండకూడదని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు, కొత్త స్టార్టప్?లను ప్రోత్సహించేందుకు టీ-హబ్?ను ఒక ప్రత్యేక ‘ఐకాన్’గా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో టీ-హబ్?లోకి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ప్రక్రియకు బ్రేక్ పడింది. ఐటీ రంగానికి అంకుర సంస్థలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ నిర్ణయం మరోసారి చాటిచెప్పింది.

# అందరి బాగోతాలను బయటపెడతాం



● ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో అక్రమాల గుర్తింపు ● త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్

● ధరణి పోర్టల్ లోసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు ● 9 జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు

●ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు.ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు.

ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నారని విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ చాలా దుర్మార్గం

● ఇది రాజకీయ కక్ష అని అనడం సరికాదు

● దోషులకు కఠిన శిక్షలు తప్పవు ● మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఫోన్?ట్యాపింగ్ అనేది చాలా దుర్మార్గమని.. దానిని రాజకీయ కక్ష్య అని అనడం సరికాదని ఆయన అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్?ట్యాపింగ్?లో పాత్రధారులెవరో, సూత్రధారులెవరో తెలియాల్సి ఉందన్న మంత్రి.. దీనిని దిగజారుడు తనమే అంటారని చెప్పుకొచ్చారు. ప్రజాధనంతో నడిచేది విజిలెన్స్ డిపార్ట్?మెంట్ అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తు జరిపించవద్దా.? అని ప్రశ్నించారాయన. ఫోన్?ట్యాపింగ్ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు. ఫోన్?.. ట్యాపింగ్ అవుతుందని వి.ప్రకాశ్ అనే వ్యక్తి ఆరోజే చెప్పారని ప్రస్తావించారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కూడా ఫోన్?ట్యాపింగ్ అయిందని గతంలో మాట్లాడారని గుర్తుచేశారు. ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి సైతం ఈ అంశం గురించి మాట్లాడారని చెప్పుకొచ్చారు. మాజీ గవర్నర్ తమిళిసై ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని చెప్పారని ప్రస్తావించారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరి కొందరి ఫోన్లు ట్యాపింగ్ అయ్యుండొచ్చని ఒప్పుకున్నారని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నది ప్రజల సమస్యలు పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు. కేటీఆర్?కు 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని.. నేరస్థులుగా పరిగణించలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సాక్షిగా సమాచారం కోసమే పోలీసులు కేటీఆర్?ను విచారణకు పిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్?తో పాటు కీలక పాత్ర పోషించిన కోదండరామ్?నూ గతంలో అక్రమంగా అరెస్ట్ చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారం నోటీసులిచ్చి పోలీసులు విచారిస్తారని చెప్పారు. ఎస్?ఐబి చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాకు ఎందుకు వెళ్లిపోయారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు వచ్చారని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు రావడానికి చాలా కారణాలున్నాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ విచారణకు వచ్చారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

# ఉక్కు మహిళ ఇందిరా గాంధీ



● మహిళలకోసం అనేక పథకాలు తెచ్చిన ప్రజా పాలన ప్రభుత్వం

● ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ● ఫ్యూడల్ మెంటాలిటీ ఉన్న వాళ్లు ఫ్రీ బస్ మీద కుట్రలు, అనేక కథనాలు ● కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్పించాలని లక్ష్యం ● ప్రస్తుతం 68 లక్షలు.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం ● మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఉక్కు మహిళా ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు సంతోషంగా ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందని పంచాయతీరాజ్? గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించింది. ఫ్యూడల్ మెంటాలిటీ ఉన్న వాళ్లు ఫ్రీ బస్ మీద కుట్ర పన్ని అనేక కథనాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పుడు 68 లక్షలు అయ్యారు.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రత్యేక పథకాలు అమలు చేస్తుంది. గత ప్రభుత్వం పావాల వడ్డీ అని , వైఎస్ఆర్ అభయ హస్తం కింద ఉన్న 1800 కోట్లు వాడుకున్నారు. రెండు సంవత్సరాలుగా 40 వేల కోట్లు వడ్డీలేని రుణాలు ఇచ్చాం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు ,మహిళా షాపులు , ధాన్యం కొనుగోలు కేంద్రాలు , మిల్లులు , ఆర్టీసీ బస్సులు మహిళా సంఘాలకే ఇవ్వడం జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. ఇల్లు కట్టుకునే వారికి మహిళా సంఘాల నుండి ముందస్తుగా లక్ష రూపాయలు అందిస్తున్నాం. మహిళా సంఘం సభ్యులు ఏదైనా ప్రమాదం తో చనిపోతే 10 లక్షల అందిస్తున్నాం.. గత 2 సంవత్సరాలుగా 410 మంది చనిపోతే.. మేనమామ గా అండగా ఉండి 41 కోట్లు అందించడం జరిగింది. వాళ్ళు తీసుకున్న లోన్ భీమా పెట్టడం జరిగింది. 60 ఏళ్లు దాటిన వారిని కూడా మహిళా సంఘంలో ఉంచుతున్నాం..1200 కోట్లు ఇటీవల వడ్డీ డబ్బులు జమ అవుతాయి. మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే. ఆ ఇల్లు సంతోషంగా ఉంటుంది. కేసముద్రం మహిళ సంఘాలకు 2 బస్సులు ఇస్తున్నాం. వేం నరేందర్ రెడ్డి సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుంది. మీ ఇంటి ఆడబిడ్డ నే చెప్తుంది పోన్ ట్యాపింగ్ చేశారని. మేము 3 నెలల కాలంలోనే చిత్తశుద్ధి తో మేడారం ఆలయా లు అభివృద్ధి చేశాం. ఆడబిడ్డలను ఎదగనివ్వాలి. .ప్రజా పాలన ప్రభుత్వం కి అండ గా ఉండండి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



● ప్రభుత్వం మీ గౌరవాన్ని పెంచే విధంగా సంక్షేమం కార్యక్రమాలు చేస్తుంది

● మరింత అభివృద్ధి జరగాలంటే ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి ● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మున్సిపల్? ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీని గెలిపించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వం మీ గౌరవాన్ని పెంచే విధంగా సంక్షేమం కార్యక్రమాలు చేస్తుందని, రాబోయే కాలంలో మరింత అభివృద్ధి రాగాలంటే ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో 151 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో 23 కోట్ల రూపాయలతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు. 61.86 లక్షల రూపాయల తో కేసముద్రం మున్సిపాలిటీ లో రోడ్లు ,డ్రైనేజీ ఇతర వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన. 4 కోట్ల రూపాయలతో కేసముద్రం మండల కేంద్రంలో బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన.. 60 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన. 2 కోట్ల రూపాయలతో సేవలాల్ సంత్ బంజారా భవన నిర్మాణానికి శంకుస్థాపన. గీతా వృత్తిదారులకు 53.40 లక్షల విలువైన కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ. రోడ్ సేఫ్టీ క్లబ్ లోగో ను ఆవిష్కరించిన మంత్రులు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కేసముద్రం లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి వేం నరేందర్ రెడ్డి ని అభినందించి సత్కరిస్తున్న. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం.

అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కులుతుంది అని పిల్లి శాపనార్థాలు పెట్టారు. గత 10 సంవత్సరాలుగా మీకు ఎన్ని డబుల్ బెడ్ రూం లు వచ్చాయి. ఇప్పుడు నియోజకవర్గంకి 3500 ఇందిరమ్మ ఇళ్లు..గిరిజన ప్రాంతాల్లో మరో వెయ్యి అదనంగా ఇచ్చాం. 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. రెండు ఏళ్లలో 9 వేల కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్..500 కి గ్యాస్ అందిస్తున్నాం. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరుగుతుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక కార్యక్రమాలు అందిస్తున్నాం.. కొన్ని హామీలు ఉన్నాయి.. రాబోయే రోజుల్లో అమలు చేస్తాం. కేసముద్రం బస్ స్టేషన్ ల్యాండ్ కోర్టు కేసుల్లో ఉండే దానిని పరిష్కరించుకొని ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. కేసముద్రంలో వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. .విద్యా, వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక పథకాలు అమలు అవుతున్నాయి. పోన్ ట్యాపింగ్ పై మీ స్వంత చెల్లె అడుగుతుంది.. దానిపై సిట్ విచారణ చేస్తే ప్రభుత్వం కుట్ర అంటున్నారు.. 10 ఏళ్లలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది. గీతా వృత్తిదారులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నాం. గతంలో బతుకమ్మ చీరలు ఇస్తే పొలాల్లో బెదురు కు కట్టుకునే వారు..ఇప్పుడు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు..

### రథ సప్తమి నేపథ్యంలో ముందుగానే ఫుల్ రష్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: రథ సప్తమి వేడుకల కు తిరుమల ముస్తాబైంది. ఆదివారం ఈ వేడకలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే తిరుమల కొండపై భక్తులు ఇప్పటికే ఫుల్ అయిపోయారు. తెల్లవారుజామునే శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. వీకెండ్, ఆదివారం స్కూళ్లు, కాలేజీలకు సెలవులు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల కొండకు చేరుకున్నారు. ముందుస్తుగా గ్యాలరీల్లోకి చేరుకున్నారు. అయితే గదుల కేటాయించడంకష్టంగా మారింది. దీంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్నా గదులు కేటాయించడం లేదంటూ ఆరోపిస్తున్నారు. దీంతో తెల్లవారుజామున గదులు ఇస్తామని అధికారులు చెబుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ సమన్వయకర్తలు

హైదరాబాద్: పురపాలక ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ )విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్?ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఇన్?ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## వసరమైతే విచారణకు కేసీఆర్‌ను కూడా పిలుస్తారు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో : ఇక ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి తప్పించుకునే అవకాశం లేదు..కేసుపైన భయం లేకపోతే మంది మార్బలంతో విచారణకు ఎందుకు కేటీఆర్ వెళ్లాడు? చట్టం తన పని తాను చేసుకు పోతుంది..ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ దగ్గర పడిందని భావిస్తున్నట్లు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన సీఎల్పీ మీడియా సెంటర్ లో మీడియాతో మాట్లాడుతూ ఇంటి అల్లుడు ఫోన్ ఎందుకు ట్యాప్ చేశారని కవిత అడిగిన ప్రశ్నకు సమాధానం ఏది? కల్వకుంట్ల కుటుంబం దుర్మార్గులు అన్ని బయటకు వస్తాయి..సిట్ దర్యాప్తు కు అవసరమైతే కేసీఆర్ ను కూడా విచారణకు పిలుస్తారన్నారు. క్యారెక్టర్ ను దెబ్బతీస్తున్నామని కేటీఆర్ అంటున్నాడు..కేటీఆర్ కథలు అందరికీ తెలుసు రేవంత్ రెడ్డి ఓపిక వల్లనే బీఆర్ఎస్ నాయకులు బతికి బట్ట కడుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీ కి డిపాజిట్లు రావు అని, సానుభూతి చూపకుండా విచారణ చేసి లోపలికి పంపాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ జరగకుండా అమెరికా పారిపోయారు..కేటీఆర్ తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారు.. ఏదో పోరాటయోధుడు ని, నాకు వీర తిలకం దిద్దండి అన్నట్లు కేటీఆర్ హడావిడి చేశారన్నారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన పాపాలకు మరో పదేళ్లు విచారణ చేసినా సమయం సరిపోదు..రింగ్ రోడ్డు కానుంచి అనేకం అమ్ముకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.. అధికారానికి ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని..ఇప్పుడెన్ని.? 130 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి లేని ఆస్తులు 25 ఏళ్ల బీఆర్ఎస్ కు ఎలా వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. బావ బావమరిది ప్రభుత్వ అధికారులను తిడుతున్నారు..బెదిరిస్తున్నారు..దొంగ యూట్యూబ్ ఛానల్స్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సిట్ కేవలం నోటీసులు ఇస్తేనే బట్టలు చింపుకుంటున్నారు..మీరు అధికారంలో ఉన్నప్పుడు మా రేవంత్ రెడ్డిని బెడ్ రూమ్ నుంచి ఎత్తుకు పోయారు..కోదండరాం, మందకృష్ణ మాదిగ, బండి సంజయ్ లాంటి వారిని తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేశారు..

# హరీష్ రావు, కవిత ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి..

### మంత్రి వివేక్ సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్ః తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా భావిస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఉదంతం రోజుకో మలుపు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్?గా మారాయి. తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అనేది కేవలం ప్రత్యర్థులపైనే కాకుండా.. సొంత పార్టీ నేతలపై కూడా జరిగిందని ఆయన పేర్కొనడం గమనార్హం.

సొంత నేతలనే వదలలేదు..

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ అక్రమ ట్యాపింగ్ పర్వం కొనసాగిందని ఆరోపించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, బీఆర్ఎస్ కీలక నేతలు హరీష్ రావు, కవితల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. బయటి వ్యక్తులనే కాకుండా, తమ సొంత కుటుంబ సభ్యులను, పార్టీ ముఖ్యులను కూడా నమ్మకుండా నిఘా పెట్టడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు.

నిబంధనల ఉల్లంఘన -- అధికార దుర్వినియోగం

ఫోన్ ట్యాపింగ్ ప్రక్రియకు సంబంధించి దేశంలో కఠినమైన నిబంధనలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. సాధారణంగా దేశ భద్రత లేదా అత్యవసర పరిస్థితుల్లో చీఫ్ సెక్రటరీ అనుమతి లేకుండా ఎవరి ఫోన్లను ట్యాప్ చేయడానికి వీలు లేదని.. కానీ గత పాలకులు ఆ నియమాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, సొంత నిర్ణయాలతో వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అధికారాన్ని తీవ్రంగా దుర్వినియోగం చేశారని వివేక్ ధ్వజమెత్తారు.

అధికారులకు హెచ్చరిక.. కఠిన చర్యలకు డిమాండ్

ఈ అక్రమ కార్యకలాపాల్లో భాగస్వాములైన అధికారులను విడిచిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి హెచ్చరించారు. చట్టానికి వ్యతిరేకంగా పాలకుల మెప్పు కోసం పనిచేసిన అధికారులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడం నేరమని, ఇలాంటి ఇల్లీగల్ పనులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఈ కుంభకోణానికి సంబంధించి మరిన్ని నిజాలు బయటకు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




# మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి. బస్‌స్టాండ్

- భక్తులు, ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మేడారం జాతర--2026కు చారిత్రాత్మక రవాణా మౌలిక వసతులు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మహాజాతర--2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రకటిస్తూ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్.టి.సి. బస్?స్టాండ్?ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4,000 ఆర్.టి. సి. బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరపున వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి, జాతర ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు. జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ప్రయాణికులకు రవాణా సేవలతో పాటు భద్రత, ఆరోగ్య సహాయం వంటి అంశాల్లో కూడా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీ మేనేజింగ్? డైరెక్టర్?, స్పెషల్? చీఫ్? సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్? డైరెక్టర్లు సహా ఆర్టీసీ ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా పూర్తి చేసుకోవాలంటే తప్పనిసరిగా ఆర్?టిసి బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వంత వాహనాలతో వస్తే దూరంగా పార్కింగ్?, ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఆర్?టిసి బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం భద్రతాపరంగా మరింత నమ్మదగినదని అన్నారు. జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలను నివారించేందుకు పోలీస్? శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్?ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

**సీఎం సూచన మేరకే..రవాణా, మౌలిక వసతులు : మంత్రి సీతక్క**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 2024లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌలిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. ప్రతి జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్.టి.సి. బస్?స్టాండ్?ను ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ఆర్?టిసి బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా, ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో సంవత్సరాల తరబడి బస్ డిపో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వెంటనే స్పందించి దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో శాశ్వత బస్?డిపోను మంజూరు చేసినందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బస్? డిపో అంశంపై మంత్రి సీతక్క వివరిస్తూ, రూ.7 కోట్ల వ్యయంతో ఏటూరునాగారంలో ఆర్?టిసి బస్? డిపోను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు, భద్రాచలం, మంగపేట, వాజేడు, వెంకటాపురం వంటి ప్రాంతాలన్నీ సమగ్రంగా కవర్? అవుతాయని స్పష్టం చేశారు. అందుకే ఏటూరునాగారమే అనుకూల ప్రాంతమని సూచించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అలాగే మంగపేట, ములుగు తదితర మండలాల్లో మినీ బస్?స్టేషన్లను కూడా మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా మేడారం అభివృద్ధి**

మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలు, షెడ్లు, క్యూ లైన్ల రూపకల్పన పూర్తిగా మాస్టర్ ప్లాన్?కు అనుగుణంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకువస్తున్నామని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని తిరిగి అమర్చుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, జాతర అనంతరం అవసరమైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టు, నట్లు ఉపయోగించే విధంగా రూపొందించామని, తద్వారా భవిష్యత్తులో సులభంగా మార్పులు చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏటూరు నాగారం ప్రాంతంలో ఆర్?టిసి డిపో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడి నుంచి భద్రాచలం సహా ఇతర ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండేవని, ఆర్?టిసి డిపో ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అలాగే మేడారం ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్?టిసి సంస్థ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం రాష్ట్రంలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు, గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈడి-వో. మునిషేకర్ ఎడ్, సోలోమన్, వెంకన్న, శ్రీధర్, విజయభనువు, బానుకిరన్, బృందం పాల్గొన్నారు.

## రథసప్తమిని విజయవంతం చేద్దాం

- ఉద్యోగులందరూ కలిసికట్టుగా పని చేయాలి
- మాడ వీధుల్లోని సిసి కెమెరాలు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం
- టీటీడీ ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సేవలపై గ్యాలరీల్లోని భక్తుల నుండి అభిప్రాయాలు సేకరణ
- టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి



తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లే రథ సప్తమిని కూడా విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలని టీటీడీ ఉద్యోగులకు అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి సూచించారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో రథ సప్తమి డిప్యూటేషన్ విధులు నిర్వహించే ఉద్యోగులు, శ్రీవారి సేవకులతో శనివారం సాయంత్రం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, శ్రీవారి సేవకులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమిష్టి కృషితో భక్తులకు సేవలందించాలని చెప్పారు. మాడ వీధుల్లోని సిసి కెమెరాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని, తద్వారా వాహన సేవలను ఎంతమంది తిలకించారనే ఖచ్చితమైన అంచనా వేయవచ్చని తెలిపారు. టీటీడీ ఉద్యోగులు, శ్రీవారి సేవకులు గ్యాలరీల్లోని భక్తులకు అందించే సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈఓ శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు, ఎఫ్ఏ అండ్ సీఏఓ శ్రీ బాలాజీ, సిఈ శ్రీ సత్యనారాయణ, డిప్యూటీ సిఎఫ్ శ్రీ ఫణి కుమార్ నాయుడు, సీపీఆర్వో డాక్టర్ రవి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, డిప్యూటేషన్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

### టిటిడి పరిపాలన భవనంలో గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



తిరుపతి : తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో జనవరి 26వ తేదీ సోమవారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిపాలన భవనం వెనక వైపున గల పరేడ్ మైదానంలో టిటిడి కార్యనిర్వహణాధికారి శ్రీఅనిల్‌కుమార్ సింఘాల్ ఉదయం 8.30 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ భద్రతా విభాగంలోని బెటాలియన్ల పరేడ్, విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడిలోని ఉన్నతాధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు పాల్గొంటారు.

## రవాణా శాఖలో మరిన్ని సంస్కరణలు

- వాహనాల షో రూంల (డీలర్ల)వద్ద నుండే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నేటి నుంచి వాహనాల షో రూంల (డీలర్ల) వద్ద నుండే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్? తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రవాణా శాఖ లో నేటి నుండి మరిన్ని సంస్కరణలు అమలవుతున్నాయి. కొత్తగా వాహనం కొన్న వాహనదారుడు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లనవసరం లేదు. ఎక్కడ వాహనం కొంటే అక్కడ షో రూమ్ ల వద్దనే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ చేయబడుతుంది. వాన శాఖలో అన్ని రకాల సేవలు ఆన్లైన్ లోనే చేసే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సారథి లో చేరింది... దీని ద్వారా రవాణా సేవలు సౌకర్యాలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయి. రవాణా శాఖ ఈవి పాలసీ,స్క్రాప్ పాలసీ, తీసుకొచ్చింది.. రవాణా శాఖ అనేక సంస్కరణలు తీసుకొచ్చి రవాణా సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చింది. ప్రజలంతా సహకరించాలని కోరుతున్నట్లు మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# హ్యాట్సాఫ్ మోడీజీ..

- గత మూడేళ్లలో 11 లక్షల ఉద్యోగాల భర్తీ
- నేడు 61 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం గొప్ప విషయం
- డబ్బుల్లేక అర్ధాకలితో చదువుకుంటున్న బాధలు ప్రధానికి తెలుసు
- అందుకే నిరంతరం రోజ్ గార్ మేళా పేరిట కేంద్ర ఉద్యోగాల భర్తీ
- మీ పనితీరుతో మీ శాఖలకు వన్నె తెండి
- ఎవరో మాటలు విని సమ్మె చేస్తే నష్టపోతారు
- ఇష్టపడి పనిచేసి దేశానికి, మీ శాఖకు మంచి పేరు తెచ్చుకోండి
- హైదరాబాద్ హకీంపేట "రోజ్ గార్ మేళా"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏ చిన్న అవినీతికి, పొరపాట్లకు, పైరవీలకు తావులేకుండా నిరంతరం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఠంచన్ గా లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "గతంలో ఏ ప్రభుత్వమూ ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసిన దాఖలాల్లేవ్. అవినీతి, అక్రమాలు, పైరవీలు లేకుండా గత పాలకులు ఉద్యోగాల భర్తీ చేయలేదు. భవిష్యత్తులోనూ చేస్తారనే నమ్మకం లేదు. ఆ క్రెడిట్ మోదీకే దక్కుతోంది. ఒక్క రోజ్ గార్ మేళానే కాదు, కేంద్రంలోని అన్ని విభాగాల్లోనూ అవినీతికి తావు లేకుండా గత 11 ఏళ్లుగా అద్భుతమైన పాలన కొనసాగిస్తున్న మహానేత మోదీజీ... హ్యాట్సాఫ్ మోదీజీ"అని కొనియాడారు. ఈరోజు హైదరాబాద్ లోని హకీంపేట సీఐఎస్ఎఫ్ నిసా అంతరిక్ష ఆడిటోరియంలో నిర్వహించిన "18వ రోజ్ గార్ మేళా"కు కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఐఎస్ఎఫ్ నిసా ఐజీ డీపీ పరిహార్, డీఐజీ అనిల్ డామోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ తన చేతుల మీదుగా 61 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అంతకుముందు కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అత్యంత ఇష్టమైన కార్యక్రమం "రోజ్ గార్ మేళా". 2022 అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 17 రోజ్ గార్ మేళాల ద్వారా 11 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశాం. ఈరోజు నిర్వహించే 18వ రోజ్ గార్ మరో 61 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నం. చాలా సంతోషంగా ఉంది. యువతపై మోదీకి ఉన్న అభిమానానికి ఇది నిదర్శనం. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ నిరాశ, నిస్ప్రహలతో బాధపడుతున్న యువతకు ఈ వేదిక ద్వారా భరోసా ఇస్తున్నాం. కష్టపడి ప్లాన ప్రకారం చదివితే వాళ్లకు సైతం ఉద్యోగాలు వస్తాయి. రోజ్?గార్ మేళా ఒక రోజుతో ముగిసేది కాదు. నిరంతర ప్రక్రియ. ప్రతి మేళా వేల కుటుంబాల్లో వెలుగు నింపుతోందనే విషయాన్ని గుర్తుంచుకోండి.

నిరుద్యోగం ఎంత దారుణంగా ఉంటుందో, నిరుద్యోగుల పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో నేను కళ్లారా చూసిన. హైదరాబాద్ అశోక్ నగర్ లోని సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరుద్యోగుల పడుతున్న బాధలను, ఆకలి బాధలను చూసిన. డబ్బులు లేక ఒకే పూట తిండి తింటూ ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది తినడానికి డబ్బుల్లేక 2 అరటి పండ్లు తిని కడుపు నింపుకున్న ద్రుశ్యాలు చూసిన. మోదీకి ఇవన్నీ తెలుసు. కాబట్టే రోజ్ గార్ మేళా పేరుతో ఏ చిన్న అవినీతికి, పొరపాట్లకు తావులేకుండా నిరంతరం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఠంచన్ గా లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. ఇది మామూలు విషయం కాదు. మోదీ ప్రభుత్వానికి ఆ ఘనత దక్కింది.

గతంలో ఏ ప్రభుత్వమూ ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసిన దాఖలాల్లేవ్. అవినీతి, అక్రమాలు, పైరవీలు లేకుండా గత పాలకులు ఉద్యోగాల భర్తీ చేయలేదు. భవిష్యత్తులోనూ చేస్తారనే నమ్మకం లేదు. ఆ క్రెడిట్ మోదీకే దక్కుతోంది. ఈ రోజ్ గార్ మేళానే కాదు, అవినీతికి తావు లేకుండా గత 11 ఏళ్లుగా అద్భుతమైన పాలన కొనసాగిస్తున్న మహానేత మోదీజీ... హ్యాట్సాఫ్ మోదీజీ. ఎవరో చెప్పిన మాటలు విని సమ్మె చేస్తే నష్టపోతారు. గతంలో పోస్టల్ డిపార్ట్ మెంట్ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలిస్తే... తెలిసీ తెలియక ఆ పోస్టల్ ఉద్యోగులంతా చెప్పుడు మాటలు విని సమ్మె చేస్తే మోదీ ప్రభుత్వం ఒక్క నోటీస్ తో 25 వేల మందిని సస్పెండ్ చేశారు. సేవ చేయాల్సిన ఉద్యోగులు తెలిసీ తెలియక సమ్మెల పేరుతో ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తానంటే, ఆ శాఖకు నష్టం చేస్తామంటే ఊరుకునే ప్రభుత్వం మోదీది కాదు. వాస్తవాలను అర్థం చేసుకున్న పోస్టల్ ఉద్యోగులు నా వద్దకు వచ్చి తెలిసీ తెలియక ఎవరో చెబితే సమ్మెలో పాల్గొన్నామని, పొరపాటైందని చెబితే...నేనే కేంద్ర మంత్రితో మాట్లాడి ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేయించిన. దయచేసి ఎవరో ఏదో చెప్పారని, మీ ఉద్యోగ ధర్మాన్ని, బాధ్యతను విస్మరించవద్దని కోరుతున్నా. అంతేగాదు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా పేరుతో ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి మన భారతీయ యువతను ప్రోత్సహిస్తున్నారు. కరోనా హయాంలో అమెరికాసహా ప్రపంచమంతా ఆర్ధిక సంక్షోభంలో కూరుకుపోతే ఆత్మ నిర్భర్ ప్యాకేజీతో భారత్ ను ఆర్థికంగా స్థిరంగా ఉంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదే.

అంతేగాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రభాగాన నిలిచేందుకు నిరంతరం క్రుషి చేస్తున్నారు. గతంలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 4వ స్థానంలో నిలిపారు. త్వరలోనే 3వ స్థానానికి తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారు. భారత్ కు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా అప్పటికి అమెరికా, చైనాను అధిగమించి భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మార్చి 'విశ్వగురు' స్థానంలో నిలపాలన్నదే మోదీగారి ఆకాంక్ష. ఈ యజ్ఞంలో మీరంతా భాగస్వాములు కావాలని కోరారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, నాచారం సర్కిల్-8, GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం. GHMC/NC-8/E/1/2025-26, తేది: 23-01-2026

పని పేరు: జిహెచ్ఎంసి, నాచారం సర్కిల్-8లో 4 డీసిల్టింగ్ పనులు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 47.90 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 27-01-2026 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం:** 30-01-2026 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం :** 30-01-2026 మ॥ 3.00 గం॥లకు. ప్రైస్‌బిడ్ తెరచు తేది: 30-01-2026 మ॥ 3.01 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాచారం సర్కిల్ - 8, GHMC, ఇసిఐఎల్, హైదరాబాద్, సెల్ నెం. 8790374055. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాచారం సర్కిల్-8, GHMC

DIPR.RO.No.14373-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-01-2026

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

బోయిన్‌పల్లి సర్కిల్-3,

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.01/DB/EE/Bowenpally Cicle/GHMC/2025-26, తేది: 23-01-2026

పని పేరు: జిహెచ్ఎంసి, మల్కాజ్‌గిరి జోన్, బోవెన్‌పల్లి సర్కిల్-3లోని వివిధ ప్రాంతాలలో వర్షపు నీటి కాలువలను ఏటా పూడికతీత తీయడం. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 88.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 24-01-2026 మ॥ 4.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 28-01-2026 మ॥ 4.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బోయిన్‌పల్లి సర్కిల్ - 3, GHMC, సెల్: 9989930389. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -II బోయిన్‌పల్లి సర్కిల్-3, GHMC

DIPR.RO.No.14394-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-01-2026

**తెలంగాణ ప్రభుత్వం**

కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్

టెండరు ప్రకటన

నిట్ నెం.08/CE/QQSUDA/2025-26, తేది: -01-2026

పని పేరు: 1. చార్మినార్ సమీపంలో పునరుద్ధరించబడిన ఖుర్షీద్ జా దేవ్డి నిర్వహణ కోసం\|హ్రా మోడ్ కింద భాగస్వామ్యం కోసం RFP జారీ చేయడానికి ఆసక్తి వ్యక్తీకరణ. (3వ కాల్). **బిడ్స్ స్వీకరణకు డైన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 29-01-2026 మ॥ 3.30 గం॥లకు. డౌన్‌లడ్ ముగింపు తేది: 14-02-2026 మ॥ 4.00 గం॥లకు **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 14-02-2026 మ॥ 4.30 గం॥లకు. బిడ్ తెరచు తేది: 14-02-2026 సా॥ 6.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ బి. గోపాల్, చీఫ్ ఇంజనీర్, QQSUDA దారుసలాం, హైదరాబాద్ , సెల్: 9490559243, 9121240341 తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in and https://www.ghmc.gov.in వద్ద చూడవచ్చును.

సం/- చీఫ్ ఇంజనీర్ (FAC) |QSUDA GHMC

DIPR.RO.No.14482-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-01-2026


# బీసీలకు ఆదర్శ నాయకుడు కర్పూరి ఠాకూర్

- నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నేత జననాయక్
- జీవితాంతం సామాజిక న్యాయం కోసం కృషి చేసిన నాయకుడు
- అతి సామాన్యమైన జీవితం గడిపిన నేత
- బీసీ లెక్ష్యువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు
- ఎంబీసీల ఆరాధ్య దైవం కర్పూరి ఠాకూర్
- మాజీ డిజిపి పూర్ణచందర్ రావు
- బీసీలు ఆదర్శంగా తీసుకోవాలి
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్
- బీసీ రిజర్వేషన్ల పితామహుడు కర్పూరి ఠాకూర్
- బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు జననాయక్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ ఆదర్శ నాయకుడని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు అన్నారు. శనివారం కర్పూర ఠాకూర్ 102 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ సామాజిక న్యాయం కోసం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయన సామాన్య జీవితం గడిపి సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసి బీసీ ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. బీసీ నేతలందరూ కర్పూరి ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కర్పూరితకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా 9సార్లు శాసనసభ్యునిగా గెలుపొందిన ఘనత ఆయనదన్నారు. రాజకీయాలంటేనే అవినీతికి పెట్టింది పేరు గ ఉన్న తరుణంలో పూరి గుడిసెలో కర్పూరి ఠాగూర్ నివాసం ఉండేవారు అన్నారు. ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ జె. పూర్ణచందర్ రావు రిటైర్డ్ ఐపీఎస్ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో కమ్మ, రెడ్డి వెలమ కులాల పాలన నుంచి విముక్తి కలిగినప్పుడే భారతరత్న కర్పూరీ ఠాకూర్ కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని పూర్ణచంద్రరావు అన్నారు. సమాజంలో నెహ్రూ ఇందిరా గాంధీ, పటేల్ లాంటి రాజకీయ వ్యవస్థను వ్యతిరేకించి ఆనాడే అణగారిన వర్గాలకు దిక్సూచిగా మారి అనేక సంక్షేమ కార్యక్రమాలకు మూలపురుషుడిగా వ్యవహరించిన వ్యక్తి భారతరత్న కర్పూర ఠాకూర్ అని అన్నారు. కర్పూరి ఠాకూర్ జీవితం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు, బీసీ--ఎంబీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన అందించిన అపూర్వ కృషిపై విశ్లేషణాత్మకంగా కృషి చేశారని తెలిపారు. మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ ను రాజకీయాల్లో ఉన్న వారందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలందరూ కర్పూరి ఠాకూర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఎంబీసీల ఆరాధ్య దైవం భారతదేశంలో అత్యంత వెనుకబడిన తరగతుల వర్గాలకు రిజర్వేషన్లకు పితామహుడు జననాయకుడు భారతరత్న కర్పూరి ఠాకూర్ అని బీసీ సమాజ్ వ్యవస్థాపకులు సంఘం సూర్యారావు అన్నారు. భారతదేశంలో మండల కమిషన్ కార్పొరేట్ ఠాకూర్ సూచించిన దిశా దశ మీదనే ఆధారపడి నేడు రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని. భారతదేశంలో రెండు పర్యాయాలు బీహార్ కు ముఖ్యమంత్రి అయిన సాధారణ జీవితాన్ని గడిపి ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహనీయుడు కర్పూరి ఠాకూర్ అని ఆయన కొనియాడారు. ఆల్ ఇండియా ఓ బి సి స్టూడెంట్స్ ప్రెసిడెంట్ జి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో భూసంస్కరణలతో పాటు సమాజంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి విద్య పట్ల అనేక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి ఆనాడే మద్యపానాన్ని నిషేధించి పేదల బడుగుల పట్ల నిబద్ధతతో పాలన సాగించిన వ్యక్తిగా కర్పూరి ఠాకూర్ నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ సైదులు అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పి, భారతరత్న, జననాయక్ కర్పూరి ఠాకూర్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ దుగ్యాల అశోక్, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఏం బాగయ్య, ఏఐఓబిసి ప్రెసిడెంట్ జీ కిరణ్ కుమార్, డాక్టర్ జంపాల రాజేష్, రాపోలు సుదర్శన్, మధు, కార్టూనిస్ట్ నారు, ఎంబీసీ నాయకులు లక్ష్మీనారాయణ ప్రతిభ, బాలమణి విద్యార్థి నాయకులు శివ ముదిరాజ్, ప్రశాంత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.


**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23630000098973, I మెరుగు మధు, మెరుగు మంజుల | 11-Jun-25 Rs. 9,98,791/- 4-జూన్-25 నాటికి తొమ్మిది లక్షల తొంబై ఎనిమిది వేల ఏడు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే | 20-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, కోలనూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ పరిధిలో, 260.52 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న, డోర్ నెం. 5-164/ూా గల ఇంటికి సంబంధించిన భాగం యొక్క సరిహద్దులు: తూర్పున: 18 అడుగుల సొంత ఉమ్మడి దారి, పడమరన: మెరుగు నరసయ్య ఇంటితో కూడిన ఖాళీ స్థలం, ఉత్తరాన: మెరుగు కంకవ్వ ఖాళీ స్థలం, దక్షణాన: బూడు సత్తవ్వ ఇంటితో కూడిన ఖాళీ స్థలం. | | |
| (Loan A/C No.) 24660001034686, కడరి చిన్న రాజు, కడరి లక్ష్మీ | 6-Sep-25 Rs. 8,28,363/- 2-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే | 20-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజీవ్‌నగర్/ముష్టిపల్లి ప్రాంతంలో, మున్సిపల్ హౌస్ నెం. 3-25/6 గల టిన్‌షెడ్ పైకప్పు ఉన్న, 130.66 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 109.24 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం (టిన్‌షెడ్ ప్లింత్ ఏరియా 677.25 చదరపు అడుగులు), మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో ఈ క్రింది సరిహద్దులతో ఉంది: తూర్పు: బండారి శంకర్ గారి ఇంటి నెం. 3-25/5, పడమర: కోల రమేష్ గారి ఖాళీ స్థలం, ఉత్తరం: 16 అడుగుల రహదారి, దక్షణం: చిందం వర్షిణి గారి ఖాళీ స్థలం. | | |
| (Loan A/C No.) 23630000005521, మ్యాదరి తిరుపతి, మ్యాదరి వెంకటి | 1-Jul-25 Rs. 7,77,360/- 30-జూన్-25 నాటికి ఏడు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రమే | 20-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, నిజామాబాద్ గ్రామంలో ఉన్న, 143.49 చదరపు గజాల విస్తీర్ణం గల, డోర్ నెం. 7-88 గల ఇల్లు, గ్రామ పంచాయతీ నిజామాబాద్ పరిధిలో ఉంది. ఈ స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు: మైదాడి భూమయ్య యొక్క ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: దారి మరియు మైదాడి బాబు ఇల్లు, దక్షణం: దొంతుల తిరుపతి ఇల్లు. | | |
| (Loan A/C No.) 24630000022676, శివరాత్రి రవి, శివరాత్రి కనకయ్య | 8-Oct-25 Rs. 8,69,305/- 8-అక్టోబర్-25 నాటికి ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే | 20-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నెం. 9-85 గల ఇల్లు, అసెస్‌మెంట్ నెం. 1186, 357.67 చదరపు గజాలు లేదా 299.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, జనగాం జిల్లా, నర్మెట్ట గ్రామం మరియు మండలంలో ఉంది. దీనికి తూర్పున: గ్రామపంచాయతీ రోడ్డు, పడమరన: ప్రధాన రహదారి, ఉత్తరాన: మరాబోయిన మల్లయ్య ఇల్లు, దక్షణాన: గ్రామపంచాయతీ రోడ్డు సరిహద్దులుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 24660001325129 & 23660000610462, యస్‌డుంపల ప్రవీణ్, డుంపల రమ్య | 6-Aug-25 Rs. 5,10,305/-ఐదు లక్షల పది వేల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే మరియు తొమ్మిది లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పెద్దపల్లి జిల్లా, శ్రీరాంపూర్ మండలం, కునారం గ్రామంలో, జి.పి. కునారం పరిధిలో ఉన్న, 4-9 నంబర్ గల ఇల్లు, దీని విస్తీర్ణం 514.25 చదరపు గజాలు. ఈ ఇల్లు ప్రస్తుత/దరఖాస్తుదారు రుణగ్రహీతకు చెందినది. దీనికి తూర్పున: జి.పి. రోడ్డు, పడమరన: బండి కనకయ్య ఇల్లు, ఉత్తరాన: డుంపాల మోహన్ ఇల్లు, దక్షణాన: కన్నూరి రాములు ఇల్లు సరిహద్దులుగా ఉన్నాయి. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-

తేది : 23/01/2026 స్థలం : తెలంగాణ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## క్రిప్టో సంస్కరణలే భారత్ కొత్త భవిష్యత్తు!

భారతదేశ ఆర్థిక ముఖచిత్రంలో వస్తున్న పెను మార్పులు దేశాన్ని ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా నిలబెట్టడానికి దోహదపడుతున్నాయి. అందులో భాగంగా క్రిప్టో కరెన్సీ రంగంలో ప్రభుత్వం తీసుకువస్తున్న సంస్కరణలు అత్యంత కీలకమైనవి. డిజిటల్ ఆస్తుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, పెట్టుబడిదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వీటిపై పన్నుల విధానాన్ని మరియు నియంత్రణలను కఠినతరం చేసింది. క్రిప్టో లావాదేవీల ద్వారా వచ్చే లాభాలపై నిర్దిష్టమైన పన్నులను విధించడంతో పాటు, మనీ లాండరింగ్ నిరోధక చట్టం పరిధిలోకి వీటిని తీసుకురావడం ద్వారా అక్రమ లావాదేవీలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం జరుగుతోంది. ఇది కేవలం నియంత్రణ మాత్రమే కాకుండా, బ్లాక్‌చైన్ సాంకేతికతను అధికారికంగా ప్రోత్సహిస్తూనే ఆర్థిక వ్యవస్థకు ఎటువంటి విఘాతం కలగకుండా చూసే ఒక సమతుల్య మార్గంగా కనిపిస్తోంది.ఆర్థిక సంస్కరణల పరంగా చూస్తే, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశం తన విధానాలను మరింత సరళీకృతం చేసింది. రక్షణ, అంతరిక్ష పరిశోధన మరియు మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాల్లో ఎఫ్.డి.ఐ నిబంధనలను సడలించడం ద్వారా అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు భారతీయ మార్కెట్లోకి రావడానికి మార్గం సుగమమైంది. దీనివల్ల దేశంలో పారిశ్రామిక వృద్ధి పెరగడమే కాకుండా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయి. ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అనవసరమైన అనుమతుల ప్రక్రియను తొలగించి, సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల విదేశీ ఇన్వెస్టర్లలో భారత్ పట్ల నమ్మకం రెట్టింపు అయింది. ఈ సంస్కరణలు దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రపంచ సరఫరా గొలుసులో భారత్‌ను కీలక భాగస్వామిగా మారుస్తున్నాయి. మరోవైపు ప్రవాస భారతీయుల హోదాకు సంబంధించి నిబంధనల్లో వస్తున్న మార్పులు కూడా ఆర్థిక పరంగా చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్.ఆర్.ఐ హోదాను పొందేందుకు గతంలో ఉన్న 180 రోజుల నిబంధనను 90 రోజులకు తగ్గించడం వంటి ప్రతిపాదనలు లేదా మార్పులు ప్రవాసుల పన్ను పరిధిని ప్రభావితం చేస్తున్నాయి. ఈ మార్పుల వల్ల విదేశాల్లో నివసించే భారతీయులు తమ మాతృభూమితో కలిగి ఉన్న ఆర్థిక సంబంధాలను పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. ప్రభుత్వం ఈ చర్యల ద్వారా పన్ను ఎగవేతలను అరికట్టడంతో పాటు, దేశీయంగా జరిగే భారీ పెట్టుబడుల మూలాలను స్పష్టం చేయాలని భావిస్తోంది. ఈ సంస్కరణలన్నీ అంతిమంగా పారదర్శకమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికే ఉద్దేశించబడ్డాయి. దేశ ఆర్థిక వృద్ధి రేటును స్థిరంగా ఉంచుతూ, రూపాయి విలువను కాపాడుకుంటూనే అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అడుగులు వేయడం ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో బ్యాంకింగ్ మరియు డిజిటల్ చెల్లింపుల రంగంలో తీసుకువస్తున్న మార్పులు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనం మరియు మొండి బకాయిల వసూలు కోసం ప్రవేశపెట్టిన నూతన చట్టాలు బ్యాం కింగ్ వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచాయి. దీనికి తోడుగా డిజిటల్ రూపాయి లేదా సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టడం ద్వారా భౌతిక కరెన్సీపై ఆధారపడటాన్ని తగ్గించి, లావాదేవీల ఖర్చును తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రైవేట్ క్రిప్టో కరెన్సీల వల్ల కలిగే నష్టాల నుండి సామాన్య ప్రజలను రక్షించడమే కాకుండా, దేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని డిజిటల్ యుగంలోనూ సురక్షితంగా ఉంచుతుంది. ఈ తరహా వినూత్న ప్రయోగాలు భారతదేశాన్ని గ్లోబల్ ఫిన్-టెక్ హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గతిశక్తి వంటి పథకాలు పారిశ్రామిక రంగానికి కొత్త ఊపిరి పోస్తున్నాయి. విదేశీ పెట్టుబడిదారులు కేవలం పన్ను మినహాయిం పులనే కాకుండా, తక్కువ ఖర్చుతో కూడిన రవాణా సౌకర్యాలను మరియు నిరంతర విద్యుత్ సరఫరాను కూడా ఆశిస్తారు. అందుకే లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా తయారీ వ్యయాన్ని తగ్గించి, భారతీయ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నారు. ఈ సంస్కరణలు ఎఫ్.డి.ఐ .ల ను కేవలం సాఫ్ట్‌వేర్ రంగానికే పరిమితం చేయకుండా, హార్డ్‌వేర్ మరియు భారీ పరిశ్రమల వైపు మళ్లించేలా చేస్తున్నాయి. ఇది దేశీయంగా నైపుణ్యం కలిగిన మానవ వనరుల వినియోగానికి మరియు సాంకేతికపరిజ్ఞాన బదిలీకి ఎంత గానో తోడ్పడుతోంది.ప్రవాస భారతీయులకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు కేవలం పన్ను వసూళ్ల కోసమే కాకుండా, వారి ద్వారా దేశంలోకి వచ్చే నిధుల ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడానికి కూడా ఉపయోగపడతాయి. ఎన్.ఆర్.ఐలు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి వీలుగా బాండ్ల జారీ మరియు ప్రత్యేక పెట్టుబడి పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అయితే 90 రోజుల నిబంధన వంటి మార్పులు ప్రవాసుల పర్యటనలపై ప్రభావం చూపినప్పటికీ, అది దీర్ఘకాలంలో దేశీయ ఆర్థిక వనరుల లభ్యతను పెంచుతుందని నిపుణులు భావిస్తున్నారు. పన్ను విధానంలో వస్తున్న ఈ పారదర్శకత వల్ల నిజాయితీ గల పెట్టుబడిదారులకు మేలు జరుగుతుంది. మొత్తంమీద ఈ ఆర్థిక సంస్కరణలన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉండి, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయి. భారతదేశం ఆర్థిక ప్రయాణంలో డిజిటల్ విప్లవం మరొక కీలక మైలురాయిగా నిలుస్తోంది. గతంలో బ్యాంకింగ్ సేవలు కేవలం నగరాలకే పరిమితం కాగా, నేడు మారుమూల గ్రామాల్లో సైతం యూపీఐ వంటి సాంకేతికతల ద్వారా ఆర్థిక లావాదేవీలు అత్యంత సులభతరమయ్యాయి. ఇది కేవలం సామాన్యుడికి సౌకర్యాన్ని అందించడమే కాకుండా, ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా ప్రజల ఖాతాల్లోకి చేరవేసే పారదర్శక వ్యవస్థను సృష్టించింది. మధ్యవర్తుల ప్రమేయం తగ్గడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదా అవుతోంది. ఇటువంటి డిజిటల్ మౌలిక సదుపాయాలు విదేశీ ఇన్వెస్టర్లకు కూడా భారత్ పట్ల ఒక భరోసాను ఇస్తున్నాయి, ఎందుకంటే ఇక్కడ ప్రతి పైసా లావాదేవీని ట్రాక్ చేసే సామర్థ్యం మరియు పటిష్టమైన డేటా భద్రతా నిబంధనలు అమలులో ఉన్నాయి.

మరో ముఖ్యమైన సంస్కరణ ఏమిటంటే, నూతన విద్యా విధానం మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మానవ వనరులను ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా తీర్చిదిద్దడం.విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరగాలంటే కేవలం చట్టాలు ఉంటే సరిపోదు, ఆ పరిశ్రమలకు అవసరమైన నిపుణులు కూడా ఇక్కడే లభించాలి. అందుకే, అంతర్జాతీయ కంపెనీల అవసరాలకు తగ్గట్టుగా యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా భారత్ ఒక గ్లోబల్ టాలెంట్ పూల్‌గా మారుతోంది. ఇది మన దేశ ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ఎన్.ఆర్.ఐలు కూడా స్వదేశంలో స్టార్టప్‌లను ప్రారంభించడానికి మరియు ఇక్కడి వినూత్న ఆలోచనలలో పెట్టుబడులు పెట్టడానికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తోంది.

చివరిగా, ఈ సంస్కరణలన్నీ దేశ ఆర్థిక వ్యవస్థను ఒక క్రమశిక్షణలో ఉంచేందుకు దోహదపడుతున్నాయి. పన్ను పరిధిని పెంచడం ద్వారా వచ్చే ఆదాయాన్ని మౌలిక సదుపాయాలైన జాతీయ రహదారులు, ఓడరేవులు మరియు విమానాశ్రయాల అభివృద్ధికి మళ్లిస్తున్నారు. ఈ రకమైన వ్యయం వల్ల దీర్ఘకాలిక ఆస్తులు సృష్టించబడి, దేశ ఆర్థిక పునాది మరింత పటిష్టం అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని కనబరచడానికి కారణం ఈ నిర్మాణాత్మక మార్పులే. భవిష్యత్తులో మనం ఎదుర్కోబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు ఒక సంపన్న దేశంగా ఎదగడానికి ఈ సంస్కరణల పరంపర నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉంది.

# వివాహ బంధంలో విచిత్ర పోకడలు!



■ దాంపత్య సుదీర్ఘ యాత్ర కుపరస్పర గౌరవం, నమ్మకం పునాదులు ■ మనిషి జీవనశైలిని పూర్తిగా మార్చివేసిన వైజ్ఞానిక పురోగతి ■ క్రమంగా తగ్గుతున్న భార్యాభర్తల మధ్య సాన్నిహిత్యం
■ ఇరువురిలోనూ వ్యక్తిగత స్వార్థం పెంచేలా అండగా సాంకేతికత
■ వైవాహిక జీవితాల్లో ఒక కొత్త చర్చకు దారితీస్తున్న స్లీప్ డివోర్స్

తేజస్విని
హైదరాబాద్

ఆధునిక కాలంలో వైవాహిక బంధాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. సాంకేతికత పెరగడం, మారుతున్న జీవనశైలి కారణంగా భార్యాభర్తల మధ్య ఉండాల్సిన సాన్నిహిత్యం క్రమంగా తగ్గుతోంది. ముఖ్యంగా స్లీప్ డివోర్స్, సోషల్ మీడియా వ్యామోహం మరియు స్మార్ట్‌ఫోన్ల మితిమీరిన వాడకం ఈ బంధాలను తప్పుదారి పట్టిస్తున్నాయి.మానవ సంబంధాలలో అత్యంత పవిత్రమైనది మరియు బలమైనది వివాహ బంధం. రెండు వేర్వేరు మనస్తత్వాలు కలిగిన వ్యక్తులు ఒకే ప్రయాణాన్ని ప్రారంభించి, కష్టసుఖాలను పంచుకుంటూ సాగే ఈ సుదీర్ఘ యాత్రలో పరస్పర గౌరవం, నమ్మకం పునాదులుగా ఉంటాయి. అయితే, మారుతున్న కాలంతో పాటు మనుషుల ఆలోచనా ధోరణిలో వస్తున్న మార్పులు ఈ పునాదులను కదిలిస్తున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల నీడలో, పెద్దల సలహాలతో సాఫీగా సాగిన సంసారాలు, నేడు ఆధునిక పోకడల వల్ల తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నాయి.

ప్రస్తుత సమాజంలో వైజ్ఞానిక పురోగతి మనిషి జీవనశైలిని పూర్తిగా మార్చివేసింది. సౌకర్యాలు పెరిగినప్పటికీ, మనసుల మధ్య దూరం పెరుగుతోంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ల రాకతో ప్రపంచం ఒక చిన్న గ్రామంలా మారిపోయి ఉండవచ్చు కానీ, ఒకే గదిలో పక్కపక్కనే కూర్చున్న భార్యాభర్తల మధ్య మాత్రం ఆమడ దూరం కనిపిస్తోంది. సాంకేతికత అందించే వినోదానికి అలవాటు పడి, కళ్లెదుట ఉన్న భాగస్వామి భావాలను అర్థం చేసుకునే సహనాన్ని నేటి తరం కోల్పోతోంది. ఇది బంధం యొక్క ప్రాథమిక ఉద్దేశ్యాన్ని దెబ్బతీస్తోంది. కేవలం సాంకేతికతే కాకుండా, వ్యక్తిగత సౌకర్యం కోసం చూసుకునే స్వార్థం కూడా పెరిగిపోతోంది. నిద్ర కోసం వేరుగా ఉండటం, సామాజిక మాధ్యమాల్లో ఇతరుల కృత్రిమ జీవితాలను చూసి తమ బంధాన్ని తక్కువగా ఊహించుకోవడం వంటివి కొత్త రకమైన విభేదాలకు దారితీస్తున్నాయి. సాన్నిహిత్యం కొరవడటం వల్ల చిన్నపాటి సమస్యలు కూడా పరిష్కరించుకోలేని అగాధాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఆధునిక పోకడలు వైవాహిక జీవితాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో మరియు ఆ ప్రమాదాల నుండి బంధాన్ని ఎలా కాపాడుకోవాలో లోతుగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**స్లీప్ డివోర్స్: ఒక కొత్త వింత ధోరణి**

ప్రస్తుత ఆధునిక కాలంలో స్లీప్ డివోర్స్ అనే పదం వైవాహిక జీవితాల్లో ఒక కొత్త చర్చకు దారితీస్తోంది. సామాన్యంగా భార్యాభర్తలు అంటే కష్టసుఖాలతో పాటు పడకను కూడా పంచుకోవాలని మన సంప్రదాయాలు చెబుతాయి. అయితే, నేటి యాంత్రిక జీవనంలో సరైన నిద్ర లేకపోవడం వల్ల కలిగే అలసటను దూరం చేసుకోవడానికి, చాలామంది దంపతులు వేర్వేరు గదుల్లో పడుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. ఒక భాగస్వామికి గురక పెట్టే అలవాటు ఉండటం, మరొకరు నిద్రలో పదేపదే కదలడం లేదా ఇద్దరి పని వేళలు వేర్వేరుగా ఉండటం వంటి కారణాలతో ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.పైకి ఇది కేవలం నిద్రకు సంబంధించిన సౌకర్యంగా అనిపించినప్పటికీ, ఇది బంధం మూలాలను నెమ్మదిగా ప్రభావితం చేస్తోంది.

ఈధోరణి వల్ల కలిగే అతిపెద్ద ప్రమాదం ఏమిటంటే, భార్యాభర్తల మధ్య ఉండాల్సిన సహజమైన సాన్నిహిత్యం క్రమంగా తగ్గిపోవడం. పగటిపూట ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నా, రాత్రి వేళ పడకపై చేరినప్పుడు చెప్పుకునే ఆ రోజటి విశేషాలు, చిన్నపాటి కబుర్లు మనసులను దగ్గర చేస్తాయి. ఒకరి స్పర్శ మరొకరికి ఇచ్చే ఓదార్పు, భద్రతా భావం మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ, వేర్వేరు గదులకు పరిమితం అవ్వడం వల్ల ఈ ఆత్మీయ సంభాషణలకు అడ్డుకట్ట పడుతుంది. ఇది కేవలం శారీరక దూరానికే పరిమితం కాకుండా, కాలక్రమేణా ఇద్దరి మధ్య ఒక తెలియని భావోద్వేగ అగాధాన్ని సృష్టిస్తుంది.

నిద్ర కోసం తీసుకునే ఈ విరామం చివరికి మానసిక ఒంటరితనానికి దారితీసే అవకాశం ఉంది. ఒకేఇంట్లో ఉంటూనే విడివిడి గదుల్లో జీవించడం వల్ల భాగస్వామి పట్ల ఉండాల్సిన బాధ్యత మరియు అనుబంధం పట్ల ఆసక్తి తగ్గే ప్రమాదం ఉంది. సమస్యలు వచ్చినప్పుడు కలిసి చర్చించుకునే అవకాశం తగ్గి, అపార్థాలు పెరగడానికి ఇది ఒక కారణం అవుతుంది. ప్రశాంతమైన నిద్ర ఆరోగ్యం దృష్ట్యా అవసరమే అయినప్పటికీ, దాని కోసం వైవాహిక బంధంలోని ఆత్మీయతను పణంగా పెట్టడం సరికాదు. కాబట్టి, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలే తప్ప, గదులు మారుస్తూ మనసులను దూరం చేసుకోవడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

**సోషల్ మీడియా - స్మార్ట్‌ఫోన్ల మాయాజాలం:**

నేటి ఆధునిక జీవనశైలిలో స్మార్ట్‌ఫోన్ అనేది మనిషి శరీరంలో ఒక భాగంగా మారిపోయింది. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి కళ్లు మూసే వరకు ప్రతి క్షణం ప్రపంచంతో అనుసంధానమై ఉండాలనే తాపత్రయంలో, మన పక్కనే ఉన్న మనుషులను విస్మరిస్తున్నాము. భార్యాభర్తలు ఒకే గదిలో, ఒకే మంచంపై కూర్చున్నా కూడా ఎవరి ఫోన్లలో వారు నిమగ్నమై ఉండటం వల్ల వారి మధ్య ఒక కనబడని గోడ నిర్మితమవుతోంది. దీనినే మనం డిజిటల్ దూరం అని పిలుస్తున్నాము. ఎదుటివారి కళ్లలోకి చూస్తూ మాట్లాడే సమయాన్ని, ఫోన్ తెరపై వేళ్లతో నిమిరే సమయం ఆక్రమించేయడం వల్ల బంధాల్లో ఉండాల్సిన సహజమైన అనుభూతులు ఆవిరైపోతున్నాయి.

సోషల్ మీడియా సృష్టించే మాయా ప్రపంచం వైవాహిక జీవితాల్లో తీవ్రమైన అసంతృప్తికి బీజం వేస్తోంది. ఇతర జంటలు సామాజిక మాధ్యమాల్లో పెట్టే అందమైన ఫోటోలు, ఖరీదైన విహారయాత్రలు మరియు వారు ప్రదర్శించే కృత్రిమ ప్రేమను చూసి, తమ జీవితాన్ని వారితో పోల్చుకోవడం ఒక వ్యసనంగా మారింది. తెర వెనుక ఎన్ని గొడవలు ఉన్నా, ఫోటోల్లో కనిపించే ఆ సంతోషమే నిజమని నమ్మి, తమ భాగస్వామి తమను సరిగ్గా చూసుకోవడం లేదని లేదా తమ జీవితం నిస్సారంగా ఉందని భావించడం మొదలవుతుంది. ఈ అనవసరపు పోలికల వల వల్ల భాగస్వామి పట్ల గౌరవం తగ్గి, చిన్న చిన్న విషయాలకే గొడవలు మొదలై మనశ్శాంతి కరువవుతోంది.

వీటన్నిటికీ మించి, వ్యక్తిగత గోప్యత లోపించడం మరియు నమ్మకం దెబ్బతినడం బంధాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఇంట్లోని గొడవలను లేదా వ్యక్తిగత విషయాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం వల్ల మూడో వ్యక్తికి మన జీవితంలోకి ప్రవేశించే అవకాశం ఇచ్చినట్లవుతుంది. అలాగే, అపరిచితులతో అతిగా చాటింగ్ చేయడం లేదా పాత పరిచయాలతో రహస్యంగా సంభాషించడం వల్ల భాగస్వాముల మధ్య అనుమానాలు పెరుగుతున్నాయి. రోజంతా పనులతో అలసిపోయి వచ్చిన తర్వాత ఒకరికొకరు తోడుగా ఉండాల్సింది పోయి, ఫోన్‌లోని రీల్స్ లేదా ఇతరుల జీవితాలను చూడటానికే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పరస్పర అవగాహన లోపించి, బంధం చివరకు కేవలం యాంత్రికంగా మిగిలిపోతోంది.

ఆధునిక బంధాల్లో పొంచి ఉన్న ప్రమాదాలు

నేటి కాలంలో భార్యాభర్తల మధ్య పెరిగిపోతున్న కమ్యూనికేషన్ గ్యాప్ లేదా సంభాషణల లోపం అతిపెద్ద ప్రమాదంగా మారింది. ఒకప్పుడు మనసులో ఏమున్నా భాగస్వామితో పంచుకునేవారు, కానీ నేడు ఆ భావాలను సామాజిక మాధ్యమాల్లో స్టేటస్‌లుగా పెట్టడం లేదా ఇతరులతో పంచుకోవడానికే ఇష్టపడుతున్నారు. దీనివల్ల సమస్యలు పరిష్కారం కాకపోగా, అపార్థాలు మరింత ముదురుతున్నాయి. భాగస్వామి పట్ల ఉండాల్సిన కనీస శ్రద్ధ లోపించడం వల్ల, ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఇద్దరూ వేర్వేరు లోకాల్లో బతుకుతున్నట్లుగా ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు. ఈ మానసిక దూరం చివరకు డిప్రెషన్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది.

మరో ప్రమాదకరమైన అంశం ఏమిటంటే, సహనం మరియు ఓర్పు నశించడం. చిన్న చిన్న పొరపాట్లను కూడా భూతద్దంలో చూస్తూ, వెనుకాముందూ ఆలోచించకుండా విడాకుల నిర్ణయానికి రావడం ఆందోళన కలిగిస్తోంది. సోషల్ మీడియాలో చూసే మెరుపుల ప్రపంచం వల్ల, వాస్తవ జీవితంలోని సవాళ్లను ఎదుర్కొనే శక్తిని నేటి తరం కోల్పోతోంది. ఒకరి పట్ల మరొకరికి ఉండాల్సిన బాధ్యత తగ్గి, కేవలం స్వేచ్ఛ వ్యక్తిగత సౌకర్యం కోసం ప్రాకులాడటం వల్ల కుటుంబ వ్యవస్థ కుప్పకూలుతోంది. ఈ వైఖరి కేవలం దంపతులకే కాకుండా, వారి పిల్లల భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.

**ఒకరి కోసం ఒకరు ఉండటం ఎలా?**

వైవాహిక జీవితం సంతోషంగా సాగాలంటే కేవలం ప్రేమిస్తే సరిపోదు, ఆ ప్రేమను సరైన పద్ధతిలో వ్యక్తపరచడం కూడా ముఖ్యం. దీని కోసం ప్రతిరోజూ కొంత సమయాన్ని డిజిటల్ విరామంగా ప్రకటించుకోవాలి. ఆ సమయంలో ఫోన్లను పూర్తిగా పక్కన పెట్టి, ఒకరి కళ్లలోకి ఒకరు చూస్తూ మాట్లాడుకోవాలి. ఆ రోజంతా జరిగిన విశేషాలను, పడుతున్న ఇబ్బందులను భాగస్వామితో పంచుకోవడం వల్ల మనసు తేలిక పడటమే కాకుండా, మీరు వారికి ఎంత విలువ ఇస్తున్నారో అర్థమవుతుంది. భాగస్వామి చెప్పే మాటలను కేవలం వినడమే కాకుండా, వారి భావాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం వల్ల బంధం మరింత బలపడుతుంది.

పరిష్కార మార్గాల్లో మరొక ముఖ్యమైన అంశం సర్దుబాటు మరియు గౌరవం. ప్రతి మనిషిలోనూ లోపాలు ఉంటాయని గుర్తించి, భాగస్వామిని ఉన్నది ఉన్నట్లుగా ఆమోదించాలి. ఒకరి ఆశయాలకు మరియు ఆసక్తులకు మరొకరు మద్దతుగా నిలవాలి. కష్టకాలంలో నేనున్నాను అనే చిన్న మాట ఇచ్చే ధైర్యం మరే ఇతర ఖరీదైన బహుమతి ఇవ్వలేదు. ఇంట్లో పనులను పంచుకోవడం, వారానికి ఒకసారైనా బయటకు వెళ్లడం లేదా కలిసి వంట చేయడం వంటి చిన్న చిన్న పనులు ఆత్మీయతను పెంచుతాయి. సాంకేతికతను అవసరానికి మాత్రమే వాడుతూ, మనుషులకు మనసులో అగ్రస్థానం ఇచ్చినప్పుడే ఆ సంసారం నందనవనంలా మారుతుంది.

**భావోద్వేగ సాన్నిహిత్యం: బంధానికి అసలైన బలం**

కేవలం ఒకే ఇంట్లో ఉండటం లేదా కలిసి భోజనం చేయడం మాత్రమే వైవాహిక బంధం అనిపించుకోదు. దంపతుల మధ్య బలమైన భావోద్వేగ సాన్నిహిత్యం ఉండటం చాలా ముఖ్యం. అంటే, మాటలు లేకపోయినా భాగస్వామి మనసులోని బాధను లేదా సంతోషాన్ని కనిపెట్టగలగడం. ప్రస్తుతం చాలా మంది దంపతులు తమ భావాలను పంచుకోవడానికి బదులుగా, వాటిని అణచివేసుకుంటున్నారు లేదా బయటి వ్యక్తులతో పంచుకుంటున్నారు. దీనివల్ల భాగస్వాముల మధ్య ఒక రకమైన భావోద్వేగ శూన్యం ఏర్పడుతోంది. ఒకరినొకరు కౌగిలించుకోవడం, కష్టంలో ఉన్నప్పుడు చేతిని పట్టుకుని ఓదార్చడం వంటి చిన్న చిన్న స్పర్శలు ఇచ్చే ధైర్యం మరే యంత్రం ఇవ్వలేదు. ఈ మానసిక అనుబంధమే బంధాన్ని కుప్పకూలకుండా కాపాడుతుంది.

**పోలికలు లేని లోకం: మీ బంధమే మీకు ప్రత్యేకం**

సోషల్ మీడియా యుగంలో మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య కనిపించేదంతా నిజం అని నమ్మడం. ఇతరుల పెళ్లి రోజు వేడుకలు లేదా వారు ఇచ్చే ఖరీదైన బహుమతులు చూసి మన జీవితాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. ప్రతి జంటకు ఒక ప్రత్యేకమైన ప్రయాణం, విభిన్నమైన సవాళ్లు ఉంటాయి. బయటకు కనిపించే సంతోషం వెనుక ఎన్నో కష్టాలు ఉండవచ్చు. కాబట్టి, పక్కవారి జీవితాలతో పోల్చుకుని మీ భాగస్వామిని వేధించడం మానుకోవాలి. మీ దగ్గర ఉన్న దానితో సంతృప్తి చెందుతూ, ఒకరి లోపాలను మరొకరు సరిదిద్దుకుంటూ సాగడమే అసలైన విజయం. ఎదుటివారి మెప్పు కోసం కాకుండా, మీ మనసుల తృప్తి కోసం జీవించడం నేర్చుకోవాలి.

**పరస్పర సహకారం - భవిష్యత్తు ప్రణాళిక**

ఆధునిక బంధాలు నిలబడాలంటే ఒకరి లక్ష్యాలకు మరొకరు మద్దతుగా నిలవాలి. భార్య కెరీర్ విషయంలో భర్త, భర్త ఎదుగుదల విషయంలో భార్య ప్రోత్సాహకంగా ఉండాలి. కేవలం ఇంటి పనులు లేదా పిల్లల బాధ్యతలకే పరిమితం కాకుండా, భవిష్యత్తు గురించి కలిసి చర్చించుకోవాలి. ఆర్థిక విషయాల్లో పారదర్శకత ఉండటం వల్ల అనవసరమైన గొడవలను నివారించవచ్చు. అలాగే, పిల్లల ముందు గొడవ పడకుండా, వారికి ఒక ఆదర్శవంతమైన జంటగా కనిపించడం తల్లిదండ్రుల బాధ్యత. బంధం అనేది ఒక మొక్క లాంటిది, దానికి ప్రతిరోజూ ప్రేమ, నమ్మకం, గౌరవం అనే నీళ్లు పోస్తేనే అది వృక్షంలా మారి మన జీవితానికి నీడను ఇస్తుంది.

# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అసమానతల భారత్



■ సమాజ అసమాతల్ని కూల్చే ప్రయత్నం ■ కొందరు పాలకుల నిర్ణయాల కారణంగానే మరింతగా పెరిగిన వైనం
■ ప్రపంచీకరణ తో పేదలు, సంపన్నుల మధ్య పూడ్చలేనంత వ్యత్యాసం
■ 50 శాతం మంది ప్రజల వద్ద నామమాత్రంగా 4.1 శాతం సంపదకు పరిమితం
■ . అసంబద్ధమైన పన్ను విధానాలతో జాతీయాదానికి భారీ గండి



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

వేల సంవత్సరాలకు పైబడి భారత సమాజంలో సాంఘిక, ఆర్థిక అసమా నతలు వ్రేళ్లూనుకొని పోయాయి. సమాజంలో నిట్టనిలువుగా అడ్డుగోడల్ని ఏర్పరిచిన ఈ అసమానతల్ని కూల్చడానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక.. అదేవిధంగా ప్రజలలో చైతన్యం పెరిగాక సాంఘిక అసమానతలను, రుగ్మతలను తొలగించడానికి కొంతమేర కృషి జరుగుతున్నది.తరతరాలుగా సమాజంలో ఉన్న సాంఘిక అసమానతల వల్ల ఆర్థిక అసమానతలు సహజంగానే చోటుచేసుకున్నాయి. దానికితోడు స్వాతంత్ర్యం లభించాక ఆయా సందర్భాలలో కొందరు పాలకులు తీసుకొం టున్న నిర్ణయాల కారణంగానే అవి మరింతగా పెరిగిపోతున్నాయి. మూడు న్నర దశాబ్దాల క్రితం నాటి దేశ ప్రధాని పి.వి.నరసింహారావు అనివార్య పరిస్థి తుల్లో దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల, ఆ తదుపరి వచ్చిన ప్రపంచీకరణ పుణ్యమా అని పేదలు, సంపన్నుల మధ్య పూడ్చలేనంత వ్యత్యాసం ఏర్పడింది. ఆర్థిక సంస్కరణల వల్ల సృష్టించబడే సంపద అట్టడుగున ఉన్న పేదల వరకు చేరుతుందని, దానిని ట్రికిడౌన్ ఎఫెక్ట్ అంటారని అప్పట్లో కొందరు ఆర్థిక వేత్తలు, పాలకులు ఊదరగొట్టారు. అయితే, సంస్కరణల పేరుతో సాగిన ప్రైవేటీకరణ కారణంగా సృష్టించబడిన సంపదలో సింహభాగం పైస్థాయికి చేరింది. నామమాత్రపు భాగం మాత్రమే క్రిందికి చేరుకుంది. ఫలితంగా.. ఆర్థిక అసమానతలు అంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పెరి గిపోయాయి. ఉదాహరణకు.. దేశంలో ఆర్థిక అసమానతలు 1990 నాటికి కొంతమేర ఉండగా, 2000నాటికి అవి విస్తరించాయి. ఇప్పుడు ఆ అంతరం ఇంతింతైవటుడింతై అన్నట్లు భూమ్యాకాశాలకు మధ్య ఉన్నంత అం తరంగా మారిపోయింది. అందుకనే కొందరు రాజకీయ నాయకులు ఒకప్పుడు తాము ఊతపదంలా ఉపయోగించిన ట్రికిల్ డౌన్ ఎఫెక్ట్ గురించి ఇప్పుడు మాట్లాడ్డం మానేశారు. ట్రికిల్డౌన్ ఎఫెక్ట్ ఏవిధంగా తల్లక్రిందులయిందంటే నేడు దేశంలో 10 శాతం ప్రజల వద్ద 77 శాతం దేశ సంపద పోగుపడింది. కింది స్థాయిలో ఉన్న 50 శాతం మంది ప్రజల వద్ద నామమాత్రంగా 4.1 శాతం సంపద మాత్రమే ఉంది. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో 22.3 శాతం జాతీయాదాయాన్ని 1 శాతం మంది ఎగరేసుకుపోయారు. ఇది ఒకప్పటి రాచరిక వ్యవస్థలో జరిగిన దానికంటే ఎక్కువ. ఇంకా విపులంగా చెప్పాలంటే, ప్రముఖ అమెరికా పత్రిక ఫోర్బ్స్ కథనం ప్రకారం 1991లో భారతదేశంలో ఒకే ఒక్క కుబేరుడు (బిలియనీర్) మాత్రమే ఉన్నాడు. 3 దశాబ్దాల కాలంలో అమలైన సంస్కరణల ఫలితంగా.. బిలియనీర్ల సంఖ్య 162కు చేరుకొంది. ఈ 162 మంది నయా కుబేరుల సంపద ఏకాఏకిన జాతీయాదాయం పెరుగుదలలో 25 శాతంగా ఉంది.

దేశంలో ప్రైవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల దేశ స్థూల ఉత్పత్తి (జిడిపి) పెరిగిందని ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. కానీ, పెరిగిన ఆదాయం ప్రజల మధ్య సమానంగా పంపిణీ కాలేదు. పెరిగిన ఆదాయంలో కొంతవరకు నగర పట్టణ ప్రాంత ప్రజలకు, ఉన్నత చదువులు చదివి పైస్థాయి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారికి చేరింది. దేశంలో అత్యధిక శాతం మంది వివిధ అసంఘటిత రంగాలలో పని చేస్తున్నవారే ఉన్నారు. వారికి ఎటువంటి సాంఘిక భద్రత లేదు. వారు చేస్తున్న పనికి సమానమైన వేతనాలు అందడం లేదు. ఇతర ఉద్యోగాల్లో మాదిరిగా ఇతరత్రా కుటుంబ ప్రయోజనాలు కూడా వారికి అందవు. ఇందువల్ల వారందరూ నానాటికీ పెరుగుతున్న జీవన వ్యయాన్ని భరించలేక ఆర్థికంగా చితికి పోతున్నారు.

ఆర్థిక సంస్కరణలు ప్రవేశపట్టడాన్ని ఎవ్వరూ తప్పుపట్టవలసిన పనిలేదు. కానీ, వాటి ప్రయోజనాల్ని కొందరు పారిశ్రామిక వేత్తలు పొందుతున్న తీరు, అందుకు కొందరు పాలకులు సహకరిస్తున్న విధానం, వారికి లబ్ది చేకూరేలా తీసుకొంటున్న పాలసీలు కారణంగా సంపన్నులు మరిత సంపన్నులు అవుతున్నారు. ముఖ్యంగా.. అసంబద్ధమైన పన్ను విధానాలు అవలంభించడం వల్ల జాతీయాదానికి భారీగా గండి పడుతున్నది. దేశ జనాభాకు చేరవలసిన సంపద గద్దల్లాంటి కొందరికి ఫలహారంగా మారిపోతున్నది. ఫలితంగా.. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు చేయాల్సిన దుర్గతి పట్టింది. సహజ వనరుల్ని కొద్దిమందికి దారాదత్తం చేయకుండా ఉంటే, ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

**పేదరికంలోకి మరింత మంది**

పేదలు మరింత పేదలు కావడానికి, మధ్యతరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధాన కారణాలు ఈ వర్గాల వారికి విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడమే! సరైన ఆదాయంలేని పేద గ్రామీణ ప్రాంతాల ప్రజలలో పోషకాహార లోపం వల్ల రోగనిరోధక శక్తి క్షీణించి అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. వారికి ప్రభుత్వపరంగా అందే వైద్యం అందుబాటులో లేక ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి దోపిడీకి గురవుతున్నారు. ఇక విద్యదీ ఇదే తంతు. ప్రభుత్వ పాఠశాలల్లో అందే విద్యపై నమ్మకం కోల్పోయి.. తమ తాహతుకు మించిన ప్రైవేటు బడులకు తమ పిల్లల్ని పంపించి చదివిస్తున్నారు. దాంతోనే దేశంలో ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లల నిష్పత్తి 45%కు పడిపోయింది. తమ ఆర్థిక పరిస్థితి తమ పిల్లలకు వారసత్వంగా సంక్రమించడం ఇష్టంలేక వారికి ఉన్నతోద్యోగాలు లభిస్తాయన్న ఆశతో అప్పుచేసిమరీ చదివిస్తున్నారు. ఫలితంగా వారు అప్పుల ఊబిలోకి జారిపోతున్నారు.

పేదల స్థితిగతులు ఓ పక్క వేగంగా దిగజారుతుంటే, మరోపక్క కొంతమంది పారిశ్రామిక వేత్తల సంపద అనూహ్యంగా పెరిగిపోతోంది. వారికి లాభాలు ఇబ్బడిముబ్బడిగా పోగుపడుతున్నాయి. ద్రవ్యోల్బణం, చమురు ధరలు పేదవాడిని వేధిస్తుంటే, పారిశ్రామిక వేత్తలు చెల్లించే కార్పొరేట్ పన్నులు తగ్గాయి. కరోనా సమయంలో కుప్పకూలిన ఎంఎస్ఎంఇ (సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమ)లు ఇప్పటి వరకు కోలుకోలేదు. కారణం వాటిని గాడిలో పెట్టగల ప్రోత్సాహకాలు అరకొరగా అందడమే! నిజానికి భారత ఆర్థిక వ్యవస్థకు ఎంఎస్ఎంఇలే వెన్నెముక. దేశంలోని ప్రతి నగరం, పట్టణంలో రోడ్ల మీద కన్పించే తోపుడుబళ్ల వ్యాపారాలు మొదలుకొని ఏటా 10 నుంచి 20 లక్షల టర్నోవర్ ఉండే చిన్నచిన్న వ్యాపారాల మీద ఆధారపడి సుమారు 20 కోట్ల మంది జీవనం సాగిస్తున్నారు. రోడ్ల విస్తరణ, బైపాస్ రోడ్లు వేయడం, ప్రభుత్వాల నుంచి ఎటువంటి సబ్సిడీలు అందకపోవడం తదితర కారణాల వల్ల.. స్వయం ఉపాధి పొందుతున్న వీధి వ్యాపారులు లక్షల సంఖ్యలో రోడ్డున పడ్డారు. మరోపక్క వ్యవసాయ రంగంలోని చిన్నసన్నకారు రైతులు వ్యవసాయం గిట్టుబాటుకాక.. సాగుకు స్వస్తి పలికినట్లు.. వీరి సంఖ్య దేశవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ఉపాధిలేమి, పేదరికం, అప్పుల కారణంగా దేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ ప్రకారం - ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో నిరుద్యోగులు, కూలీలు, స్వయం ఉపాధి పొందుతున్నవారు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడైంది. ఇటీవలి కాలంలో పిల్లల్ని పెంచలేక వారిని చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న తల్లులు, తండ్రుల సంఖ్య పెరగడం అందర్నీ ఆందోళనకు గురి చేస్తోంది. కాగా, దేశంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో గిరిజన తెగలదే ప్రథమ స్థానంగా ఉంది. ఈ తెగల నుంచి ఇప్పటివరకూ ఏ ఒక్కరూ కుబే రుల సరసన స్థానం పొందలేకపోవడం విశేషం. దేశంలో ఒకపక్క బిలియనీర్ల సంఖ్య పెరుగుతుంటే, మరోపక్క ఆత్మహత్యల సంఖ్య ఊర్ధ్వముఖంగా సాగడం దేశ ఆర్థిక రంగంలోని వైరుధ్యాలకు అద్దం పడుతుంది.

భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపు దిద్దుకొంటోందని వేసుకొంటున్న లెక్కలు నిజమేకావొచ్చు. కానీ, మేడిపండులా కనిపించే ఈ ఆర్థిక వ్యవస్థలోని అసమానతల్ని తగ్గించకుండా, కేవలం జిడిపి లెక్కలతో మురిసిపోతే ప్రయోజనం ఏమిటి? ఆకలి సూచీల్లో మన దేశం సబ్సహారా దేశాల కంటే అథమ స్థాయిలో ఉండటం నిజం కాదా?

ఆర్థిక అసమానతలు లేకుండా ప్రపంచంలోని ఏ దేశమూ లేని మాట నిజమే. అగ్ర రాజ్యాలని చెప్పుకొంటున్న అమెరికా, ఫ్రాన్స్, జపాన్, జర్మనీలో కూడా ఆర్థిక అసమానతలు ఉన్నాయి. కానీ, ఆ దేశాల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో మెరుగైన ప్రభుత్వ విద్య, వైద్యం ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అందరూ పని చేయడానికి ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అక్కడ దాదాపు 90 శాతం మంది ప్రజలకు ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఉంది. అక్కడి సంపన్నులపై 1 శాతం సంపద పన్ను అదనంగా వేస్తున్నారు. ఇక్కడ మాదిరిగా కార్పొరేట్ పన్నుల్లో రాయితీలు ఇవ్వడం, ఉద్యోగాల కల్పన పేరుతో భూముల్ని తేరగా ఇచ్చే విధానాలు లేవు. పైగా ఆ దేశాల నుండి నల్లధనం తరలించడం దుర్లభం.

మన దేశ ఆర్థిక వ్యవస్థలో అంతర్గతంగా ఇమిడి ఉన్న పలు బలహీనతలను సవరించకుండా, పెరుగుతున్న స్థూల జాతీయాభివృద్ధి ఫలాలు అందరికీ చెందేలా చర్యలు తీసుకొకుండా.. భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చాటుకోవడం ఆత్మవంచనే అవుతుంది. ఆర్థిక అంతరాలు భూమికి ఆకాశానికి మధ్యనున్న దూరంలా పెరిగిపోతుంటే, ఈ ఘనతకు ఎవరు మాత్రం సంతోషిస్తారు. ఒక్క కుబేరులు తప్ప?! కరిమింగిన వెలగ పండు పైకి గుండ్రంగాను, పెద్దదిగాను కనిపిస్తుంది. కానీ లోపల మాత్రం అంతా డొల్లగానే ఉంటుంది. మన దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ఈ విధంగానే ఉందన్నది వాస్తవం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## హైదరాబాద్ లో ప్రపంచ సౌందర్య సాంకేతిక కేంద్రం



హైదరాబాద్ లో లోరియల్ సంస్థ తన తొలి ప్రపంచ స్థాయి సౌందర్య సాంకేతిక కేంద్రాన్ని స్థాపిస్తున్నట్లు ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంగా ఏర్పడిన ఈ కేంద్రం కృత్రిమ మేధస్సు, సృజనాత్మక కృత్రిమ మేధస్సు మరియు స్వయంచాలక కార్యాచరణ గల కృత్రిమ మేధస్సు ఆధారిత సౌందర్య పరిష్కారాలను ప్రపంచానికి అందించనుంది. రెండు వేల ఇరవై ఆరు నుండి రెండు వేల ముప్పై వరకు భారీ పెట్టుబడులతో రెండు వేల మంది ఉన్నత నైపుణ్యాల ఉద్యోగాలను సృష్టిస్తూ, భారతదేశం నుంచి ప్రపంచానికి వినూత్న సౌందర్య సాంకేతికతను అభివృద్ధి చేయడం ఈ కేంద్ర లక్ష్యంగా ఉంది. ఈ ప్రయత్నం భారత్ ఫ్రాన్స్ నూతన ఆవిష్కరణ సంవత్సరానికి ప్రతీకగా నిలిచి, తెలంగాణను ప్రపంచ స్థాయి డిజిటల్ నవోత్తేజ కేంద్రంగా మరింత బలపరుస్తుంది.

## నవి ముంబై హరిత సమాచార కేంద్రం ప్రారంభం

లార్సన్ అండ్ టూబ్రో వియోమా సంస్థ నవి ముంబై మహాపే ప్రాంతంలో నలభై మెగావాట్ల సామర్థ్యంతో హరిత, కృత్రిమ మేధస్సుకు సిద్ధమైన సమాచార కేంద్ర నిర్మాణాన్ని భూమి పూజతో ప్రారంభించింది. ఇది నగరంలో ప్రణాళిక చేసిన వంద మెగావాట్ల సమాచార కేంద్ర ప్రాంగణానికి తొలి అడుగుగా నిలుస్తూ, భారతదేశ డిజిటల్ వృద్ధికి మద్దతు ఇచ్చే స్థిరమైన మరియు అధిక సామర్థ్య మౌలిక వసతులను అందించనుంది. సృజనాత్మక కృత్రిమ మేధస్సు మరియు కీలక అనువర్తనాల కోసం అధిక సాంద్రత గణనకు అనుకూలంగా రూపకల్పనైన ఈ కేంద్రం, పునరుత్పాదక శక్తి వినియోగంతో తక్కువ కార్బన్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా రెండు వందల మెగావాట్ల సామర్థ్య లక్ష్యంతో విస్తరిస్తున్న వియోమా ప్రణాళికలో ఇది కీలక భాగంగా, భారత డిజిటల్ భవిష్యత్తును నవోత్తేజం, భద్రత మరియు పర్యావరణ బాధ్యతతో ముందుకు నడిపించనుంది.

## బొలెరో క్యాంపర్ పికప్ నవీకరణల ఆవిష్కరణ




మహీంద్రా సంస్థ బొలెరో క్యాంపర్ మరియు బొలెరో పికప్ వాహనాల నవీకరించిన శ్రేణిని ఆకర్షణీయమైన రూపకల్పనతో పాటు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలతో విడుదల చేసింది. బొలెరో క్యాంపర్ లో ఆధునిక ఐమ్యాక్స్ టెలీమాటిక్స్ వ్యవస్థను ప్రవేశపెట్టి వాహన పనితీరు పర్యవేక్షణ, బృంద నిర్వహణను మరింత సమర్థవంతం చేసింది. రెండు మోడళ్లలోనూ వెనుక సీట్లకు తలసపోర్టులు, శీతలీకరణ మరియు తాపన వ్యవస్థలు, విస్తృతమైన సహచాలక సీటు, సర్దుబాటు చేసుకునే డ్రైవర్ సీటు వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. జీవనోపాధికి వాహనాలపై ఆధారపడే వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ మార్పులు, పికప్ వాహన విభాగంలో మహీంద్రా నాయకత్వాన్ని మరింత బలపరుస్తున్నాయి.

## ఊపిరితిత్తుల క్యాన్సర్ ముందస్తు గుర్తింపు అవసరం



భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, గత ఆర్థిక సంవత్సరంలో ఈ వ్యాధికి సంబంధించిన ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు రెట్టింపవ్వడం, చికిత్స ఖర్చులు గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా యాభై ఏళ్ల పైబడిన వారిలో ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా కనిపిస్తుండగా, స్మోకింగ్‌తో పాటు వాయు కాలుష్యం, పని ప్రదేశాల్లో రసాయనాల ప్రభావం, జీవనశైలి వంటి అంశాలు ప్రమాదాన్ని పెంచుతున్నాయి. ప్రారంభ దశలో లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఆలస్యంగా గుర్తించబడుతూ, చికిత్స మరింత ఖరీదైనదిగా మారుతోంది. అందుకే హెచ్చరిక లక్షణాలను గుర్తించడం, ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం, అలాగే ప్రస్తుత వైద్య వ్యయాలకు సరిపడే ఆర్థిక భద్రత కలిగి ఉండటం అత్యంత అవసరమని ఈ పరిస్థితులు సూచిస్తున్నాయి.

## దీర్ఘకాల పొదుపుకు టాటా ఏఐఏ సులువు మార్గం

భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయాలనుకునే వారికి ఎదురయ్యే ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు టాటా ఏఐఏ జీవిత బీమా సంస్థ తన దీర్ఘకాల పొదుపు పథకాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ పథకంలో ప్రవేశపెట్టిన ప్రీమియం సమన్వయ విధానంతో పన్నెండేళ్ల కాలానికి చెందిన ప్రీమియంలలో తొలి ఆరు సంవత్సరాల వరకు మాత్రమే నగదు చెల్లించాల్సి ఉండగా, మిగతా ఆరు సంవత్సరాల ప్రీమియంలను పథకం నుంచే వచ్చే ఆదాయంతో సమన్వయం చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఆరు శాతం పైగా హామీ రాబడితో క్రమబద్ధమైన ఆదాయం పొందే సౌకర్యం కల్పించడం ద్వారా పదవీ విరమణ, పిల్లల చదువు, కుటుంబ భద్రత వంటి దీర్ఘకాల లక్ష్యాలకు స్థిరత్వం అందిస్తుంది. హామీ లాభాలు, జీవిత బీమా రక్షణ, పన్ను మినహాయింపులతో కూడిన ఈ పథకం, వినియోగదారులు నమ్మకంతో దీర్ఘకాల పొదుపుకు కట్టుబడేలా చేయడమే లక్ష్యంగా రూపొందించబడింది.

## వడాలాలో విలాస జీవనానికి కొత్త చిరునామా

రేమండ్ రియాల్టీ సంస్థ వడాలాలో ఐదు పాయింట్ ఆరు రెండు ఎకరాల విస్తీర్ణంలో 'ది అడ్రస్ బై జీఎస్' పేరుతో ప్రతిష్టాత్మక గృహాభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించింది. సుమారు ఐదు వేల కోట్ల రూపాయల ఆదాయ సామర్థ్యంతో రూపొందిన ఈ ప్రాజెక్టు, దక్షిణ ముంబై శైలిని మధ్య ముంబై వేగవంతమైన అభివృద్ధితో మేళవిస్తూ విలాస జీవనానికి కొత్త రూపాన్ని ఇస్తోంది. ముప్పై ఒకటి అంతస్తుల గృహ సముదాయంలో విశాలమైన రెండు మరియు మూడు గదుల నివాసాలు, వాణిజ్య దుకాణాలు, దాదాపు ఒక లక్ష డెబ్బై వేల చదరపు అడుగుల వినోద ప్రదేశాలు, యాభైకి పైగా జీవన సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. తూర్పు ఎక్స్‌ప్రెస్ మార్గం, సముద్ర వంతెన, మోనో రైలు మరియు రాబోయే మెట్రో మార్గాలతో అనుసంధానమై ఉండటం వల్ల ఈ ప్రాజెక్టు నివాసితులకు సౌలభ్యం, పెట్టుబడిదారులకు దీర్ఘకాల విలువను అందించే కేంద్రంగా నిలవనుంది.

## దక్షిణ భారతంలో ఆసుస్ వేగవంతమైన వృద్ధి

ఆసుస్ 2023--2025 మధ్య దక్షిణ భారత మార్కెట్లో శాతం 40 వరకు సార్వత్రిక వృద్ధి సాధించి, 2025లో 25% వార్షిక వృద్ధి రికార్డు చేసింది. విభిన్న రాష్ట్రాలలో, తమిళనాడు 35%, కేరళ 25%, ఆంధ్రప్రదేశ్ 23% మరియు కర్ణాటక 8% వృద్ధిని అందించింది. వినియోగదారుల నోట్‌బుక్స్ 57% వృద్ధికి దోహదపడ్డాయి, గేమింగ్ పీసీల వృద్ధి 40% గా ఉండగా, ప్రత్యేకంగా తమిళనాడు మరియు కేరళలో గేమింగ్ నోట్‌బుక్స్ అత్యంత ప్రదర్శన చూపాయి. ఆసుస్ ప్రత్యేక స్టోర్ల ద్వారా రిటైల్ ప్రాబల్యం పెంచి, ఆర్ఓజి ల్యాబ్‌లు వంటి ప్రీమియం గేమింగ్ అనుభవాన్ని వినియోగదారులకు అందించడం ద్వారా మార్కెట్ వాటాను మరింత పెంచింది.

## హెచ్‌సిఎల్‌టెక్ సింగపూర్ ఫైనర్జిక్ కంపెనీని కొనుగోలు




హెచ్‌సిఎల్‌టెక్, ప్రముఖ గ్లోబల్ సాంకేతిక సంస్థ, సింగపూర్‌లో ప్రధానమైన ఫినాన్షియల్ కన్సల్టింగ్ సంస్థ అయిన ఫైనర్జిక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను కొనుగోలు చేయడానికి నిశ్చయాత్మకమైన ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ లావాదేవీ 2026 ఏప్రిల్ 30 వరకు పూర్తి అవుతుంది. ఫైనర్జిక్ 2019 లో స్థాపించబడింది మరియు ప్రధాన బ్యాంకింగ్ మరియు సంపద నిర్వహణ మార్పిడి సేవలలో ప్రత్యేకత కలిగిన సంస్థగా గుర్తింపు పొందింది.
ఫైనర్జిక్ ప్రత్యేక నైపుణ్యాలను హెచ్‌సిఎల్‌టెక్ విస్తృత అనుభవంతో కలపడం ద్వారా ఆర్థిక సేవలు మరియు సంపద నిర్వహణ పరిశ్రమలో మరింత సామర్థ్యాన్ని పెంచే అవకాశం ఉంది. హెచ్‌సిఎల్‌టెక్ గత 25ం సంవత్సరాలుగా ప్రధాన ఫైనాన్షియల్ సంస్థలకు సేవలు అందిస్తూ గ్లోబల్ అనుభవాన్ని సంతరించుకుంది. ఫైనర్జిక్ యొక్క మార్పిడి వ్యూహం, కన్సల్టింగ్ మరియు సంపద-వాస్తవికత సామర్థ్యాలను సమీకరించడం ద్వారా హెచ్‌సిఎల్‌టెక్ తదుపరి తరం, ప్లాట్‌ఫారమ్ ఆధారిత సంపద నిర్వహణ పరిష్కారాలను వేగవంతంగా అందించగలదు.
ఈ విలీనం హెచ్‌సిఎల్‌టెక్ కి సంపద నిర్వహణ రంగంలో డిజిటల్ సేవల సామర్థ్యాన్ని మరింత బలపరుస్తుంది. అధునాతన ఏఐ-నేటివ్ వర్క్‌ఫ్లోల ఆధారంగా కొత్త పరిష్కారాలను సమకూర్చడం ద్వారా క్లయింట్లకు గణనీయమైన వ్యాపార ఫలితాలను అందించగల సామర్థ్యం పెరుగుతుంది. ఫైనర్జిక్ ప్రత్యేక నైపుణ్యాలు మరియు హెచ్‌సిఎల్‌టెక్ వృద్ధి దిశల కలయిక పరిశ్రమలో మరింత ప్రాముఖ్యతను సృష్టిస్తుంది.
ఫైనర్జిక్ ప్రవణం మరియు ఇతర వ్యవస్థాపకులు, హెచ్‌సిఎల్‌టెక్ లో చేరడం ద్వారా తమ పరిష్కార సామర్థ్యాన్ని మరింత విస్తరించగలిగారని అభిప్రాయపడ్డారు. వారి అనుభవజ్ఞులైన, నైపుణ్యభరిత బృందం హెచ్‌సిఎల్‌టెక్ వృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ సంయుక్త దృష్టి ఆర్థిక సేవల రంగంలో వినూత్నత మరియు అధిక విలువను సృష్టిస్తుంది.

## యువత కోసం భవిష్యత్తు లక్ష్యాల బీమా పథకం

భారత దేశం ఒక కీలక మలుపు వద్ద ఉంది. వచ్చే పదేళ్లలో యువతే దేశ ఆర్థికాభివృద్ధిని నడిపే ప్రధాన శక్తి. సగటున భారతీయులలో 65 శాతం మంది 35 సంవత్సరాలకు తక్కువ వయస్కులు. కాబట్టి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు మరియు పొదుపు తత్ఫలితాలు వ్యక్తిగత లక్ష్యాలను సాధించడానికి ముఖ్యమైనవిగా మారుతున్నాయి, ఇల్లు కొనుగోలు చేయడం లేదా ముందస్తుగా విశ్రాంతి తీసుకోవడం వంటి కలలను నెరవేర్చడానికి.
ఈ నేపథ్యంలో, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్లస్ యువ ఉద్యోగులు మరియు మొదటి-సారిగా పెట్టుబడిదారులు కోసం రూపొందించబడింది. ఇది కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించడానికి తోడ్పడుతూ, దీర్ఘకాలిక సంపత్తి నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది.
నెలకు కేవలం ₹1000 నుండి ప్రారంభమయ్యే ప్రీమియంలతో, యువత తక్షణం పెట్టుబడిని ప్రారంభించి, దేశ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావచ్చు.
ఈ బీమా పథకం ద్వారా కస్టమర్లు 25 వివిధ నిధులు మరియు నాలుగు పెట్టుబడి విధానాల నుండి ఎంచుకోవచ్చు. ఎలాంటి అత్యవసర ఆర్థిక అవసరాల కోసం భాగస్వామ్య విడుదలలను కూడా ఉపయోగించవచ్చు.
ప్రీమియం మినహాయింపు లబ్ధి ద్వారా, అనూహ్య సంఘటనలు వచ్చినా కుటుంబ లక్ష్యాలు రక్షించబడతాయి.
యుఎల్ప్ పథక నిర్మాణం దీర్ఘకాలిక పెట్టుబడి అలవాట్లు మరియు సంపత్తి సృష్టిని ప్రోత్సహిస్తుంది. కస్టమర్లు ఎంచుకున్న ఆస్తి తరగతిలో స్వేచ్ఛగా మార్పులు చేయవచ్చు, ఇది ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా, పన్ను ప్రభావం లేకుండా ఉంటుంది.
భారతదేశం 2028 వరకు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్నందున, దీన్ని యువత కోసం సమయోచిత పెట్టుబడిగా చూడవచ్చు.

## నువామా వృద్ధి: సంపత్తి వ్యాపారం బలోపేతం

నువామా వెల్త్ మేనేజ్మెంట్ కంపెనీ 9 నెలల ఆర్థిక సంవత్సరం 2026లో స్థిరమైన ప్రదర్శన చూపింది. సంపత్తి వ్యాపారం మొత్తం ఆదాయం 21 శాతం పెరిగింది, మరియు పన్ను ముందు లాభం 23 శాతం పెరిగి బలోపేతం పొందింది. సమీకృత ఆపరేటింగ్ లాభం 780 కోట్లు చేరింది, ఇది విభిన్న వ్యాపార వేదికల సుస్థిరతను ప్రదర్శిస్తుంది.
వెల్త్ మేనేజ్మెంట్ విభాగంలో కస్టమర్ ఆకర్షణ మరియు స్థిరమైన సంబంధాల ద్వారా వృద్ధి కొనసాగింది. నువామా వెల్త్ విభాగంలో ఆదాయం 18 శాతం పెరిగింది, మరియు నువామా ప్రైవేట్ విభాగం ఏఆర్ఆర్ ఆదాయం 45 శాతం పెరిగింది. మె-త్తం నెట్ ఫ్లోలు 9 నెలల్లో శక్తివంతంగా పెరిగాయి, ఇది వ్యాపార సాంద్రతను పెంచింది. ఆస్తి నిర్వహణ విభాగంలో ఏయూఎం 12,605 కోట్లకు చేరింది, మరియు వాణిజ్య రియల్ ఎస్టేట్ వ్యూహంలో 72 శాతం వృద్ధి సాధించింది.
సంస్థకు మ్యూచువల్ ఫండ్ లైసెన్స్ ఇన్-ప్రిన్సిపుల్ ఆమోదం లభించింది, తద్వారా కొత్త పథకాలు ప్రారంభం కావడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది ఆస్తి నిర్వహణ విభాగంలో విస్తరణను సూచిస్తుంది.
ఆస్తి సేవలు మరియు క్యాపిటల్ మార్కెట్ విభాగాల్లో స్థిరమైన ప్రదర్శన కొనసాగింది. ఆస్తి సేవల ఆదాయం క్వార్టర్‌తో క్వార్టర్ 7 శాతం పెరిగింది, మరియు కస్టమర్ ఆకర్షణ మరియు కార్యకలాపాలు బలోపేతం అయ్యాయి. స్థిరమైన ఫిక్స్‌డ్ ఇన్కమ్ వ్యాపారం మొత్తం వ్యాపార సమతుల్యతను కల్పిస్తుంది, తద్వారా విభాగాల మధ్య సమతుల్యతను కొనసాగిస్తుంది.

## కోటక్ మహీంద్రా బ్యాంక్ త్రైమాసిక లాభం పెరుగుదలు

కోటక్ మహీంద్రా బ్యాంక్ క్యూ3ఎఫ్‌వై26లో సమీకృత లాభం ₹4,924 కోట్లకు చేరింది, ఇది గత సంవత్సరం అదే త్రైమాసికంతో పోలిస్తే 5% పెరుగుదల, క్వార్టర్-పై-క్వార్టర్ 10% వృద్ధిని సూచిస్తుంది. స్వతంత్ర లాభం ₹3,446 కోట్లుగా నమోదు అయి, సంవత్సరానికి 4% మరియు క్యూఓక్యూ 6% పెరుగుదల చూపించింది. కొత్త శ్రమ కోడ్స్ కారణంగా కొంత అదనపు వ్యయం తీసుకోవడం జరిగింది.
గ్రాహక ఆస్తులు మరియు ఎన్ఐఐ స్థిరమైన వృద్ధి చూపాయి. మొత్త ఆస్తులు ₹598,780 కోట్లకు చేరి, గత సంవత్సరం ఇదే సమయంలో 15% పెరుగుదల సాధించాయి. స్వతంత్ర రుణాలు 16% YoY పెరిగి ₹480,673 కోట్లకు చేరాయి. మొత్తం డిపాజిట్లు ₹542,638 కోట్లుగా, జారూరా నిష్పత్తి 41.3% నిలిచింది.
ఫీజులు మరియు సేవల ఆదాయం 8% సంవత్సరానికి పెరిగి ₹2,549 కోట్లను చేరింది.
ఆపరేటింగ్ ఖర్చులు 8% సంవత్సరానికి పెరిగి ₹5,023 కోట్లుగా నమోదు అయ్యాయి. కొత్త శ్రమ కోడ్ వ్యయం తీసివేస్తే, ఖర్చు 6% సంవత్సరానికి పెరుగుదల మాత్రమే చూపింది. ఆపరేటింగ్ లాభం ₹5,380 కోట్లుగా, గత సంవత్సరం 4% సంవత్సరానికి పెరుగుదల చూపింది.
క్రెడిట్ నాణ్యత సుస్థిరంగా ఉంది. జిఎన్‌పిఏ 1.30% మరియు ఎన్ఎన్‌పిఏ 0.31%కి చేరింది, గత సంవత్సరం 1.50% మరియు 0.41% ఉండగా. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 76%గా ఉంది. స్టాండ్‌అలోన్ ఆర్ఓఏ 1.89% మరియు ఆర్ఓఈ 10.68%తో స్థిరంగా ఉన్నాయి, ఇది బ్యాంక్ ఆర్థిక బలాన్ని మరియు సుస్థిరతను సూచిస్తుంది.

## సంచలన విరామంలో బంగారం విపణి ప్రధానత చూపు



భారత ఈక్విటీ మార్కెట్లు గ్లోబల్ అనిశ్చితితో ఒక సంచలన విరామ దశలో ఉన్నాయి. సూచికలు పెద్ద స్థాయిలో స్థిరంగా ఉన్నా, వాస్తవంగా మిడ్ మరియు చిన్న స్థాయి స్టాక్స్‌లో పాల్గొనడం తక్కువగా ఉంది. వృద్ధి అవకాశాలు ఉన్నా, బయటి ప్రభావాలు కారణంగా మార్కెట్ మొత్తం స్థాయిలో లాభాలను చూపడంలో విఫలమవుతోంది. ఫలితంగా, కొన్ని పెద్ద కంపెనీలు మాత్రమే సూచికలను మద్దతు ఇస్తున్నాయి.
గత సంవత్సరంలో వేర్వేరు పెట్టుబడి విధానాల ఫలితాలు విభిన్నంగా ఉన్నాయి. విలువా ఆధారిత స్టాక్స్ స్థిరమైన ఆదాయాలతో పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షించాయి. అధిక బీటా వ్యూహాలు కొంత లాభాలను ఇచ్చినప్పటికీ, మోమెంటం వ్యూహాలు తిరుగుబాట్ల వల్ల నష్టపోయాయి. పెట్టుబడిదారులు ఈ స్థిరమైన కానీ కొంత రిస్క్ ఉన్న స్టాక్స్ వైపే ఆకర్షితులయ్యారు.
ఈ పరిస్థితిలో బంగారం, వెండి వంటి విలువైన లోహాలు ముఖ్య పెట్టుబడిగా వెలుగుతున్నాయి. గ్లోబల్ డిమాండ్, కరెన్సీ మార్పులు, భౌగోళిక సమస్యలు ఇవి ధరలను మద్దతు చేస్తున్నాయి. ప్రత్యేకంగా వెండి, పరిశ్రమలో ఉపయోగం వల్ల మరియు సరఫరా పరిమితుల వల్ల అదనపు మద్దతు పొందింది. ఈ లోహాలు మార్కెట్ అస్థిరత సమయంలో పెట్టుబడిదారులకు నిలకడను ఇస్తున్నాయి.
భవిష్యత్తులో, భారత ఈక్విటీలలో క్రమంగా లాభాల వృద్ధి జరుగుతుందని అంచనా. కానీ, మార్కెట్ మొత్తం స్థాయిలో బలపడి, భవిష్యత్తులో కూడా అస్థిరత ఉండవచ్చు. కాబట్టి, ఈక్విటీలతోపాటు బంగారం వంటి లోహాలను కలిపిన విభిన్న పెట్టుబడి విధానాలు పెట్టుబడిదారులకు రిటర్న్‌ను సురక్షితంగా నిలుపుకోవడంలో సహాయపడతాయి.

## సాక్షి ఎయిర్‌కాఫ్ట్ భారతీయ ఆకాశయానంలో ముందడుగు



సాక్షి ఎయిర్‌క్రాఫ్ట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఏఐపిఎల్) మొదటి సారి వింగ్స్ ఇండియా 2026 ప్రదర్శనలో పాల్గొంటోంది. ఈ ప్రదర్శన ద్వారా కంపెనీ తన విమాన తయారీ సామర్థ్యాలను, ఇండస్ట్రియల్ భాగస్వామ్యాలను చూపించనుంది. ముఖ్యంగా, భారతదేశంలో పైలట్ శిక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం మరియు ప్రాంతీయ విమాన సేవలను అభివృద్ధి చేయడంలో దృష్టి సారిస్తోంది.
ప్రదర్శనలో, ఎస్ఏఐపిఎల్ డైమండ్ ఎయిర్‌క్రాఫ్ట్ యొక్క డిఎ 40 ఎన్జి, డిఎ42, డిఎ62 విమానాలను స్థిరమైన ప్రదర్శనలలో చూపించనుంది. ఇవి ఇంధన-సేవక డీజిల్ ఇంజన్లతో, ఆధునిక అవియానిక్స్ మరియు శిక్షణలో, బహు-మిషన్ ఆపరేషన్లలో విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందాయి. అలాగే, 19 సీటర్ల ఓమ్నిపోల్ ఎల్410 ఎన్జిను కూడా ప్రదర్శిస్తారు, ఇది చిన్న రన్‌వేలలో కాస్తైనా యాత్ర ప్రారంభం మరియు ల్యాండింగ్ సామర్థ్యం కలిగిన విమానం.
ఎస్ఏఐపిఎల్, డీజీసీఏ లైసెన్స్ కింద, భారతదేశంలో డిఎ 40 ఎన్జి ను స్థానికంగా తయారు చేస్తోంది. ఇది భారత పైలట్ శిక్షణ వ్యవస్థను బలపరచడం, మేక్ ఇన్ ఇండియా ప్రోగ్రామ్‌కు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఉంది. ఎస్ఏఐపిఎల్ ప్రైవేట్ రంగంలో శిక్షణా విమానాలను తయారు చేసే మొదటి కంపెనీ.
వింగ్స్ ఇండియా 2026లో ఎస్ఏఐపిఎల్ స్టాల్ నంబర్ 21బి, హాల్ నంబర్ బిలో ప్రదర్శనకు సిద్ధంగా ఉంది. ఈ ప్రదర్శన ద్వారా కంపెనీ భారతీయ విమానయానంలో భాగస్వామ్యాలను, శిక్షణా సామర్థ్యాలను మరియు ప్రాంతీయ ఆకాశయాన సేవల అభివృద్ధిని చూపిస్తుంది.

## తరహా రీనవేటెడ్ టౌరస్ మరియు హిప్పో ట్రక్కులు




అశోక్ లేలాండ్ భారత్‌లో ప్రముఖ వాణిజ్య వాహన తయారీదారు, తన ప్రసిద్ధి చెందిన టౌరస్ మరియు హిప్పో ట్రక్కులను తిరిగి పరిచయం చేసింది.
ఈ రెండు వాహనాలు ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుద్ధరించబడి, అధిక సామర్థ్యం, ఇంధన సమర్థత మరియు డ్రైవర్ సౌకర్యం కలిగినవి. ఈ ప్రారంభోత్సవం ద్వారా భారతీయ వాణిజ్య వాహన పరిశ్రమలో మళ్లీ పునర్విశ్వాసాన్ని పొందడానికి ఆసోక్ లేలాండ్ ప్రస్థానం చూపిస్తోంది.
టౌరస్ పెద్ద వాహన రేంజ్‌లోని ప్రతిష్టాత్మక టిప్పర్, హిప్పో ట్రాక్టర్ విభాగంలో కీలక పాత్ర వహిస్తుంది. ఈ ట్రక్కులు ఏవిటిఆర్ మాడ్యులర్ వాహన వేదికపై నిర్మించబడి, వివిధ కాన్ఫిగరేషన్లు మరియు ఫీచర్ ఎంపికలతో లభిస్తాయి. అసోక్ లేలాండ్ ఇంజినీరింగ్ నిపుణుల ద్వారా రూపొందించిన 8.0-లీటర్ ఆర్-సిరీస్ 6 సిలిండర్ ఇంజిన్లతో ఇవి అత్యధిక టార్క్ మరియు శక్తిని అందిస్తాయి.
టౌరస్ ప్రధానంగా మైనింగ్ మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం రూపొందించబడింది, మరియు హిప్పో పెద్ద సరుకు, పరిశ్రమకా పదార్థాలు, ప్రత్యేక అధిక పరిమాణ రవాణా కోసం ఉపయోగించబడుతుంది. ఈ కొత్త వాహనాలు శక్తివంతమైన డ్రైవ్‌ట్రైన్, మెరుగైన స్థిరత్వం, తక్కువ డ్రైవర్ అలసట మరియు వేగవంతమైన రిటర్న్ సమయాన్ని కలిగి ఉంటాయి. ఫీచర్స్ వంటి హిల్ స్టార్ట్ అసిస్ట్, ఆటోమేటిక్ ట్రాక్షన్ కంట్రోల్ లాంటి సౌకర్యాలు ఆపరేషన్లను మరింత సమర్థవంతం చేస్తాయి.
దశాబ్దాల ఇంజినీరింగ్ అనుభవం మరియు విస్తృత నెట్‌వర్క్ ఆధారంగా, అశోక్ లేలాండ్ వాణిజ్య వాహన రంగంలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది.
టౌరస్ మరియు హిప్పో ద్వారా ఈ కంపెనీ హెవీ-డ్యూటీ వాహన రంగంలో నూతన ప్రమాణాలను ఏర్పాటు చేస్తూ, వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించడానికి కృషి చేస్తోంది. ఈ రీనవేషన్ భారతీయ వాణిజ్య వాహన పరిశ్రమలో నూతన శక్తిని ప్రసాదిస్తోంది.

## మహారాష్ట్రలో అరుదైన లోహాల పరిశోధన కేంద్రం




మహారాష్ట్రలోని వాడ పాళ్‌ఘర్ ప్రాంతంలో రీసైకిల్‌కారో సంస్థ అరుదైన లోహాలు మరియు ఆధునిక పదార్థాల పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఉపయోగం ముగిసిన బ్యాటరీల నుంచి కీలక లోహాలను తిరిగి పొందే పట్టణ గనుల విధానాలను మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. పరిశోధన ఆధారిత ప్రక్రియల ద్వారా లోహాల స్వచ్ఛత, దిగుబడిని పెంచి, దేశ ఖనిజ భద్రతను బలోపేతం చేయడం దీని లక్ష్యం. రాబోయే సంవత్సరాల్లో భారీ పెట్టుబడులతో నైపుణ్యవంతమైన శాస్త్రవేత్తలను నియమించి, అరుదైన లోహాల శుద్ధి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. ఇది భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా, వృత్తాకార వనరుల వినియోగంలో ముందుకు నడిపించే ప్రయత్నంగా నిలుస్తోంది.

## సిద్దిపేటలో ఆరోగ్య యాత్ర సాంకేతిక ప్రదర్శన




విప్రో జీఈ హెల్త్‌కేర్ సంస్థ తన రాష్ట్రవ్యాప్త ఆరోగ్య యాత్ర కార్యక్రమాన్ని తెలంగాణలో కొనసాగిస్తూ సిద్దిపేటకు తీసుకొచ్చింది. స్వయం సమృద్ధి భారత్ లక్ష్యానికి అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం, గ్రామీణ మరియు సేవలు తక్కువగా అందుతున్న ప్రాంతాల్లోని వైద్యులను ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ యాత్రలో ఆధునిక అల్ట్రాసౌండ్ పరికరాలు, రోగ సంరక్షణ పరిష్కారాల ప్రదర్శనలు, ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచే ప్రయత్నం జరుగుతోంది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో విజయవంతంగా సాగిన ఈ కార్యక్రమం, ఇప్పుడు తెలంగాణలో రోగులకు సమానమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా అవగాహన పెంచే దిశగా ముందుకుసాగుతోంది.

## రియాద్‌లో చలనచిత్ర వారసత్వ సంరక్షణ కేంద్రం




ప్రసాద్ సంస్థ మరియు వరల్డ్ సౌండ్ అండ్ విజన్ సౌదీ అరేబియా కలిసి రియాద్‌లో అత్యాధునిక డిజిటలైజేషన్ మరియు పునరుద్ధరణ కేంద్రాన్ని ప్రారంభించాయి. గల్ఫ్ ప్రాంతంలోనే తొలి మరియు అతిపెద్ద కేంద్రంగా నిలిచే ఇది, చలనచిత్రాలు, టేపులు మరియు అరుదైన దృశ్య శ్రవ్య భాండాగారాలను స్వదేశంలోనే సంరక్షించేందుకు అవకాశం కల్పిస్తోంది. ఆధునిక స్కానింగ్, శుద్ధి మరియు పునరుద్ధరణ సాంకేతికతలతో సజ్జమైన ఈ కేంద్రం, సౌదీ అరేబియా దృష్టి రెండు వేల ముప్పై లక్ష్యాలకు అనుగుణంగా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రయత్నం ద్వారా ప్రాంతీయ సాంస్కృతిక సంపదను భవిష్యత్ తరాలకు భద్రపరచడంతో పాటు, మాధ్యమ నవోత్తేజం మరియు సాంస్కృతిక అభివృద్ధికి కొత్త అవకాశాలు తెరుచుకోనున్నాయి.

## గుండె అత్యవసరాలపై జీవన రక్షణ శిక్షణ



దేశంలో యువతలో కూడా గుండెపోటులు, అకస్మాత్తు గుండె ఆగిపోవడం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ప్రాథమిక జీవన రక్షణ నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో ఎంజీఎం హెల్త్‌కేర్ సెవెన్ హిల్స్ విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం, చెన్నై, మదురై నగరాల్లో మొత్తం డెబ్బై ఏడు ప్రదేశాల్లో ఒకే రోజులో ఈ శిక్షణలు చేపట్టారు. గుండె ఆగినప్పుడు చేయాల్సిన చర్యలు, శ్వాస ఆగినప్పుడు స్పందన, ఆటోమేటిక్ డిఫిబ్రిలేటర్‌పై అవగాహన వంటి అంశాలపై ప్రత్యక్ష శిక్షణ అందించి, ప్రజలు వైద్య సహాయం వచ్చేలోపు ప్రాణాలు కాపాడేలా సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. సమాజమంతటా అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సంస్కృతిని పెంపొందించడమే ఈ ప్రయత్నం సారాంశంగా నిలిచింది.

## డ్రైవర్-కేంద్రీకృత సాస్ కోసం జీఎస్టీ స్పష్టత




భారత్ టాక్సీ, డ్రైవర్-మాలికీ మరియు సబ్‌స్క్రిప్షన్ ఆధారిత రైడ్-హైలింగ్ ప్లాట్‌ఫామ్, డ్రైవర్లకు స్వతంత్రత మరియు ఆదాయ నియంత్రణను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తోంది. అయితే, ఈ సాస్ మోడల్ పై 5% జీఎస్టీ విధించాలనే ప్రస్తావన, డ్రైవర్ల సాధారణ ఆదాయాన్ని పైన విధంగా ప్రభావితం చేయవచ్చు, ఎందుకంటే ఈ ప్లాట్‌ఫామ్ కమీషన్ తీసుకోదు, డ్రైవర్లు మరియు ప్రయాణికులు రైడ్ చార్జ్‌లను ప్రత్యక్షంగా కలిపి సేకరిస్తారు. సెక్షన్ 9(5) ప్రకారం జీఎస్టీ బాధ్యత కేవలం ఈ-కామర్స్ ఆపరేటర్లకు మాత్రమే, వారు ధరను నియంత్రించి, చెల్లింపులు సేకరిస్తే వర్తిస్తుంది. డ్రైవర్ యూనియన్లు, భారత్ టాక్సీ వంటి సాస్ ప్లాట్‌ఫామ్‌లను స్పష్టంగా వేరు చేయమని మరియు డ్రైవర్ల ఆదాయాన్ని రక్షించమని ప్రభుత్వం ముందుకు తేల్చాలని కోరుకుంటున్నారు. స్పష్టమైన విధానం లేకపోతే, డిజిటలైజేషన్ లక్ష్యాలు తీరకుండా, డ్రైవర్లు మళ్ళీ ఫార్మల్ వ్యవస్థ బయటకు వెళ్ళే అవకాశం ఉంది.

## భవిష్యత్తు పెట్టుబడుల దిశలో హైదరాబాద్ సమావేశం




హైదరాబాద్‌లో జరిగిన డిజర్వ్ సమావేశంలో భారతదేశ పెట్టుబడుల భవిష్యత్తు, 2026లో పెట్టుబడులు, 2030కి సంపత్తి, మార్కెట్లు, పెట్టుబడులపై ప్రభావం వంటి అంశాలను విశ్లేషించారు. ఆర్థిక వృద్ధి, పెట్టుబడి ఖర్చు తగ్గింపు, కృత్రిమ మేధస్సుతో నడిచే పోర్ట్‌ఫోలియో నిర్మాణం వంటి అంశాలను చర్చించారు. డబ్బు పెట్టుబడుల పరంగా కొంతమంది రంగాలు, స్టాక్స్ మాత్రమే పెరుగుతాయని, ఐపీఓలలో అవకాశాత్మకంగా మరియు నాణ్యమైన వ్యాపారాలను పరిశీలించి పెట్టుబడులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుతూ ఉండటం, షార్ట్-టర్మ్ శబ్దం కన్నా దీర్ఘకాలపు దృష్టిని పాటించడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

## ఆస్టర్-క్వాలిటీ కేర్ విలీనానికి ముందడుగు

ఆరోగ్య రంగంలో ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ లిమిటెడ్ - క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ విలీనానికి సంబంధించి కీలక ముందడుగు పడింది. ఈ విలీనానికి అనుమతి పొందేందుకు షేర్‌హోల్డర్లు, క్రెడిటర్ల సమావేశాలు నిర్వహించేందుకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), హైదరాబాద్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. షేర్‌హోల్డర్లు, క్రెడిటర్ల సమావేశాలు ఈ ఏడాది ఫిబ్రవరి 27 నుంచి మార్చి 13 మధ్య నిర్వహించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ విలీన లావాదేవీకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అనుమతి ఇచ్చింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి 'నో అబ్జెక్షన్' లేఖలు కూడా లభించాయి. ఈ సందర్భంగా ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ఆజాద్ మూఫెన్ మాట్లాడుతూ, విలీన ప్రక్రియలో తాజా పురోగతి సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. షేర్‌హోల్డర్లు, క్రెడిటర్ల అనుమతులతో పాటు ఎన్‌సీఎల్‌టీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులో విలీనాన్ని అమల్లోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు.

## రిపబ్లిక్ డే ఆసుస్ ల్యాప్‌టాప్ ఆఫర్లు




రిపబ్లిక్ డే సందర్భంలో ఆసుస్ కంపెనీ వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులు అందిస్తోంది. వివిధ శ్రేణుల ల్యాప్‌టాప్‌లు, గేమింగ్ మరియు ప్రొడక్టివిటీ కోసం రూపొందించిన పరికరాలు ప్రత్యేక ధరలలో లభిస్తున్నాయి. ఈ ఆఫర్లు జనవరి 26 వరకు ప్రసిద్ధ రిటైల్ షోరూమ్స్ మరియు ఆన్‌లైన్ వేదికల ద్వారా అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు నికర రుణం, ఇఎమ్‌ఐ, విస్తృత వారంటీ మరియు ప్రత్యేక బహుమతులు కూడా పొందవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా అధునాతన సాంకేతికతతో డిజిటల్ అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి అవకాశం ఉంది.

# విదేశీ పెట్టుబడులు యువతకే

- ఆదిశగానే విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు
- రోజ్‌గార్ మేళాలో జాబ్స్ పొందిన 61వేల మందికి ప్రధాని పిలుపు
- అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ చేసిన మోడీ
- దేశ రక్షణ, ఆరోగ్య, విద్యా, ఇంధన రంగాలను బలోపేతం చేయాలి
- ఎఫ్‌డీఐలు ఎంతగా పెరిగితే, అంతగా ఉద్యోగ అవకాశాలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మేళా ప్రారంభించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రపంచ దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య, వలస విధానాల ఒప్పందాలు కూడా దేశ యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. నూతన అవకాశాలు భారత గడ్డపైన, విదేశాల్లోనూ ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత భారత్‌లో ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే అంశానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 61వేల మందికిపైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేసే కార్యక్రమాన్ని శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

**ఎఫ్‌డీఐలు ఎంతగా పెరిగితే, అంతగా ఉద్యోగ అవకాశాలు**

యువతకు కొత్త అవకాశాలను సృష్టించే దిశగా భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పురోగమిస్తోంది. ఎంతోమందికి కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్‌పై విశ్వాస భావన పెరుగుతోంది. ఫలితంగా భారత యువతకు విదేశాల్లోనూ కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. కేవలం దశాబ్ద కాలంలో స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)ని రెట్టింపు చేసుకున్న ఏకైక దేశం భారత్ మాత్రమే. మునుపెన్నడూ లేని రీతిలో ఇప్పుడు పెద్దసంఖ్యలో ప్రపంచ దేశాలు భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెడుతున్నాయి. 2014 నాటితో పోలిస్తే, ఇప్పుడు భారత మార్కెట్‌లో రెండున్నర రెట్లు ఎక్కువ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) ఉన్నాయి. ఇవి ఎంతగా పెరిగితే, యువతకు అంతగా ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**1950లో ఈ రోజునే జనగణమన, వందేమాతరంలకు గుర్తింపు**

ఈ ఏడాది మీ అందరి జీవితాల్లోకి సంతోషాలు రావాలి. జనవరి 23నే మనం వసంత పంచమిని జరుపుకున్నాం. మీ జీవితాల్లోనూ నవ వసంతం వెల్లివిరియాలి. జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్ పేరిట జరుపుకున్నాం. జనవరి 25న జాతీయ ఓటర్ల దినాన్ని జరుపుకోబోతున్నాం. జనవరి 26న రిపబ్లిక్ డేను జరుపుకోబోతున్నాం. ఈ రోజు(జనవరి 24) కూడా ప్రత్యేకమైంది. 1950లో సరిగ్గా ఇదే రోజున జనగణమనను జాతీయ గీతంగా, వందేమాతరంను జాతీయ గేయంగా భారత రాజ్యాంగం గుర్తించింది. ఈ శుభదినం రోజునే 61 వేల మందికిపైగా జాబ్ అపాయింట్‌మెంట్ లెటర్లను అందుకున్నారు. ఈ సందర్భంగా మీ అందరికీ నా అభినందనలు అని ప్రధాని మోదీ తెలిపారు.

**ఇవి సంకల్ప పత్రీలు**

ఈసారి రోజ్‌గార్ మేళాలో అందుకున్న అపాయింట్‌మెంట్ లెటర్లను దేశ నిర్మాణం కోసం అందిన ఆహ్వానపత్రాలుగా, సంకల్ప పత్రాలుగా యువత భావించాలి. మీరంతా తోటి ఉద్యోగులతో కలిసి దేశ రక్షణ, ఆరోగ్య, విద్యా, ఇంధన రంగాలను బలోపేతం చేయాలి. దేశ రాజ్యాంగానికి కట్టుబడి బాధ్యతలను నిర్వర్తించాలి. నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా సర్కారు లక్ష్యం. ఇందుకోసమే రోజ్‌గార్ మేళాను ప్రారంభించాం. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న 40 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళాలను నిర్వహించాం. వీటి ద్వారా ఇప్పటిదాకా చాలా ప్రభుత్వ విభాగాల్లో లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**యూకే, ఈయూలతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద యువదేశంగా భారత్ ఉంది. అందుకే మేం



యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై ప్రధానంగా ఫోకస్ పెట్టాం. అందుకోసమే యూరోపియన్ దేశాలు, ఉత్తర అమెరికా దేశాలతోనూ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం.

ప్రస్తుతం భారత్ – అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల దశలో ఉంది. న్యూజిలాండ్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 2025 డిసెంబరులోనే ఖరారైంది. భారత్–యూకే, భారత్ – ఈయూల మధ్య కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ ఒప్పందాలు ఖరారైతే భారత యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి అని ప్రధాని మోదీ తెలిపారు.

**2 లక్షల స్టార్టప్‌లు : 21 లక్షల ఉద్యోగాలు**

భారత్‌లో స్టార్టప్‌లు చాలా బాగా పనిచేస్తున్నాయి. వాటివల్ల లక్షలాది యువతకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. డిజిటల్ ఇండియా మిషన్ వల్ల భారత ఆర్థిక వ్యవస్థ కొత్త రూపాన్ని సంతరించుకుంది.

ప్రస్తుతం మన దేశంలో దాదాపు 2 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయి. వీటిలో 21 లక్షల మందికిపైగా యువత పని చేస్తున్నారు. డిజిటల్ ఇండియా మిషన్ ప్రభావంతో యానిమేషన్, డిజిటల్ మీడియా విభాగాలు వేగంగా విస్తరించాయి అని ప్రధాని మోదీ చెప్పారు. కాగా, ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, పలువురు ఐపీఎస్ అధికారులు, సీఆర్పీఎఫ్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## భారత్‌పై టారిఫ్‌లు తగ్గించే యోచనలో అమెరికా!

### సుంకాలు సగానికి తగ్గే అవకాశం



న్యూఢిల్లీ : అమెరికా ప్రభుత్వం భారత్‌కు శుభవార్త చెప్పే సూచనలు కనిపిస్తున్నాయి. భారత వస్తువుల దిగుమతులపై విధిస్తున్న భారీ సుంకాలను వైట్‌హౌస్ తగ్గించే యోచనలో ఉంది. ఈ విషయాన్ని అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ పరోక్షంగా వెల్లడించారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై అమెరికా ఆంక్షలు విధించింది. అయినప్పటికీ భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసింది. దీనిపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అసహనం వ్యక్తం చేస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొంటున్నందుకు భారత్‌పై ఒత్తిడి తెచ్చేలా కఠిన నిర్ణయం తీసుకుంది. సాధారణ పన్నులతో పాటు అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీంతో ప్రస్తుతం అమెరికాకు వెళ్లే భారత వస్తువులపై ఏకంగా 50 శాతం పన్నులు అమలవుతున్నాయి. అయితే, ఇటీవల కాలంలో భారత్ రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను గణనీయంగా తగ్గించుకుంది. ఈ మార్పును అమెరికా సానుకూలంగా తీసుకుంది. రష్యా ఆయిల్ కొనొద్దన్న తమ లక్ష్యం నెరవేరినట్లేనని మంత్రి బెసెంట్ అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించడం భారీ విజయం. ఆ కారణంతో విధించిన అదనపు టారిఫ్‌లు ఇంకా అమల్లో ఉన్నాయి. ఇప్పుడు వాటిని తొలగించడానికి ఒక మార్గం దొరికిందని భావిస్తున్నాను అని వ్యాఖ్యానించారు.

# గవర్నర్ పదవిని ఆర్‌ఎన్ రవి అవమానిస్తున్నారు

- గతంలో ఆయనలా ఎవరూ లేరు
- తమిళనాడు గవర్నర్‌పై సీఎం స్టాలిక్ కీలక వ్యాఖ్యలు
- దేశభక్తి గురించి తమకు పాఠాలు నేర్పించాల్సి అవసరం లేదన్న సీఎం

చెన్నై : అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా గవర్నర్ ఆర్ఎన్ రవి తన పదవిని అవమానించారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఆయన చర్యలను విమర్శించక తప్పడం లేదని, గతంలో తమిళనాడుకు వచ్చిన గవర్నర్లు ఎవరూ రవిలా లేరని అన్నారు. దేశభక్తి తమకు గౌరవం ఉందని, ఎవరూ పాఠాలు నేర్పించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సమావేశాల ప్రారంభంలో ప్రసంగం చదవకపోవడం ద్వారా గవర్నర్ తన పదవిని అవమానిస్తున్నారు. అసెంబ్లీ సమావేశం ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా, జాతీయ గీతాన్ని ప్లే చేయాలని గవర్నర్ పట్టుబట్టారు. ప్రసంగం ముగింపులో జాతీయ గీతాన్ని ప్లే చేస్తామని చెప్పినా వినకుండా సభ మధ్యలో వెళ్లిపోయారన్నారు. గవర్నర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఆ ఒక్క కారణాన్ని చెప్పి పదే పదే అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నారు.

దేశం, జాతీయ గీతం పట్ల మాకు గౌవరం ఉంది. ఈ విషయంలో ఎవరూ పాఠాలు నేర్పించాల్సిన అవసరం లేదు. మాజీ ముఖ్యమంత్రులు సీఎన్ అన్నాదురై, ఎం కురణానిధి, ఎంజీఆర్, జయలలిత హయాంలో చూడని సంక్షోభాన్ని నేను ఎదుర్కొంటున్నా. ఇదేం నాకు కొత్త కాదు. గతంలో నేను అనేక సవాళ్లను ఎదుర్కొని వాటిని అధిగమించా అని ఎంకే స్టాలిన్ అన్నారు. మైక్ కట్ చేశారంటూ ఆర్ఎన్ రవి వాకౌట్ ఇటీవల జరిగిన తమిళనాడు తొలి శాసనసభ సమావేశాలు రాజకీయంగా వివాదాస్పదంగా మారాయి. తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి సభ నుంచి నిష్క్రమించారు. తమిళ తల్లి ప్రార్థనా గీతం పూర్తవగానే జాతీయగీతం ఆలపించకుండా ఆ గీతాన్ని, ప్రసంగ సమయంలో పలుమార్లు మైక్ కట్ చేసి తనను అవమానించారని గవర్నర్ పేర్కొన్నారు. అందుకే సభ నుంచి బయటకు వచ్చేసినట్లు వివరణ ఇచ్చారు. గవర్నర్ వాకౌట్ చేసిన వెంటనే, సభలో జరిగిన పరిణామాల వివరాలతో తమిళనాడు గవర్నర్ కార్యాలయం లోక్ భవన్ ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది.

సభలో పదేపదే గవర్నర్ ఆర్ఎన్ రవి మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు. ఆయనను మాట్లాడనివ్వలేదు. దళితులపై దాడులు, దళిత మహిళలపై లైంగిక హింసాకాండ వంటి వ్యవహారాలను గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు అని గవర్నర్ కార్యాలయం విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా ఉన్న ప్రసంగాన్ని తయారుచేసి గవర్నర్‌కు ఇచ్చిందని, అందుకే ఆయన ప్రసంగించేందుకు నిరాకరించారని స్పష్టం చేసింది. తమిళనాడుకు రూ.12 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చాయనే అంశాన్ని ప్రసంగంలో రాశారని, అది వాస్తవదూరమైన అంశమని పేర్కొంది. మరోసారి తమిళనాడు అసెంబ్లీలో జాతీయ గీతం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని లోక్‌భవన్ పేర్కొంది. ప్రాథమిక రాజ్యాంగ విధిని అసెంబ్లీ స్పీకర్ అమలు చేయలేదని తెలిపింది.

ఈ కారణాల వల్లే అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారని వెల్లడించింది. ఆ తర్వాత



దీనిపై సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం వద్దని చెబుతూ రాజ్యాంగ సవరణను కోరాల్సిన అవసరముందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసి ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాల్సి ఉంటుందని, అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదని తేల్చి చెప్పారు. ప్రసంగంలోకి గవర్నర్ అభిప్రాయాన్ని చేర్చేలా అసెంబ్లీ రూల్స్ ఏవీ లేవన్నారు. ఆర్ఎన్ రవి ఉద్దేశపూర్వకంగానే గత కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఈవిధంగా చేయడం రాష్ట్ర అసెంబ్లీని అవమానించడమే అవుతుందన్నారు. కాగా, ఆర్ఎన్ రవి శాసనసభ సమావేశాల నుంచి బయటికెళ్లడం వరసగా ఇది నాలుగోసారి. 2024, 2025 సంవత్సరాల్లోనూ సభలో ఆర్ఎన్ రవి ప్రసంగించలేదు. గతేడాది కూడా సభలో జాతీయ గీతాలాపన చేయలేదనే కారణంతోనే ఆయన వాకౌట్ చేశారు.

## యూనస్ ఒక ఫాసిస్ట్, దేశ ద్రోహి

- స్వార్థంతో దేశాన్ని రక్తమోడించాడు
- దేశప్రజలంతా ఏకం కావాలి- రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి
- బంగ్లాదేశీయులకు మాజీ ప్రధానిషేక్ హసీనా పిలుపు



న్యూఢిల్లీ : ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వ సారథి ముహమ్మద్ యూనస్పై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నిప్పులు చెరిగారు. అతనొక ఫాసిస్ట్, అవినీతిపరుడైన దేశద్రోహి, హంతకుడని విమర్శించారు. తన స్వార్థం కోసం యూనస్ దేశాన్ని రక్తమోడించాడని అన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ ఒక భయానక అగాధంలో ఉందని, సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారిన్ కరస్పాండెంట్స్ క్లబ్ ఆఫ్ సౌత్ ఆసియా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ షేక్ తన ఆడియో సందేశం ఇచ్చారు. ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న ఆమె, బంగ్లాదేశ్ దుస్థితిని వివరిస్తూ యూనస్పై విమర్శల వర్షం కురిపించారు. ప్రస్తుతం ఎక్కడ విన్నా విధ్వంసం మధ్య బతకడానికి పోరాడుతున్న ప్రజల ఆక్రందనలే వినిపిస్తున్నాయి. అవి ప్రాణాల కోసం చేస్తున్న నిస్సహాయ అభ్యర్థనలు. ఉపశమనం కోసం గుండెలు పగిలేలా వేస్తున్న కేకలు. హంతక ఫాసిస్ట్, మనీ లాండరర్, దోపిడీదారుడు, అవినీతిపరుడైన దేశద్రోహి యూనస్. అతను తన స్వార్థపూరిత పోకడలతో దేశాన్ని రక్తమోడించాడు. మన మాతృభూమి (బంగ్లాదేశ్) ఆత్మకు మచ్చ తెచ్చాడు. అని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని – షేక్ హసీనా, అన్నారు.

**కుట్ర చేసి గద్దె దించారు! :** దేశ ద్రోహి, ఫాసిస్ట్ అయిన యూనస్ తన తీవ్రవాద ముఠాతో కలిసి కుట్ర పన్ని, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన నన్ను బలవంతంగా 2024 ఆగస్టు 5న గద్దె దించారు. ఆ రోజు నుంచి దేశం ఒక క్రూరమైన, నిర్దాక్షిణ్యమైన, ఊపిరాడనీయని భయానక యుగంలోకి నెట్టవేయబడింది. ప్రజాస్వామ్యం దేశ బహిష్కరణకు గురైంది అని షేక్ హసీనా ఆవేదన వ్యక్తం చేశారు.

**మైనారిటీలపై దాడులు, వేధింపులు :** ప్రస్తుతం బంగ్లాదేశ్లో తీవ్రమైన అరాచకత్వం, అభద్రత రాజ్యమేలుతున్నాయి. మైనారిటీలు తీవ్ర వేధింపులు ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా మూక దాడులు, లూటీలు, తీవ్రవాదం వ్యాపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలు అన్నీ బలహీనపడ్డాయి. న్యాయం కరువైంది. జాతీయ ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారు. సామాన్య ప్రజల దైనందిన జీవితం భయం నీడలో కొనసాగుతోంది అని హసీనా పేర్కొన్నారు. ఈ సంక్షోభ సమయంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకోవడానికి అందరూ ఏకం క కావాల్సిన అవసరం ఉంది. ఎన్నికైన ప్రభుత్వం కాకుండా, హింసతో పాలిస్తున్న ఈ అప్రజాస్వామిక పాలనను ప్రతిఘటించాలని నేను పిలుపునిస్తున్నాను. అని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని – షేక్ హసీనా, అన్నారు.



# దేనికైనా మేం రెడీ

- ట్రంప్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన భారత్‌లోని ఇరాన్ ప్రతినిధి
- అమెరికా అధ్యక్షుడి హెచ్చరికలు తమకు కొత్తవి కాదని వెల్లడి

ఇరాన్ : ఇరాన్ను నాశనం చేస్తానని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్ హాకీం ఇలాహీ మండిపడ్డారు. ట్రంప్ వ్యాఖ్యలు కొత్తవి కాదని, అయినా దేనికైనా తాము సిద్ధంగా ఉన్నట్లు భారత్లో ఉన్న ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఓ వార్తసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యాఖ్యలు చేశారు. తనపై హత్యకు పాల్పడితే ఇరాన్ను అమెరికా నాశనం చేస్తుందని ఇటీవల ట్రంప్ వ్యాఖ్యానించారు. మేం శాంతి, భద్రత కోరుకుంటున్నాం. కానీ కొందరు ఈ పరిస్థితిని సృష్టించారు. దీని వల్ల మొత్తం పశ్చిమాసియా నాశనం అవుతోంది. అన్ని దేశాలు ప్రభావితమవుతాయి. ఇరాన్ శత్రువులు బయట నుంచి యువతను రెచ్చగొడుతున్నారు. అందుకే అంతర్జాతీయ ఇంటర్నెట్‌ను తాత్కాలికంగా నిలిపేశాం. స్థానిక ఇంటర్నెట్ మాత్రం పనిచేస్తోంది. సోషల్ మీడియాను పూర్తిగా నియంత్రించడం చాలా కష్టం. ఇరాన్‌కు అనేక శత్రువులు ఉన్నారు. 250కి పైగా ఛానళ్లు 24 గంటలూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి అని డాక్టర్ అబ్దుల్ మజీద్ తెలిపారు నిరసనకారులు ఇతర దేశాల నుంచి వచ్చారా అని ప్రశ్నకు వారు ఇరాన్ పౌరులే అని అబ్దుల్ బదులిచ్చారు. కానీ వారు హింసకు పాల్పడుతున్నారని అన్నారు. వారు విదేశాల్లో లేదా ఇరాన్లో చదువుకుంటున్నారు. సోషల్ మీడియా ద్వారా అమాయక ప్రజలకు చంపడానికి, ఆసుపత్రులు, మసీదులు, గ్రంథాలయాలను తగలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. కొంతమంది నిరసనకారులు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకున్నారు. చాలామంది తమ దుకాణాల్లో, ఆసుపత్రుల్లో, మసీదుల్లో పనిచేస్తున్న అమాయక ప్రజలు. వారిని ఈ నిరసనకారులే చంపారు. కొందరు నిరసనకారులు పోలీసులపై దాడి చేశారు. పోలీసులు వారిని ఆపే ప్రయత్నంలో మృతిచెందారు అని మజీద్ ఇలాహీ తెలిపారు.

**ఆ సంస్థలు బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలి :** ఐక్యరాజ్య సమితి అత్యవసర సమావేశంపై డాక్టర్ అబ్దుల్ మజీద్ స్పందించారు. కొన్ని అంతర్జాతీయ సంస్థలు ప్రపంచంలో తమ ప్రభావాన్ని కోల్పోయాని తెలిపారు. మరికొన్ని సంస్థలు కొన్ని దేశాల చేతుల్లోనే ఉన్నాయని చెప్పారు. అవి తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, ప్రజలు, దేశాల ప్రయోజనాల కోసం పనిచేస్తాయని తాము అశిస్తున్నామని అన్నారు. ఇరాన్ పరిస్థితులపై ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి జనవరి 23న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది.

**అణ్వాయుధాలను అభివృద్ధి చేయాలని ఇరాన్కు లేదు :** ఇక ఇరాన్ అణు కార్యక్రమంపై కూడా అబ్దుల్ మాజీద్ మాట్లాడారు. ఇరాన్ ఎప్పుడూ అణ్వాయుధాలను అభివృద్ధి చేయాలనుకోలేదని పేర్కొన్నారు. శాంతియుత అణు శక్తికే కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా సయ్యద్ అలీ ఖమేనీ జారీ చేసిన ఫత్వా ప్రకారం అణ్వాయుధాలు కలిగి ఉండటం వినియోగించడం నేరం.

అందుకే ఇరాన్ అణ్వాయుధాలను ఎప్పుడూ కోరుకోలేదు. అయితే శాంతియుత అవసరాల కోసం అణు సాంకేతికతను అభివృద్ధి చేసుకునే హక్కు ఇరాన్‌కు ఉంది. సామాజిక అభివృద్ధి, మానవతా అవసరాలు, వైద్య చికిత్సలు, శక్తి ఉత్పత్తి కోసం శాంతియుత అణు శక్తిని కలిగి ఉండాలని ఇరాన్ కోరుకుంటుంది అని అబ్దుల్ మజీద్ తెలిపారు. మరోవైపు అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంటోంది. భారీ స్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్ దిశగా కదులుతోందని ట్రంప్ వెల్లడించారు. ఏమీ జరగకుండా ఆపడమే తనకు ఇష్టమని, తాము ఇరాన్‌ను చాలా నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులను చంపడాన్ని ఇక ఆపాలని తెలిపారు. అలాగే అణ్వస్త్ర కార్యక్రమాన్ని మళ్లీ మొదలుపెట్టాలనే ఆలోచనను కూడా పక్కనపెట్టాలని ఇరాన్కు వార్నింగ్ ఇచ్చారు తమ వేలు ట్రిగ్గర్‌పైనే ఉందని ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్(ఐఆర్‌జీసీ) హెచ్చరించింది.

## జపాన్ పార్లమెంటు రద్దు

### 60 ఏళ్లలో తొలిసారి!

### తకాయిచి కీలక నిర్ణయం



టోక్యో: జపాన్ పార్లమెంటును రద్దు చేశారు ప్రధానమంత్రి సనాయె తకాయిచి. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన కేవలం మూడు నెలలకే తకాయిచి కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ప్రతినిధుల సభను రద్దు చేసి, ఫిబ్రవరి 8న ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా ప్రకటించినట్లు స్థానిక మీడియా సంస్థ పేర్కొంది. తన ఆర్థిక భద్రతా విధాన ఎజెండాకు ప్రజల మద్దతు కోరుతూ ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 465 మంది సభ్యులున్న దిగువ సభను రద్దు చేసి, ఈ నిర్ణయం తీసుకోవడం 60 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ నిర్ణయంతో జపాన్‌లో తక్కువ సమయంలోనే హోరాహోరీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. ప్రస్తుత చట్టసభ్యుల పదవీకాలం 2028 వరకు కొనసాగాల్సి ఉన్నప్పటికీ, తాను ఇంకా ప్రజల నుంచి నేరుగా మద్దతు పొందలేదని తకాయిచి పేర్కొన్నారు. అందుకే ప్రజల తీర్పును కోరేందుకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వివరించారు. గత ఏడాది అక్టోబర్‌లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తకాయిచి, అదే నెలలో తన లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్డీపీ) జపాన్ ఇన్నోవేషన్ పార్టీతో కలిసి కొత్త కూటమిని ఏర్పాటు చేశారు.

**ఆహార పదార్థాలపై ఉన్న వినియోగ పన్నుపై నజర్! :** మరోవైపు, ఈ ఎన్నికల్లో కొత్త ప్రతిపక్ష కూటమి కూడా రంగప్రవేశం చేయనుంది. జపాన్ రాజ్యాంగ ప్రజాస్వామ్య పార్టీ, కోమెయిటో పార్టీ కలిసి సెంట్రిస్ట్ రిఫార్మ్ అలయన్స్ పేరుతో కొత్త కూటమిని ఏర్పాటు చేశాయి. ముఖ్యంగా జపాన్లో పెరుగుతున్న జీవన వ్యయాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అయితే ఆహార పదార్థాలపై ఉన్న వినియోగ పన్నును తగ్గించే అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీలు హామీలు ఇస్తున్నాయి. అధికార పార్టీ పన్నును తాత్కాలికంగా నిలిపివేయాలని భావిస్తుండగా, ప్రతిపక్షం పూర్తిగా దాన్ని రద్దు చేయాలని ప్రతిపాదిస్తోంది. ఇక రాజకీయ నిధుల అంశం కూడా ఎన్నికల్లో కీలకంగా నిలవనుంది. ఇటీవల ఎల్డీపీకి సంబంధించిన నిధుల అక్రమాల వ్యవహారం, ఎన్నికల్లో తీవ్ర చర్చకు దారితీసే అవకాశం ఉంది. అలాగే విదేశీ నివాసితులు, పర్యాటకం, వలస విధానాలపై కూడా చర్చ జరగనుంది. ఎవరు కాగా, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తకాయిచి, అందరూ కష్టపడి పని చేయాలని పార్టీ సభ్యులకు సూచనలు చేశారు. వర్క్–లైఫ్ బాలెన్స్ అనే ఆలోచనను పక్కన పెట్టి తాను పనిచేస్తానని సనాయో తకాయిచి పేర్కొన్నారు.

## ఎయిరిండియాకు రూ.1,100కోట్ల బీమా సొమ్ము..!



న్యూఢిల్లీ : అహ్మదాబాద్‌లో గతేడాది చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనలో విమానయాన సంస్థ ఎయిరిండియాకు పలు బీమా కంపెనీలు, రీఇన్సూరర్ల నుంచి పరిహారం అందింది. ఎయిర్‌లైన్‌కు రూ.1,100 కోట్లకు పైగా చెల్లించినట్లు ఇన్సూరెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది.

గతేడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా ( ) డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. అది ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడింది. ఈ ఘటనలో విమానం తునాతునకలైంది. అది పూర్తిగా ధ్వంసం కావడంతో బీమా కంపెనీలు, రీఇన్సూరర్లు 125 మిలియన్ డాలర్లు (రూ.1,100 కోట్లకుపైగా) బీమా మొత్తాన్ని చెల్లించాయి. అలాగే ప్రమాదంలో మరణించిన మృతుల బంధువులకు 25 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించే ప్రక్రియ మొదలైనట్లు ఆ సంస్థలు పేర్కొన్నాయి. అయితే ఆ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని, ఆ మొత్తం పెరిగే అవకాశం ఉందని వెల్లడించాయి. కాగా.. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకే ఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. విమానం హాస్టల్‌పై పడటంతో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. వీరి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేలా టాటా గ్రూప్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం కోసం ఆ ట్రస్ట్ నిధులను వినియోగిస్తున్నారు.

# అమెరికాకు విమానాలు రద్దు..

- ఎయిర్ ఇండియా ప్రకటన..
- ప్రయాణాలపై వాతావరణం తీవ్ర ప్రభావం
- ప్రయాణికులు మరియు సిబ్బంది భద్రత కోసమే ఈ నిర్ణయం




న్యూఢిల్లీ : యూఎస్‌కు విమానాల రద్దుపై ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది.. అమెరికాలో సంభవించే.. చారిత్రాత్మకంగా నమోదయ్యే అవకాశం ఉన్న శీతాకాల తుఫాను నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఈ ప్రకటన చేసింది. జనవరి 25 మరియు 26 తేదీల్లో.. రెండు రోజుల పాటు.. న్యూయార్క్, న్యూజెర్సీలోని విమానాశ్రయాలకు వెళ్లే మరియు అక్కడి నుంచి వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ప్రయాణికులు మరియు సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది.

అయితే, అమెరికా తూర్పు తీర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం నుంచి సోమవారం వరకు భారీ హిమపాతం, గడ్డకట్టే వర్షం, తీవ్రమైన చలి పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా న్యూయార్క్, న్యూజెర్సీ సహా పరిసర ప్రాంతాలు ఈ తుఫాను ప్రభావానికి లోనవుతాయని పేర్కొంది. ఈ వాతావరణ పరిస్థితుల కారణంగా విమాన కార్యకలాపాలు తీవ్రంగా అంతరాయం పొందే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ విడుదల చేసింది. "ప్రయాణికులు మరియు సిబ్బంది భద్రత, సౌకర్యం, శ్రేయస్సు దృష్ట్యా యూఎస్ కు సంబంధించి జనవరి 25, 26 తేదీల్లో అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం" అని ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. ప్రయాణికులు తమ ఫ్లైట్ స్టేటస్‌ను ఎయిర్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ లేదా కస్టమర్ సపోర్ట్ ద్వారా తెలుసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా, అమెరికా అంతటా శీతాకాల తుఫాను ముప్పు పెరుగుతోంది. సెంట్రల్ ప్లెయిన్స్ నుంచి ఈశాన్య ప్రాంతాల వరకు లక్షలాది మంది ప్రజలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారీ మంచు వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా రహదారులు మూసివేత, విద్యుత్ అంతరాయాలు, ప్రయాణ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

ఈ పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పరిస్థితిని సమీపంగా పర్యవేక్షిస్తున్నామని, అత్యవసర సేవల కోసం ఫెమా ను పూర్తి అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. స్థానిక సంస్థలు తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. వాతావరణ నిపుణులు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని, అధికారిక వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచిస్తున్నారు. ఎయిర్ ఇండియాతో పాటు పలు అంతర్జాతీయ విమానయాన సంస్థలు కూడా అమెరికాలో ప్రభావిత ప్రాంతాలకు తమ విమాన సేవలను పరిమితం చేశాయి లేదా రద్దు చేశాయి.

## గోల్డెన్ డోమ్‌ను వ్యతిరేకిస్తారా?

### కెనడాపై ట్రంప్ విమర్శలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశం కెనడాపై మరోసారి విరుచుకుపడ్డారు. గ్రీన్‌లాండ్ ప్రాంతంలో అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ వ్యవస్థను కెనడా వ్యతిరేకించడంపై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీరును తప్పుబడుతూ, చైనాపై అతివిశ్వాసం ఆ దేశాన్ని ముంచేస్తుందని హెచ్చరించారు. అమెరికాను పక్కన పెట్టి చైనాతో వ్యాపారం చేస్తే, ఏడాదిలోపే ఆ దేశం కెనడాను మింగేస్తుందన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో వేదికగా స్పందించారు. గ్రీన్‌లాండ్ పైన గోల్డెన్ డోమ్ నిర్మించడాన్ని కెనడా వ్యతిరేకిస్తోంది. నిజానికి ఆ గోల్డెన్ డోమ్ కెనడాకు కూడా రక్షణ ఇస్తుంది. దానికి బదులుగా, వారు చైనాతో వ్యాపారం చేయడానికి మొగ్గు చూపారు. ఆ చైనా మొదటి ఏడాదిలోనే వారిని మింగేస్తుంది అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.




# పురపాలక ఎన్నికల్లో 'తెలంగాణ జాగృతి' పోటీ

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బీఫారంతో పోటీ
- సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగేఅవకాశం
- తుది చర్చలలో కవితతో ముఖ్యనేతలు
- రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం



హైదరాబాద్ : రాష్ట్రంలో త్వరలో జరగబోయే పురపాలక సంఘ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. మరోవైపు ఆ పార్టీ ముఖ్య నేతలు రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం పెంచారు. పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి మూడు నెలల సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. దీంతో మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన సింహం గుర్తుతో పోటీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ఏఐఎఫ్‌బీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి గుర్తు కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బీఫారంతో పోటీ చేయనున్నట్లుగా సమాచారం.

పురపాలక ఎన్నికలపై రాజకీయ పార్టీల గురి : పురపాలక ఎన్నికల నోటిఫికేషన్? 27న ప్రకటన ఇచ్చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఈ తరుణంలో మున్సిపాలిటీల్లో విజయం సాధించాలని పలు పార్టీలు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో పలు పురపాలికల పరిధిలో రాజకీయ సమీకరణలు జోరందుకున్నాయి. ఛైర్మన్ పీఠమే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల కోసం వేగంగా పావులు కదుపుతున్నాయి.

పురపాలక ఎన్నికలకు ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. తుది ఓటరు జాబితాలు, వార్డుల వారీగా రిజర్వేషన్లు ప్రకటించడంతో పలుచోట్ల ఎన్నికల హడావిడి మొదలైంది. త్వరలోనే షెడ్యూల్? వెలువడే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీలు పలు వ్యూహాలు రచిస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఎలాగైనా గెలుపించుకోవాలని ప్రణాళికలు వేసుకుంటున్నాయి. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన విధంగానే పురపాలక పోరులో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. ఆ దిశగా తమ పార్టీ శ్రేణులను కదం తొక్కిస్తోంది.

ఊపందుకున్న ప్రధాన రాజకీయ పార్టీల సంప్రదింపులు : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న ఆశావహులతో పలు ప్రధాన రాజకీయ పార్టీలు సంప్రదింపులు చేస్తున్నాయి. ప్రధానంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్? పార్టీ రిజర్వేషన్? ఆధారంగా పలుచోట్ల ఆశావహుల జాబితాతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా సమాచారం. గెలుపు గుర్రాల వేటలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. తాజాగా పురవార్డుల రిజర్వేషన్లు ప్రకటించడంతో ఆశావహులు అప్పటి వరకు వేసుకున్న వ్యూహాలను మార్చి, విజయం సాధించడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వారు గెలవగలిగే, సమీప వార్డులపై దృష్టి సారిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు అధికంగా ఉండటంతో వారి భార్యలను పోటీలో దించేందుకు మంతనాలు, సన్నాహాలు చేస్తున్నట్లుగా సమాచారం. వార్డుల్లో విజయం సాధించేందుకు స్థానిక కుల పెద్దలు, క్రియాశీల వ్యక్తులతో చర్చిస్తూ అభిప్రాయాల సమీకరణ జరుగుతోంది.

ఈ నెల 27న షెడ్యూల్ విడుదల : రాష్ట్రంలోని ఏడు నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఎస్ఈసీ రంగం సిద్ధం చేస్తోంది. ఈ నెల 27 తేదీన సాయంత్రం షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఆ రోజున ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్? రాణికుముదిని సమావేశాన్ని నిర్వహిస్తారు. ఎన్నికల తుది ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన అనంతరం పురపాలక ఎన్నికల షెడ్యూలును విడుదల చేసే అవకాశం ఉంది.

ఫిబ్రవరి 15లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఈసీకి సూచించిన విషయం తెలిసిందే. షెడ్యూల్ మేరకు ఎన్నికల నోటిఫికేషన్? వెలువడిన 15 రోజుల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత రెండు రోజులకు రిజల్ట్స్ వెల్లడించనున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లాల వారీగా కలెక్టర్లతో దూరదృశ్య సమావేశం(వీడియో కాన్ఫరెన్స్) నిర్వహిస్తున్న ఎన్నికల సంఘం, చివరగా శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి, మెదక్? జిల్లాల పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశమై ఏర్పాట్లకు సంబంధించి దిశానిర్దేశం చేసింది. శనివారం సాధారణ ఎన్నికల అబ్జర్వర్స్, సాయంత్రం ఎన్నికల వ్యయ పరిశీలకులతో ఎస్ఈసీ సమావేశం కానుంది.

# కంటోన్మెంట్ జీహెచ్ఎంసీలో విలీనం

- ఎమ్మెల్యే గణేష్ దీక్షకు మద్దతు
- మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ చేస్తున్న దీక్షకు మద్దతు తెలుపుతున్నట్లు హైదరాబాద్? ఇంచార్జ్? మంత్రి పొన్నం ప్రభాకర్?ఖ ప్రకటించారు. కంటోన్మెంట్ విలీనం కి సంబంధించి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ,రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు లేఖలు రాస్తూ వెంటనే విలీనం కి సంబంధించిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్న. అభివృద్ధి సమానంగా జరగాలని కంటోన్మెంట్ పేరుతో జరుగుతున్న వివక్ష పై చేస్తున్న దీక్షకు మద్దతు తెలుపుతున్న.. కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం త్వరగా తీసుకోవాలని కంటోన్మెంట్ ప్రజల సమస్యలు తీర్చేలా విలీనం త్వరగా జరపాలని తెలంగాణ ప్రభుత్వం పక్షాన కోరుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్? తెలిపారు.

# నేడు మహిళల ర్యాలీ, బహిరంగ సభ

- భారీగా తరలి రావాలని పిలుపు
- సభ వేదికను పరిశీలిస్తున్న డి.ఎస్.ఎం.ఎం నేత బీవీ రాఘవులు
- బహిరంగ సభకు హాజరుకానున్న మాజీ ఎంపీ బృందాకారత్, మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః 14వ ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా నేడు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో గల ఆర్టీసీ గ్రౌండ్లో జరిగే మహిళ బహిరంగ సభ వేదికను ఏర్పాట్లను పరిశీలించిన దళిత సోషన్ ముక్తిమంచ్ ( డి ఎస్ ఎం ఎం) జాతీయ నేత బివి రాఘవులు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ తోపాటు తో పాటు మహాసభల పబ్లిసిటీ కమిటీ కన్వీనర్ అబ్బాస్ , నాయకులు భూపాల్, బి ప్రసాద్ అద్వయ్య , పైళ్ళ ఆశయ్య, వంగూరు రాములు, శోభన్ మూడ్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి ,సుందర్ లతో కలిసి ఆయన పరిశీలించారు. రేపు సుందరయ్య పార్క్ నుండి ప్రారంభమై వేలాది మందితో కూడిన మహిళ ర్యాలీ నారాయణగూడ ఫ్లై ఓవర్ మీదుగా చిక్కడపల్లి నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్డు నందుగల ఆర్టీసీ గ్రౌండ్ వరకు జరుగుతుంది.

ఆర్టీసీ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో ప్రధాన వక్తలుగా మాజీ రాజ్యసభ సభ్యులు బృందాకరత్ , మాజీ రాజ్యసభ సభ్యులు సుభాషిణి ఆలీలతో పాటు మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , ఐద్వా అఖిలభారత అధ్యక్షురాలు పీకే శ్రీమతి , జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, కోశాధికారి ఎస్ పుణ్యవతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు.

# బీసీల హక్కులు కొల్లగొడుతున్న ప్రభుత్వాలు

- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- నేడు కర్నూల్‌లో బీసీ ఉద్యోగుల మహాసభ
- వేలాదిగా తరలి రానున్న దక్షిణ భారత బ్యాంక్ ఉద్యోగులు
- బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర – రాష్ట్ర బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలనీ డిమాండ్ చేస్తూ నేడు 25న కర్నూలులో దక్షిణ భారత బ్యాంక్ ఉద్యోగుల మహాసభ జరుగుతుంది. ఈ సభకు తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర నుంచి ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సభకు బ్యాంక్ ఉద్యోగుల హాజరు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్?.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోదాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్దమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని బలమైన సిఫార్సులున్నాయి. అయినప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బి.సి ల పై వివక్ష, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి/ ఎస్టీ/ వికలాంగులు/ఎన్?సిసి/ మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు? రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి. లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారం లో ఈ వర్గాల సామజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం–పర్థం లేని క్రిమిలేయర్ బి.సి. లకే ఎందుకు కల్పించడం అర్థం లేదా? ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా? ప్రభుత్వాలు ఇంత చిన్న విషయం లో కూడా బి.సి లకు అన్యాయం చేశారని విమర్శించారు. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కృష్ణయ్య డిమాండ్? చేశారు.

# కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడం గర్వకారణం

- రెండేళ్లు బీహార్ సీఎంగా చేసి ప్రజలకు ఎనలేని సేవలందించారు
- ఫోన్ ట్యాపింగ్ రాజ్యాంగ ఉల్లంఘన ఐనప్పటికీ దర్యాప్తు నత్తనడకగా నడుస్తోంది
- కాంగ్రెస్ బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కర్పూరి టాకురుకు భారతరత్న ఇవ్వడం గర్వకారణమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జననాయక్ భారతరత్న కర్పూరి ఠాకూర్ 102వ జయంతి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ రాంచందర్ రావు మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ బీహార్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, పేద పిల్లల అభివృద్ధి కోసం సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపించిన మహానాయకులని తెలిపారు. ఉచిత విద్య, రిజర్వేషన్లు, రైతు సంక్షేమం వంటి అనేక సంస్కరణలను దశాబ్దాల క్రితమే అమలు చేసిన గొప్ప దూరదృష్టి నాయకుడు కర్పూరి ఠాకూర్ అని అన్నారు. పార్టీలకు అతీతంగా దేశానికి సేవ చేసిన మహానుభావులను గౌరవించాలనే స్పష్టమైన విధానంతో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కర్పూరి ఠాకూర్ కు భారతరత్న పురస్కారం అందించడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణలో జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పందిస్తూ ఇది రాజ్యాంగ ఉల్లంఘన అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే విచారణను ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పరస్పర సహకారంతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల నష్టపోయిన ప్రజలకు న్యాయం చేయాలంటే విచారణను వేగవంతం చేసి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే ఈ వ్యవహారం నడుస్తోందని, దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు.

# నర్సరీ మేళాలను సద్వినియోగం చేసుకోండి

- ఎన్టీఆర్ మార్గ్ ఐమాక్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన
- అరుదైన, ఎక్సాటిక్, ఇంపోర్టెడ్, దేశీయ, విదేశీ పూల మొక్కలు
- ఫ్రూట్ ప్లాంట్స్ (స్ట్రాబెర్రీ వంటివి సహా), మెడిసినల్ ప్లాంట్స్
- బోన్సాయ్, క్రీపర్స్, ఆడేనియం, బల్బ్ రకాలు, సీడ్స్, విత్తనాలు
- ప్రారంభించిన మంత్రి తుమ్మల, పోటెత్తిన సందర్శకులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంక్రీట్ జంగిలంగా మారుతున్న నగర జీవనంలో పచ్చదనం, ప్రకృతి సౌందర్యానికి ఆకాంక్షపడుతున్నవారికి గుడ్?న్యూస్. హైదరాబాద్?లోని ఐమాక్స్ సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 19వ గ్రాండ్ నర్సరీ మేళా సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఈ మేళా ప్రత్యేక ఆకర్షణగా అగ్రి, హార్టీకల్చర్ షో నిర్వహిస్తున్నారు. నగరంలో గ్రీనరీ అవసరం పెరిగిన నేపథ్యంలో జరుగుతున్న ఈ ప్రదర్శనకు మంచి స్పందన లభిస్తోంది. సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ రకాల మొక్కలు, పూల మొక్కలు, గార్డెనింగ్ సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నర్సరీ ఉత్పత్తులతో ఈ మేళా కొలువుదీరింది. ఈ మేళాలో లిలి120 స్టాల్స్‌లిలి ఏర్పాటు చేశారు. కోల్?కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, ఆంధ్రప్రదేశ్, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన అరుదైన, ఎక్సాటిక్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మెడిసినల్ ప్లాంట్స్, కిచెన్ గార్డెన్ మొక్కలు, అవుట్?డోర్ ప్లాంట్స్, బల్బ్ రకాలు, సీడ్స్, ఇండోర్ ప్లాంట్స్, ఆడేనియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవరింగ్ ప్లాంట్స్, ఫ్రూట్ ప్లాంట్స్, ఇంపోర్టెడ్ వెరైటీలు వంటివి ప్రదర్శిస్తున్నారు. భారతదేశంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల పూల మొక్కలు ఇక్కడ చూడవచ్చు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్ వంటి ఆధునిక, సరికొత్త గార్డెనింగ్ పద్ధతులను ప్రదర్శిస్తున్నారు. బోన్సాయ్ గార్డెన్?కు సంబంధించిన అలంకరణ సామగ్రి, డెకరేషన్ మెటీరియల్ కూడా ఆకట్టుకుంటున్నాయి.

రైతులకు, పట్టణ ప్రాంత గార్డెనర్లకు పాట్స్, పాటింగ్ మెటీరియల్, ఇతర అవసరాలకు వన్ స్టాప్ సొల్యూషన్?గా ఈ మేళా ఉపయోగపడుతోంది. ఉత్తర భారత రాష్ట్రాలైన హర్యానా, వెస్ట్ బెంగాల్ నుంచి, దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి నర్సరీ యజమానులు, సప్లయర్లు పాల్గొంటున్నారు. మేళా ఇన్?చార్జ్ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజలతో పాటు తెలంగాణ వాసులు ఈ ప్రదర్శనను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేళా లిలిజనవరి 26 వరకులిలి మరో మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. ప్రకృతి ప్రేమికులు, గార్డెనింగ్ ఔత్సాహికులు ఈ అవకాశాన్ని మిస్ చేసుకోకూడదు.

# నైనీ టెండర్ రద్దు చేశారంటే.. స్కాం జరిగినట్టే కదా?

- భట్టి గారూ.. మసిబూసి మారేడు కాయ చేయకండి
- సోలార్ స్కాంపై మీ మౌనం ఎందుకు?
- రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతా
- మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సింగరేణి బొగ్గు, సోలార్ టెండర్ల వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన ప్రెస్ మీట్?పై మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, భట్టి విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని హరీష్ రావు అన్నారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

భట్టి గారూ.. : బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా.. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు? నిన్న నేను బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా నేటి ప్రెస్ మీట్ లో మాట్లాడలేదు? నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు, జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు?

ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు. సైట్ విజిట్ అమలయ్యింది, నైనీ రద్దు జరిగింది అంటే.. స్కాం జరిగినట్లే కదా?

భట్టి గారూ.. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్ధం అని హరీష్? రావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్‌లు సింగరేణిని దోచుకుంటున్నాయి

- కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమే
- సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దు
- సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని, కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారన్నారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి భట్టి చెబుతున్నారన్నారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలన్నారు. 2014 నుండి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే గుజరాత్ ను ఎందుకు లాగుతున్నారన్నారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే... ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందన్నారు. కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనన్నారు. సింగరేణిలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని ఇన్నాళ్లు నడిపించారు. రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుందన్నారు. సింగరేణిని అప్పుల పాల్జేసిందన్నారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు.... అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైందన్నారు.

సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే అని అన్నారు. మా భాగోతం మీరు బయటపెడితే... మీ భాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారన్నారు.

మరో వారం రోజుల తరువాత సింగరేణి భాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు.... విచారణకు పిలిచామని సజ్జనార్ చెబుతున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా? కేటీఆర్, హరీష్ సహా అందరినీ సాక్షిగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు?

ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి? సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లేనన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలన్నారు. లేకపోతే రికార్డులన్నీ తారుమారు చేసే ప్రమాదముంది, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలన్నారు.

# వీక్లీ స్పెషల్ రైళ్ల సేవలు కొనసాగింపు



హైదరాబాద్: ప్రయాణికుల కు దక్షిణ మధ్య రైల్వే కీలక అప్ డేట్ ఇచ్చింది. వీక్లీ స్పెషల్ రైళ్ల సేవలను మరికొన్ని రోజులు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. కాచిగూడ–మధురై, హైదరాబాద్–కొల్లం, హైదరాబాద్–కన్యాకుమారి, నరసాపూర్–తిరువణ్ణామలై మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి 2026 వరకు నడుపుతున్నట్లు స్పష్టం చేసింది. ప్రయాణికుల అవసరాల దృష్టా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ సేవలను పొడిగించడం వల్ల వెయిటింగ్ లిస్ట్ సమస్య కొంత తగ్గుతుందని భావించింది.

**ఇంకా కొనగుతున్న రద్దీ**

సంక్రాంతి ముగిసినప్పటికీ ప్రయాణికుల రద్దీ కొనసాగుతూనే ఉంది. ఇంకా స్వగ్రామాల నుంచి నగరాలకు ప్రయాణికులు తిరిగి వస్తున్నారు. ఉద్యోగాలు, చదువుల కోసం దూరప్రాంతాలకు వెళ్లే వారు సైతం ఎక్కువగా ఉంటున్నారు. దీంతో రైళ్లలో తీవ్ర రద్దీ నెలకొంది. మరోవైపు టిక్కెట్లు సైతం దొరకని పరిస్థితి ఉంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వీక్లీ స్పెషల్ రైళ్ల సేవల పొడిగిస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.


**తెలంగాణ ప్రభుత్వము**

**రెవెన్యూ (భూసేకరణ) విభాగము**

**ఫారం - VI**

**ప్రాథమిక నోటిఫికేషన్**

**జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము, మంచిర్యాల**

(భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013)

(కేంద్ర చట్టం - 30/2013) యొక్క సెక్షన్ 11 (1) అనుసరించి

గెజిట్ నెం. /2026 తేదీ: 21-01-2026

జిల్లా కలెక్టరు గారి కార్యాలయము

ఫైల్ నెం. సి20214/65/2021 తేదీ: 21-01-2026

రాజసస్వ రాజస్వ మండలాధికారి గారి

కార్యాలయము ఫైల్ నెం. ఎ/1356/2021 తేదీ: 21-01-2026

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, మంచిర్యాల గారి ఆదేశానుసారం, ఈ దిగువ నిర్దిష్ట పరిచిన మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల మండలము మంచిర్యాల గ్రామములో విస్తీర్ణం ఎకరాలు 0-15 గుంటలు (1815 చ.గ) ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా బెల్లంపల్లి చౌరస్తా వద్ద 80 ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డు ఏర్పాటు జంక్షన్ అభివృద్ధి లో భాగంగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున భూసేకరణ, పునరుపాధి, పునఃరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద మంచిర్యాల గ్రామము, మంచిర్యాల మండలము మంచిర్యాల జిల్లాలోని విస్తీర్ణం ఎకరాలు 0-15 గుంటలు (1815 చ.గ) భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీ చేయనైనది.

గ్రామము: మంచిర్యాల షెడ్యూల్ మండలం: మంచిర్యాల జిల్లా: మంచిర్యాల

| క్రమ | సర్వే నెం. | విస్తీర్ణం ఎ. గుం. | ప్రభుత్వం/ పట్టా/ఇ | పట్టాదారు పేరు /తండ్రి/భర్త పేరు | అనుభవదారు పేరు /తండ్రి/భర్త పేరు | చెట్లు/కట్టడాలు మరియు ఇతరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 208 | 133.33 | పట్టా | మంతెన పాపయ్య తండ్రి బుచ్చయ్య | మంతెన పాపయ్య తండ్రి బుచ్చయ్య | లేవు |
| 2 | 208 | 133.33 | పట్టా | ---- | మంతెన పాపయ్య తండ్రి బుచ్చయ్య | లేవు |
| 3 | 208 | 338.34 | పట్టా | మేకల ప్రేమ లీలా భర్త రామ్ మోహన్ | 1.మేక విజయ మోహన్ రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు. 2.మేక గౌతం రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు. | లేవు |
| | 209 | 195.00 | పట్టా | మేకల ప్రేమ లీలా భర్త రామ్ మోహన్ | 1.మేక విజయ మోహన్ రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు.2.మేక గౌతం రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు. | లేవు |
| 4 | 209 | 481.66 | పట్టా | మేకల మేక రామ్ మోహన్ తండ్రి ఎల్లారెడ్డి | 1.మేక విజయ మోహన్ రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు.2.మేక గౌతం రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు. | లేవు |
| 5 | 209 | 533.34 | పట్టా | మేకల మేక రామ్ మోహన్ తండ్రి ఎల్లారెడ్డి | 1.మేక విజయ మోహన్ రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు.2.మేక గౌతం రెడ్డి తండ్రి లేట్ రామ్ మోహన్ రావు. | లేవు |
| మొత్తం: | 1815చ.గ | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునఃరుపాధి, పునఃరావాస కల్పనకు పాదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013) మరియు సవరించబడిన భూసేకరణ పునఃరుపాధి, పునరావాస కల్పనకు పాదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ చట్టం) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్తం మరియు సరియైన నష్టపరిహారం చేలించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల/ రాజస్వమండల అధికారి, మంచిర్యాల వారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, మంచిర్యాల మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వమండల అధికారి మంచిర్యాల గార్లు ఎంత భూమిని స్వాధీనం చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోకి ప్రవేశించి, సర్వే జరిపి దుకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భుస్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసమైన ఇతర చర్యలుచేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ కు ప్రతిపాదించిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు అనగా అమ్మకాలు, కొనుగోలు / తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో భూసెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో యజమానులకు ఏదైనా అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలోపు జిల్లా కలెక్టర్, మంచిర్యాల మరియు భూసేకరణ అధికారి/రాజస్వమండల అధికారి మంచిర్యాల ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/ భూసేకరణ అధికారి, మరియు రాజస్వ మండలాధికారి, మంచిర్యాల

సం/ జిల్లా కలెక్టర్, మంచిర్యాల

DIPR.Ro.No.1071/LA-PP/ADVT/PUB/2025-26







# ఆరోగ్య ప్రదాత

# ఆదిత్యుడు

## రథసప్తమి పర్వదినం సూర్యుని జన్మదినం

## సకల ప్రాణులకూ ఆరోగ్యాన్ని ఇచ్చే దైవం

**సూర్యుడు ఆరోగ్య ప్రదాత. రథసప్తమి పర్వదినం సందర్భంగా స్నానం ఎలా చేస్తే ఏడు జన్మల పాపాలు, ఏడు జన్మల దరిద్రాలు తొలగిపోతాయని నమ్మకం . సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ ప్రయాణాన్ని మొదలు పెడతాడు. ఏటా ఈ రథసప్తమి వేడుకలను దేశ ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. సూర్యభగవానుడికి విశేష పూజలు నిర్వహిస్తారు.రథసప్తమి నాడు సూర్యోదయ వేళలో పవిత్ర స్నానమాచరించి, సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వడం వల్ల శరీరానికి నూతన ఉత్తేజం కలుగుతుంది. "ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అన్నట్లుగా, సూర్య రశ్మి శరీరానికి తగలడం వల్ల చర్మ వ్యాధులు నయమవడమే కాకుండా జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. అర్ఘ్యం ఇచ్చే సమయంలో నీటి ధార గుండా సూర్య కిరణాలు ప్రసరించినప్పుడు, అవి ఏడు రంగులుగా విడిపోయి శరీరంలోని వివిధ చక్రాలపై ప్రభావం చూపుతాయి. ఈ సందర్భంగా రథసప్తమి ప్రాముఖ్యత గురించి ఇప్పుడు తెలుసుకుందాం..**

మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే సప్తమి తిథిని రథసప్తమి అనే పేరుతో పిలుస్తారు. ఇది సూర్యుడికి చాలా ఇష్టమైన రోజు. రథ సప్తమి రోజు తెల్లవారుజామున ఆకాశంలో గ్రహాలు, నక్షత్రాలు అన్నీ కూడా ఒక రథం ఆకారంలో ఉంటాయి. అందుకే దీన్ని రథసప్తమి అంటారు. రథసప్తమి నుంచి సూర్యుడి రథం దిక్కును మార్చుకుంటుంది. ఉత్తరం దిక్కు వైపు తిరిగి ప్రయాణం చేస్తుంటుంది. అంటే సూర్యుడి గమనంలో కొంత మార్పు జరిగే రోజు. రథసప్తమి నుంచి ఎండలు బాగా పెరుగుతాయన్నది ఇందులోని అంతరార్థం. ఈ జనవరి 25న ఆదివారంతో కలిసి రథసప్తమి వచ్చింది. రథసప్తమి సూర్యుడికి ఇష్టమైన ఆదివారం నాడు వచ్చింది ఈ సంవత్సరం రథసప్తమికి ఇంకా ప్రాధాన్యత ఉంది.

సకల ప్రాణులకూ ఆరోగ్యాన్నిచ్చే దైవం ఆదిత్యుడు. మయూరుడనే సంస్కృత కవి కుష్ఠురోగ పీడితుడై సూర్యుడిని ఆరాధించి, సూర్య శతకాన్ని రచించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాడని కథనం. రామ, రావణ యుద్ధ సమయంలో అగస్త్యుడు రఘురాముడికి ఆదిత్య హృదయం ఉపదేశించాడు. ఆదిత్యుణ్ని ఆరాధించిన తర్వాత శ్రీరాముడు సర్వ శక్తి సమన్వితుడై రావణాసురుణ్ని సంహరించాడు. ఆరోగ్యవృద్ధికి, ఐశ్వర్య ప్రాప్తికి ఆదిత్య హృదయ స్తోత్రం పఠించాలని పెద్దలు సూచించారు. సూర్యోపాసనతో సత్రాజిత్తు రోజుకు ఏడు బారువుల బంగారాన్నిచ్చే శమంతకమణి పొందాడని పురాణ కథనం.



### రథసప్తమి రోజున స్నానం ఎలా చేయాలంటే..?

రథసప్తమి అంటేనే స్నానానికి ప్రాధాన్యత ఉన్న రోజు. రథసప్తమి రోజున చేసే ప్రత్యేకమైన స్నానం ఏడు జన్మల పాపాలు, ఏడు జన్మల దరిద్రాలు అన్నీ పోగొడుతుందని ప్రామాణిక గ్రంథాలు తెలియజేస్తున్నాయి. రథసప్తమి రోజున అందరూ కూడా తలంటు స్నానం చేయాలి. ఏడు జిల్లేడు ఆకులు, ఏడు రేగి పండ్లు శిరస్సు మీద ఉంచుకుని తలంటు స్నానం చేయాలి. కొంత మంది ఏడు చిక్కుడు ఆకులు, ఏడు రావి చెట్టు ఆకులు తల మీద ఉంచుకుని స్నానం చేస్తారు. అలా చేసినా మంచిదే. కానీ, ప్రధానంగా జిల్లేడు ఆకులు, రేగి పండ్లు శిరస్సు మీద ఉంచుకుని రథసప్తమి రోజున తల స్నానం చేయాలి.

**జననీ త్వం హి లోకానం సప్తమీ సప్తసప్తికే,**
**సప్తవ్యాహృతికే దేవి ! సమస్తే సూర్యమాతృకే**

(సప్తాశ్యములు గల ఓ సప్తమీ ! నీవు సకల భూతములకును, లోకములకును జననివి. సూర్యునికి తల్లినైన నీకు నమస్కారము. అని ఈ మంత్రమునకు అర్థం.)

కాని ఇప్పుడు కాలం మారింది దానికి అనుగుణంగా మనం కూడా మారాల్సివచ్చింది. పొయ్యలు పోయి గ్యాస్ స్టవ్ లు వచ్చాయి కాబట్టి వాటినే ముందుగా శుభ్రం చేసుకుని పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టి ఆవుపాలు పొంగించి దానితో ప్రసాదం చేసి సూర్యునికి నైవేద్యం పెట్టవచ్చు. రథసప్తమి నాడు దేముడికి ఎరుపు రంగు పువ్వులతో పూజ చేస్తే మంచిదట. చిమ్మిలి దానం ఇస్తే సకలశుభాలు చేకూరుతాయని కొందరి నమ్మకం.

### తల మీద ఏడు ఆకులు, ఏడు పండ్లు ఎందుకు ఉంచుకోవాలి..?

ఏడు ఆకులు, ఏడు పండ్లు తల మీద ఎందుకు ఉంచుకోవాలంటే.. ఏడు రకాలైన పాపాలను పోగొట్టే శక్తి రథసప్తమి స్నానానికి ఉంటుంది. ఆ ఏడు రకాలైన పాపాలు ఏంటంటే.. ఈ జన్మలో చేసిన పాపాలు, జన్మ జన్మాంతరాల్లో చేసిన పాపాలు, తెలిసి చేసిన పాపాలు, తెలియక చేసిన పాపాలు, మనసుతో చేసిన పాపాలు, మాటతో చేసిన పాపాలు, శరీరంతో చేసిన పాపాలు. 7 రకాలైన పాపాలు, వాటి వల్ల వచ్చే దరిద్రాలు అన్నీ పోగొట్టేందుకు ఏడు జిల్లేడు ఆకులు, ఏడు రేగి పండ్లు ఉంచుకుని తల స్నానం చేయాలి. జిల్లేడు ఆకులు, రేగిపండ్లు సూర్యుడికి ఇష్టమైనవి కాబట్టి అలా చేయాలి.

ఈ సప్తమినాడు ఆవు నెయ్యితో దీపారాధన చెయ్యటం శ్రేయ–స్కరమట. మన పెద్దవాళ్ళు రథసప్తమి రోజు ఆరుబయట(సూర్యకిరణాలు పడే చోట) తూర్పు దిక్కున తులసికోట పక్కగా ఆవు పేడతో అలికి,దానిపై వరిపిండితో పద్మం వేసి,పొయ్యి పెట్టి ఆవుపేడతో చేసిన పిడకలు అంటించి, ఆవుపాలు పొంగించి,ఆ పాలల్లో కొత్తబియ్యం,బెల్లం,నెయ్యి,ఏలకు లు వేసి పరమాన్నం తయారు చేస్తారు. తులసికోట ఎదురుగా ఏడూ చిక్కుడుకాయలతో రథం చేసి చిక్కుడుఆకులపై పరమాన్నం ఉంచి దేముడికి నైవేద్యంగా పెట్టేవారు.

### సూర్యుడికి అర్ఘ్యం సమర్పించే సరైన విధానం:

సమయం: సూర్యోదయ సమయంలో (బ్రాహ్మీ ముహూర్తాన స్నానం ముగించిన తర్వాత) అర్ఘ్యం ఇవ్వడం అత్యంత ఫలప్రదం. సూర్యుడు ఎర్రటి రంగులో ఉన్నప్పుడు అర్ఘ్యం సమర్పిస్తే కంటి చూపు మెరుగుపడుతుంది.

పాత్ర: అర్ఘ్యం ఇవ్వడానికి రాగి పాత్రను ఉపయోగించడం శ్రేష్ఠం. రాగికి సూర్య కిరణాలను గ్రహించే శక్తి ఎక్కువగా ఉంటుంది.

పద్ధతి: రెండు చేతులతో పాత్రను పట్టుకుని, మీ నుదుటి భాగానికి సమానంగా (కనుబొమ్మల మధ్య భాగం ఎత్తులో) ఉంచి, నీటిని నెమ్మదిగా కిందకు వదలాలి.

దృష్టి: పాత్ర నుండి పడుతున్న నీటి ధార గుండా సూర్యుడిని చూడాలి. ఇలా చేయడం వల్ల సూర్య కిరణాలు విశ్లేషించబడి మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి.

మంత్రం: అర్ఘ్యం వదిలేటప్పుడు "ఓం సూర్యాయ నమః", "ఓం ఆదిత్యాయ నమః" లేదా "ఓం ఘృణిః సూర్య ఆదిత్యః" అనే మంత్రాలను పఠించాలి.

**పాటించాల్సిన ముఖ్య నియమాలు:** అర్ఘ్యం సమర్పించేటప్పుడు నీరు మీ పాదాల మీద పడకుండా చూసుకోవాలి. అందుకోసం కింద ఒక చిన్న తొట్టెను లేదా మొక్కల కుండీని ఉంచడం ఉత్తమం.

అర్ఘ్యం వదిలిన నీటిని మొక్కలకు పోయడం వల్ల పుణ్యం లభిస్తుంది.

వీలైతే నీటిలో కొద్దిగా కుంకుమ, అక్షతలు ఎర్రటి పువ్వులు వేసి అర్ఘ్యం ఇవ్వడం ఆచారంగా వస్తోంది.

రథసప్తమి నాడు భక్తితో సూర్యుడిని ఆరాధించి, అర్ఘ్యం సమర్పించడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది. లోకాన్ని ప్రకాశింపజేసే ఆ భాస్కరుడి అనుగ్రహం మనందరిపై ఉండాలని కోరుకుంటూ ఈ రథసప్తమిని భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం.

**వెంకటేశ్వర దాస్**
**సూర్య కల్చరల్ రిపోర్టర్ – విశాఖపట్నం**
**99892 65111**



## సూర్య నమస్కారాలు ఎందుకు చేయాలి?



సూర్యోపాసనలో ముఖ్యమైన అంశం సూర్య నమస్కారాలు. 'నమస్కార ప్రియో భానుః అభిషేక ప్రియో శివః' అంటుంది వేదం. అంటే పరమ శివుడు అభిషేక ప్రియుడైతే.. సూర్యుడు నమస్కార ప్రియుడన్నమాట. సూర్యోదయ సమయంలో.. భానుడి కిరణాలు శరీరానికి తాకే విధంగా చేసే యోగాసనాలు మనసును, శరీరాన్ని ఉత్తేజంగా ఉంచుతాయి. సూర్య భగవానుడి ఆరాధనలో విశేషమైనది ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణం. రావణుడితో యుద్ధం చేస్తూ అలసిన శ్రీరాముడికి అగస్త్య మహర్షి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించాడట. త్రికరణ శుద్ధితో సూర్యుణ్ని ఉపాసించిన రాముడు మనోబల సంపన్నుడై.. రణంలో రావణుడిని సంహరించాడు.

**భానో భాస్కర మార్తాండ చండరశ్మే దివాకర**
**ఆరోగ్యమాయుర్విజయం శ్రియః మోక్షంచ దేహిమే**

అనే సూర్య మంత్రాన్ని సాధన చేయడం ద్వారా ఆరోగ్యం, ఆయుర్దాయం, విజయం, మేధాశక్తి కలుగుతాయని పెద్దల మాట.

## తిరుమలలో రథసప్తమి

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో రథసప్తమి వేడుగలు వైభవంగా జరుగుతున్నాయి. మకర రాశిలో సూర్యుడు ప్రవేశించిన తరువాత వచ్చే మాఘ శుద్ధ సప్తమి రోజును రథసప్తమిగా వేడుకలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీనివాసునికి ఈ రోజున ఏడు వాహనాల సేవలను టిటిడి పాలకమండలి నిర్వహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి ...

ఉదయం 6 గంటలకు సూర్యప్రభ వాహన సేవ
ఉదయం 9 గంటలకు చిన్నశేష వాహనంపై ఊరేగిస్తారు.
ఉదయం 11 గంటలకు గరుడ వాహనంపై ఊరేగిస్తారు
మధ్యాహ్నం 1 గంటకు హనుమంత వాహనంపై ఊరేగిస్తారు
మధ్యాహ్నం 2 గంటలకు చక్రస్నానం నిర్వహిస్తారు
మధ్యాహ్నం 4 గంటలకు కల్పవృక్ష వాహనంపై ఊరేగిస్తారు
సాయంత్రం 6 గంటలకు సూర్యప్రభ వాహనంపై ఊరేగిస్తారు
సాయంత్రం 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై ఊరేగిస్తారు.



## అరసవల్లి సూర్యదేవాలయం విశిష్టత



దేవేంద్రుడి చేతుల మీదుగా ప్రతిష్ఠితమై సమస్త జనాలకు ఆయురారోగ్యాలను ప్రసాదించే సూర్యభగవానుడి జయంతి రోజున స్వామివారి నిజరూప దర్శనానికి భక్తులు క్యూ కట్టడం అన్వాయితీ. నిత్య పూజలందుకుంటున్నాది కేవలం అరసవల్లిలో కొలువైన ఆదిత్యుడు కావడంతోనే లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ప్రత్యక్ష దైవంగా భక్తుల కోర్కెలు తీరుస్తున్నాడు. ద్వాపర యుగాంతంలో దేవేంద్రుడు ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఆలయం అభివృద్ధికి క్రీ.శ.682లో దేవేంద్రవర్మ అనే రాజు భూములిచ్చినట్లు శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. అటువంటి ప్రసిద్ధి చెందిన దేవాలయంలో కలియుగభగవానుడి జయంతిని పురస్కరించుకుని అరసవల్లి ముస్తాబైంది. సూర్య జయంతి సందర్భంగా స్వామివారి నిజరూపాన్ని కనులారా తిలకించేందుకు భక్తజనం తరలివచ్చారు . వెలుగుల రేడు సూర్యజయంతి కావడంతో ఆలయంలో ఆదిత్యుని ఏకశిల పై నిజరూపంలో దర్శనమిచ్చే స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్మకం.

అరసవల్లి సూర్యదేవాలయం విశిష్టతపై పరిశీలిస్తే ఏడు అశ్వాలతో కూడిన రథంపై దేదీప్యమానంగా మూలవిరాట్ భక్తులకు దర్శనమిస్తుంటాడు. అరుణశిలతో చేసిన ఉత్సవ విగ్రహం భక్తలకు కనువిందు చేస్తుంది. స్వామివారి రెండు హస్తాల్లోని తామర పద్మాలు అబ్బురపరుస్తాయి. కఠారి అనే చురిక (కత్తి) నడుము వద్ద ఆయుధంగా ధరిస్తారు. ఆలయానికి భువనేశ్వరిదేవి సమేత రామలింగేశ్వరస్వామి క్షేత్రపాలకుడిగా వ్యవహరిస్తారని పురాణాలు చెబుతున్నాయి.




# మారిన టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్

## ఒక్క మ్యాచ్ రికార్డులెన్నో

**న్యూజిలాండ్ తో రెండో టీ20లో టీమ్‌ఇండియా భారీ రికార్డులు- ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ అరుదైన ఘనతలు!**



రాయ్పూర్ టీ20లో భారత్ బ్యాటర్లు సృష్టించిన విధ్వంసానికి పలు ప్రపంచ రికార్డులు బద్దలయ్యాయి. ఈ మ్యాచ్లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ టార్గెట్ను, టీమ్‌ఇండియా 3 వికెట్లు కోల్పోయి 15.2 ఓవర్లలోనే ఛేదించడం విశేషం. యువ సంచలనం, పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ (76 పరుగులు, 237.50 స్ట్రైక్ రేట్) విధ్వంసాన్ని ప్రారంభించగా, కెప్టెన్ సూర్యకుమార్ (82 పరుగులు, 221.62 స్ట్రైక్ రేట్) కొనసాగించాడు. దీంతో భారత్ 28 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ నెగ్గింది.

**పాకిస్థాన్ రికార్డ్ బ్రేక్ :** తాజా మ్యాచ్లో సూర్య, ఇషాన్, శివమ్ దూబే చెలరేగడంతో గతంలో పాకిస్థాన్ నెలకొల్పిన ఓ రికార్డ్ బద్దలైంది. దీంతో ప్రపంచ టీ20 చరిత్రలో భారత్ అరుదైన రికార్డ్ నెలకొల్పింది. టీ20 మ్యాచ్లో 200+ ఛేదనలో అత్యధిక బంతులు మిగిలుండగా నెగ్గిన జట్టుగా టీమ్‌ఇండియా (ఫుల్ మెంబర్ స్క్వాడ్) సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్కు ముందు ఈ రికార్డ్ పాకిస్థాన్ పేరిట ఉండేది. 2025లో న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో పాకిస్థాన్ 205 పరుగుల టార్గెట్ను 24 బంతులు ఉండగా ఛేదించింది. తాజా మ్యాచ్తో పాక్ రికార్డ్ను భారత్ బ్రేక్ చేసింది.

**టీ20ల్లో అత్యధిక బంతులు మిగిలుండగా 200+టార్గెట్ను ఛేదించిన సందర్భాలు**

భారత్ న్యూజిలాండ్– 28 బంతులు – రాయ్‌పుర్ 2026 (టార్గెట్ : 209)
పాకిస్థాన్ న్యూజిలాండ్ – 24 బంతులు – ఆక్లాండ్ 2025 (టార్గెట్ : 205)
ఆస్ట్రేలియా వెస్టిండీస్– 23 బంతులు – బాసెటెర్రే 2025 (టార్గెట్: 215)
సౌతాఫ్రికా వెస్టిండీస్ – 14 బంతులు – జొహెన్నస్బర్గ్ 2007 (టార్గెట్: 206)

**రికార్డు సృష్టించిన ఇషాన్**

ఈ మ్యాచ్‌లో యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా అరుదైన రికార్డ్ సృష్టించాడు. టీ20ల్లో న్యూజిలాండ్పై వేగవంతమైన అర్ధ సెంచరీ (21 బంతులు) సాధించిన భారత బ్యాటర్గా రికార్డ్ కొట్టాడు. ఈ మ్యాచ్కు ముందు ఈ రికార్డ్ ఓపెనర్ అభిషేర్ పేరిట ఉండేది. అతడు ఈ సిరీస్లోనే తొలి మ్యాచ్లో 22 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకొని రికార్డ్ నెలకొల్పగా, తాజా మ్యాచ్తో ఇషాన్ అది బ్రేక్ చేశాడు.

**సూర్య 487 రోజుల**

టీ20ల్లో దూకుడుకు కేరాఫ్ అడ్రస్గా ఉండే కెప్టెన్ సూర్యకుమార్ కొన్ని నెలలుగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు. దీంతో అతడిపై తీవ్ర ఒత్తిడి పడింది. అయితే ఈ సిరీస్లో మునుపటి ఫామ్ అందుకున్నాడు. తొలి మ్యాచ్లో 32 పరుగులు చేసిన సూర్య, ఇప్పుడు 82 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో సరిగ్గా 487 రోజుల తర్వాత సూర్య టీ20ల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఈ గ్యాప్లో 23 ఇన్నింగ్స్లు ఆడాడు. అందులో ఒక్కసారి కూడా 50 పరుగుల మార్క్ అందుకోలేదు. దీంతో వరల్డ్కప్ ముందు సూర్య ఫామ్లోకి వచ్చేశాడని ఫ్యాన్స్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.

**టి20ల్లో భారత్ 200+ టార్గెట్ను సక్సెస్ఫుల్గా ఛేదించిన సందర్భాలు**

209 టార్గెట్– భారత్ న్యూజిలాండ్ – రాయ్‌పూర్ –2026
209 టార్గెట్– భారత్ ఆస్ట్రేలియా – వైజాగ్ – 2023
208 టార్గెట్– భారత్ వెస్టిండీస్ – హైదరాబాద్– 2019
207 టార్గెట్– భారత్ శ్రీలంక – మొహాలీ – 2009
204 టార్గెట్– భారత్ న్యూజిలాండ్ – ఆక్లాండ్ – 2020
202 టార్గెట్– భారత్ ఆస్ట్రేలియా – రాజ్‌కోట్ – 2013

## ఆత్మవిశ్వాసంతో ఆడిన సూర్యకుమార్

**మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ప్రశంసలు**



రాయ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 37 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 468 రోజులు, 24 ఇన్నింగ్స్‌ల తర్వాత హాఫ్‌సెంచరీ చేశాడు. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ చక్కగా బ్యాటింగ్ చేశాడని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ కొనియాడాడు. అతడు బ్యాటింగ్‌లో టెక్నికల్‌గా కొన్ని మార్పులు చేసుకుని తిరిగి ఫామ్ అందుకున్నాడని ప్రశంసించాడు. 1.1 ఓవర్లకు టీమ్‌ఇండియా 2 వికెట్లు కోల్పోయి 6 పరుగులతో ఉన్న విషమ పరిస్థితుల్లో సూర్యకుమార్ బ్యాటింగ్‌కు దిగాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కు శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మొదటి 11 బంతులు నెమ్మదిగా ఆడిన సూర్యకుమార్ తర్వాత పుంజుకున్నాడు. ఈ క్రమంలో తన అర్ధశతకాన్ని కేవలం 23 బంతుల్లోనే సాధించడం విశేషం. 'సూర్యకుమార్ యాదవ్ మొదటి 11 బంతులు చాలా నెమ్మదిగా ఆడాడు. సూర్య, ఇషాన్ కిషన్ ( ) మూడో వికెట్‌కు 122 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఇందులో 76 పరుగులు ఇషాన్ బాదాడు. (సూర్య 39 పరుగులు చేశాడు.) ఈ సమయంలో సూర్యకుమార్ తన పరిణితి ప్రదర్శించాడు. అవతల బ్యాటర్ అద్భుతంగా పరుగులు రాబడుతున్నప్పుడు సూర్య అతడికే ఎక్కువ బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చేలా చూశాడు. ఎప్పుడైతే ఇషాన్ కిషన్ పెవిలియన్‌కు చేరాడో.. అప్పుడు సూర్యకుమార్ యాదవ్ తన గేరు మార్చాడు. బంతిని బౌండరీలకు తరలించాడు. అతడు మొదట సాధ్యమైనంత స్ట్రైట్‌గా ఆడేందుకు ప్రయత్నించాడు. తర్వాత తన ఫేవరెట్ షాట్లతో చెలరేగిపోయాడు. వరల్డ్‌కప్‌నకు ముందు సూర్యకుమార్ యాదవ్ ఫామ్ అందుకోవడం టీమ్‌ఇండియాకు శుభపరిణామం' అని గావస్కర్ అన్నాడు. 'అతడు తన టీ20 కెరీర్‌ను జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్కూప్ షాట్‌తో సిక్స్ కొట్టడం ద్వారా ప్రారంభించాడు. అయితే అతడు ఆ ఒక్క షాట్‌నే నమ్ముకోకుండా.. స్ట్రైట్ షాట్లు ఆడేందుకు ప్రయత్నించాడు. చక్కటి టైమింగ్‌తో స్ట్రైట్ డ్రైవ్స్ ఆడాడు. బంతిని మిడిల్ ఆఫ్ ది బ్యాట్‌తో ఆడినప్పుడు బ్యాటర్‌లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సూర్యలోనూ అది కనిపించింది' అని సునీల్ గావస్కర్ విశ్లేషించాడు. కొంతకాలంగా ఫామ్‌లేమితో బాధపడుతున్న సూర్యకుమార్ యాదవ్.. నాగ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి టీ20లో రిథమ్‌లోకి వచ్చాడు. ఆ మ్యాచ్‌లో అతడు నాలుగు ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 22 బంతుల్లో 32 పరుగులు సాధించాడు. రెండో టీ20లో అతడు 9 ఫోర్లు, 4 సిక్స్‌ల సాయంతో 37 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మూడో టీ20లోనూ సూర్యకుమార్ బ్యాట్ నుంచి మెరుపులు చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు.

2026ఐసిసిపురుషుల టి20 ప్రపంచ కప్ నుంచి బంగ్లాదేశ్ అధికారికంగా బయటకు వెళ్లింది. బంగ్లాదేశ్ తన మ్యాచ్‌ను శ్రీలంకకు మార్చాలని పట్టుబట్టిన విషయం తెలిసిందే. కానీ క్రికెట్ పాలక మండలి దానికి ఒప్పుకోలేదు. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ టి20 ప్రపంచ కప్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ జట్టు గ్రూప్ సిలో ఉంది. ఈ గ్రూప్‌లో వెస్టిండీస్, ఇంగ్లాండ్, నేపాల్, ఇటలీ కూడా ఉన్నాయి. స్కాట్లాండ్ తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో ఆడనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 9, 14 తేదీల్లో అదే వేదికపై వరుసగా ఇటలీ, ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. స్కాట్లాండ్ చివరి గ్రూప్ మ్యాచ్ ఫిబ్రవరి 17న నేపాల్‌తో ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫిబ్రవరి 7వ తేదీ శనివారం ప్రారంభమవుతుంది. మొదటి రోజున క్రికెట్ అభిమానులు మూడు హై-ప్రొఫైల్ మ్యాచ్‌లను వీక్షించనున్నారు. ఈ మ్యాచ్‌లు మూడు చారిత్రాత్మక, దిగ్గజ స్టేడియాలలో జరుగుతాయి. మొదటి రోజు అతిపెద్ద ఆకర్షణ ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఉంటుంది. ఇక్కడ ఆతిథ్య భారతదేశం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా తో తలపడుతుంది. సొంత గడ్డపై జరిగే ఈ పోరు టోర్నమెంట్‌కు నాంది పలుకుతుందని భావిస్తున్నారు.

**భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఎప్పుడంటే..**

2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న మ్యాచ్ భారత్ పాకిస్థాన్ మధ్య జరుగుతుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలో జరుగుతుంది. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ క్రికెట్‌లో అతిపెద్ద పోటీగా పరిగణిస్తారు. అలాగే ప్రపంచం మొత్తం ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా చూస్తుంది. ఈసారి ఈ మ్యాచ్ ప్రాముఖ్యత




మరింత పెరిగింది. కొనసాగుతున్న ఆఫ్-ఫీల్డ్ ఉద్రిక్తతలు, ఇటీవలి వివాదాలు, రాజకీయ నేపథ్యం ఈ మ్యాచ్‌కు అదనపు ఉత్సాహం, ఒత్తిడిని తెచ్చాయి. అలాగే ఈ టి20 ప్రపంచ కప్‌లో స్కాట్లాండ్ చేరిక గ్రూప్ సి కి కొత్త ఉత్సాహాన్ని అందించింది. ఈ జట్టుకు మరోసారి ప్రపంచ వేదికపై తనను తాను నిరూపించుకోవడానికి ఒక సువర్ణావకాశం లభించినట్లు అయ్యింది.

**2026 టి 20 ప్రపంచ కప్‌లో స్కాట్లాండ్ గ్రూప్ మ్యాచ్‌లు:**

ఫిబ్రవరి 7, వెసర్స్ వెస్టిండీస్, కోల్‌కతా
ఫిబ్రవరి 9, వెసర్స్ ఇటలీ, కోల్‌కతా
ఫిబ్రవరి 14, వెసర్స్ ఇంగ్లాండ్, కోల్‌కతా
ఫిబ్రవరి 17, వెసర్స్ నేపాల్, ముంబై.

**టి20 ప్రపంచ కప్ 2026 పూర్తి షెడ్యూల్**

ఫిబ్రవరి 7, 2026, ఉదయం 11:00: పాకిస్థాన్ వెసర్స్ నెదర్లాండ్స్, ఎస్ ఎస్ సి , కొలంబో
ఫిబ్రవరి 7, 2026, మధ్యాహ్నం 3:00: వెస్టిండీస్ వెసర్స్ స్కాట్లాండ్, కోల్‌కతా
ఫిబ్రవరి 7, 2026, సాయంత్రం 7:00: ఇండియా వెసర్స్ యుఎస్ ఏ, ముంబై
ఫిబ్రవరి 8, 2026, ఉదయం 11:00: న్యూజిలాండ్ వెసర్స్ ఆఫ్ఘనిస్థాన్, చెన్నై.
ఫిబ్రవరి 8, 2026, మధ్యాహ్నం 3:00: ఇంగ్లాండ్ వెసర్స్ నేపాల్, ముంబై.
ఫిబ్రవరి 8, 2026, సాయంత్రం 7:00: శ్రీలంక వెసర్స్ఐర్లాండ్, ప్రేమదాస స్టేడియం, కొలంబో.
ఫిబ్రవరి 9, 2026, ఉదయం 11:00: స్కాట్లాండ్ వెసర్స్ ఇటలీ, కోల్‌కతా
ఫిబ్రవరి 9, 2026, మధ్యాహ్నం 3:00: జింబాబ్వే వెసర్స్ ఒమన్, ఎస్ ఎస్ సి , కొలంబో
ఫిబ్రవరి 9, 2026, సాయంత్రం 7:00: దక్షిణాఫ్రికా వెసర్స్ కెనడా, అహ్మదాబాద్
ఫిబ్రవరి 10, 2026, ఉదయం 11:00: నెదర్లాండ్స్ వెసర్స్ నమీబియా, ఢిల్లీ
ఫిబ్రవరి 10, 2026, మధ్యాహ్నం 3:00: న్యూజిలాండ్ వెసర్స్ యుఎఇ, చెన్నై
ఫిబ్రవరి 10, 2026, సాయంత్రం 7:00: పాకిస్థాన్ వెసర్స్ యుఎస్ఎ, ఎస్ఎస్సి, కొలంబో
ఫిబ్రవరి 11, 2026, ఉదయం 11:00: దక్షిణాఫ్రికా వెసర్స్ ఆఫ్ఘనిస్థాన్, అహ్మదాబాద్.
ఫిబ్రవరి 11, 2026, మధ్యాహ్నం 3:00: ఆస్ట్రేలియా వెసర్స్ ఐర్లాండ్, ప్రేమదాస, కొలంబో.
ఫిబ్రవరి 11, 2026, సాయంత్రం 7:00: ఇంగ్లాండ్ వెసర్స్ వెస్టిండీస్, ముంబై.
ఫిబ్రవరి 12, 2026, ఉదయం 11:00: శ్రీలంక వెసర్స్ ఒమన్, కాండీ.
ఫిబ్రవరి 12, 2026, మధ్యాహ్నం 3:00: నేపాల్ వెసర్స్ ఇటలీ, ముంబై.
ఫిబ్రవరి 12, 2026, సాయంత్రం 7:00: భారతదేశం వెసర్స్. నమీబియా, ఢిల్లీ.
ఫిబ్రవరి 13, 2026, ఉదయం 11:00: ఆస్ట్రేలియా వెసర్స్ జింబాబ్వే. ప్రేమదాస. కొలంబో.
ఫిబ్రవరి 13, 2026, మధ్యాహ్నం 3:00: కెనడా వెసర్స్ యుఎఇ. ఢిల్లీ.
ఫిబ్రవరి 13, 2026, సాయంత్రం 7:00: యుఎస్ఎ వెసర్స్ నెదర్లాండ్స్. చెన్నై.
ఫిబ్రవరి 14, 2026, ఉదయం 11:00: ఐర్లాండ్ వెసర్స్. ఒమన్. ఎస్ ఎస్ ఏ, కొలంబో.
ఫిబ్రవరి 14, 2026, మధ్యాహ్నం 3:00: ఇంగ్లాండ్ వెసర్స్. స్కాట్లాండ్. కోల్‌కతా.
ఫిబ్రవరి 14, 2026, సాయంత్రం 7:00: న్యూజిలాండ్ వెసర్స్. దక్షిణాఫ్రికా. అహ్మదాబాద్.
ఫిబ్రవరి 15, 2026, ఉదయం 11:00: వెస్టిండీస్ వెసర్స్ నేపాల్, ముంబై.
ఫిబ్రవరి 15, 2026, మధ్యాహ్నం 3:00: యుఎస్ ఏ వెసర్స్ నమీబియా, చెన్నై.
ఫిబ్రవరి 15, 2026, సాయంత్రం 7:00: భారతదేశంవెసర్స్ పాకిస్తాన్, ప్రేమదాస, కొలంబో.
ఫిబ్రవరి 16, 2026, ఉదయం 11:00: ఆఫ్ఘనిస్థాన్ వెసర్స్ యుఎఇ, ఢిల్లీ.
ఫిబ్రవరి 16, 2026, మధ్యాహ్నం 3:00: ఇంగ్లాండ్ వెసర్స్ ఇటలీ, కోల్‌కతా.
ఫిబ్రవరి 16, 2026, సాయంత్రం 7:00: ఆస్ట్రేలియా వెసర్స్ శ్రీలంక, కాండీ.
ఫిబ్రవరి 17, 2026, ఉదయం 11:00: న్యూజిలాండ్ వెసర్స్. కెనడా, చెన్నై.
ఫిబ్రవరి 17, 2026, మధ్యాహ్నం 3:00: ఐర్లాండ్ వెసర్స్. జింబాబ్వే, కాండీ.
ఫిబ్రవరి 17, 2026, సాయంత్రం 7:00: స్కాట్లాండ్ వెసర్స్. నేపాల్, ముంబై.
ఫిబ్రవరి 18, 2026, ఉదయం 11:00: దక్షిణాఫ్రికా వెసర్స్ యుఎఇ, ఢిల్లీ;
ఫిబ్రవరి 18, 2026, మధ్యాహ్నం 3:00: పాకిస్థాన్ వెసర్స్ నమీబియా, ఎస్ ఎస్ సి , కొలంబో;
ఫిబ్రవరి 18, 2026, సాయంత్రం 7:00: భారతదేశం వెసర్స్ నెదర్లాండ్స్, అహ్మదాబాద్
ఫిబ్రవరి 19, 2026, ఉదయం 11:00: వెస్టిండీస్ వెసర్స్ ఇటలీ, కోల్‌కతా
ఫిబ్రవరి 19, 2026, మధ్యాహ్నం 3:00: శ్రీలంక వెసర్స్ జింబాబ్వే, ప్రేమదాస, కొలంబో
ఫిబ్రవరి 19, 2026, సాయంత్రం 7:00: ఆఫ్ఘనిస్థాన్ వెసర్స్ కెనడా, చెన్నై
ఫిబ్రవరి 20, 2026, సాయంత్రం 7:00: ఆస్ట్రేలియా వెసర్స్ ఒమన్, కాండీ
ఫిబ్రవరి 20, 2026, సాయంత్రం 7:00: ఆస్ట్రేలియా వెసర్స్ ఒమన్, కాండీ
దీని తర్వాత, సూపర్ 8, సెమీ-ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి.

### ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో

## అభిజిత్ అమల్ రాజ్‌కు స్వర్ణం



లేహ్ (లడఖ్), జనవరి 24: లడఖ్‌లో జరిగిన ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026లో ఫిగర్ స్కేటింగ్ అరంగేట్రం చేసినప్పుడు, అది ఒక కొత్త క్రీడను పరిచయం చేయడం కంటే ఎక్కువ, అది చాలా కాలంగా లేని జాతీయ వేదిక పునరాగమనం. ఆ క్షణానికి కేంద్ర బిందువుగా నిలిచింది కేరళకు చెందిన అభిజిత్ అమల్ రాజ్, అతను ఫిగర్ స్కేటింగ్-పురుషుల అడ్వాన్స్‌డ్ విభాగంలో స్వర్ణం గెలుచుకుని, ఒక వ్యక్తిగత మైలురాయిని నెలకొల్పాడు.

లడఖ్‌లో అభిజిత్ ఉనికి కేవలం ఒక పోటీకి మించిన ప్రాముఖ్యతను కలిగి ఉంది. అతను ఇప్పటికే భారతదేశంలోని అత్యంత నిష్ణాతులైన ఆర్టిస్టిక్ ఫిగర్ స్కేటర్లలో ఒకడు ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్‌లో ప్రపంచ ఛాంపియన్, 2019లో ప్రపంచ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం, అలాగే 2023 మరియు 2025లో ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో మరియు 2023లో వరల్డ్ స్కేట్ ఓషియానియా మరియు పసిఫిక్ కప్‌లో స్వర్ణం గెలుచుకున్నాడు. అయినప్పటికీ, ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026లో అతని ప్రదర్శన భిన్నమైన దానిని సూచించింది, ఐస్‌పై ఫిగర్ స్కేటింగ్‌కు తిరిగి రావడం మరియు స్వదేశంలో ఒక ప్రతిష్టాత్మక జాతీయ వేదికపై పోటీపడే అవకాశం.

అభిజిత్ ప్రయాణం అతను నడవడం ప్రారంభించిన వెంటనే మొదలైంది. అతను సరిగ్గా మాట్లాడక ముందే స్కేట్స్ ధరించాడు, మూడు సంవత్సరాల వయస్సులో అధికారిక శిక్షణ ప్రారంభించాడు. కానీ తీరప్రాంత కేరళలో, ఐస్ స్కేటింగ్ సాధారణం కాదు, అందుబాటులో కూడా లేదు. పరికరాలు, కోచింగ్ మరియు మౌలిక సదుపాయాల ఖర్చు త్వరగా ప్రతిభను ఓర్పు మరియు ఆర్థిక అవసరాల పరీక్షగా మార్చింది. అతని తండ్రి తన శిక్షణ కోసం తన సర్వస్వాన్ని పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించుకున్నాడు.

తొమ్మిదేళ్ల వయస్సు నాటికి, అభిజిత్‌కు అప్పటికే అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామా శిక్షణ ఇచ్చేవారు మరియు తరువాత 11 సార్లు ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్ మరియు అంతర్జాతీయ కోచ్ అయిన లూకా డిఅలిసెరా వద్ద శిక్షణ పొందాడు, దీని కోసం వారు ఇటలీకి వెళ్లవలసి వచ్చింది. ఆ కోచింగ్‌కు గంటకు 100 యూరోలు, రోజుకు నాలుగు గంటలు, కేవలం ఒక నెలకు లక్షల్లో ఖర్చు అయ్యేది. దీనిని కొనసాగించడానికి, అతని కుటుంబం ఆస్తులు అమ్మి అద్దె ఇంట్లోకి మారింది. ప్రభుత్వ మద్దతు తరువాత వచ్చింది, కానీ అభిజిత్ కెరీర్ పునాది సంవత్సరాల ఆర్థిక ఒత్తిడి మరియు వ్యక్తిగత త్యాగాలపై నిర్మించబడింది.

కళాత్మక రోలర్ స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్‌గా ఎదగడానికి ముందే, అభిజిత్ ఐస్ ఫిగర్ స్కేటింగ్‌లో బలమైన రికార్డును సృష్టించాడు. 2014లో, అతను తైవాన్‌లో జరిగిన ఆసియా ఓపెన్ ఫిగర్ స్కేటింగ్ ట్రోఫీ, దుబాయ్ గోల్డెన్ కప్ మరియు మలేషియా ఓపెన్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లలో స్వర్ణం గెలుచుకున్నాడు, 2013 మరియు 2014లో జాతీయ టైటిళ్లతో పాటు. అతను 2016లో మలేషియాలో మరో అంతర్జాతీయ స్వర్ణాన్ని జోడించాడు, తరువాత అతను తన ప్రాథమిక దృష్టిని రోలర్ స్కేటింగ్‌పైకి మార్చాడు, అక్కడ అతను చివరికి ప్రపంచ పోడియంలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026లో అతని ఫిగర్ స్కేటింగ్ స్వర్ణం దాదాపు ఒక దశాబ్దం తర్వాత ఐస్ స్కేటింగ్‌కు తిరిగి రావడాన్ని సూచిస్తుంది.

అభిజిత్ కథ భారతదేశంలో ఫిగర్ ఐస్ స్కేటింగ్ వంటి ప్రత్యేక క్రీడలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబిస్తుంది. సంవత్సరాలుగా, ఫిగర్ స్కేటింగ్ వంటి విభాగాలలో అర్థవంతమైన పురోగతి విదేశాలకు వెళ్లడం అవసరం - రింక్స్, కోచింగ్ మరియు పోటీ ఎక్స్‌పోజర్ కోసం - చాలా కుటుంబాలు భరించలేని ఎంపిక. నేడు, కేవలం 24 సంవత్సరాల వయసులో, అభిజిత్ ఆ వాస్తవికతను మార్చడానికి కృషి చేస్తున్నాడు. ఆసియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్, 2025లో బంగారు పతక విజేత (కళాత్మక భాగస్వామి) అయిన తన ఫిగర్ స్కేటింగ్ భాగస్వామి వాకాస్య లక్ష్మీ నారాయణన్‌తో కలిసి, ఆయన కేరళ మరియు తమిళనాడులో ఉన్న భవిష్యత్ అథ్లెట్లను భారతదేశం అంతటా చేర్చుకునే అడ్లర్ విజన్‌ను సహ-స్థాపించారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటి నుండి, అకాడమీ 100 మందికి పైగా విద్యార్థులను చేర్చుకుంది.

యువ స్కేటర్లు దేశం విడిచి వెళ్లకుండానే ఎక్స్‌పోజర్ పొందగలిగేలా ఇటలీ నుండి లూకా డిఅలిసెరా మరియు రాచెల్ కాంపాగ్నోల్ వంటి అంతర్జాతీయ కోచ్‌లను వారు ఆహ్వానించారు, రోలర్ స్కేటింగ్‌తో ప్రారంభించి, చివరికి అథ్లెట్లను రోలర్ మరియు ఐస్ రెండింటిపై ఫిగర్ స్కేటింగ్‌కు మార్చడం మరియు ఖేలో ఇండియా వంటి జాతీయ వేదికలకు వారిని సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

అకాడమీలో వారు "రోలర్ స్కేటింగ్‌తో ప్రారంభిస్తారు మరియు స్కేటర్ ఆసక్తి మరియు పనితీరు ఆధారంగా, వారు ఐస్ స్కేటింగ్‌లోకి వెళ్లవచ్చు లేదా రోలర్ స్కేటింగ్‌లో రాణించడం కొనసాగించవచ్చు" అని అభిజిత్ చెప్పారు.

మా స్కేటర్లు ఇప్పటికే అనేక జాతీయ మరియు రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో పాల్గొన్నారు, మరియు ఖేలో ఇండియా వంటి వేదికలతో, రాబోయే ఐస్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లకు ఎంపిక చేసిన స్కేటర్లను పంపాలని మేము ప్లాన్ చేస్తున్నాము అని 2024లో మహారాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ స్పోర్ట్స్ కోటా కింద నియమించిన అభిజిత్ అన్నారు.

అభిజిత్ అమల్ రాజ్ కోసం, ఖేలో ఇండియా పతకాల గురించి మాత్రమే కాదు. అతను దీనిని ప్రతిష్టాత్మక ఛాంపియన్‌షిప్ అని పిలుస్తాడు మరియు లడఖ్‌లో తన ప్రధాన ఉద్దేశ్యం తన అకాడమీలో అథ్లెట్లను ప్రేరేపించడం మరియు వారికి ఆ అర్థవంతమైన జాతీయ వేదికలను చూపించడం అని చెప్పాడు. మొదటిసారిగా ఫిగర్ స్కేటింగ్‌ను ప్రవేశపెట్టడంతో, ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ యొక్క 6వ ఎడిషన్‌లో ఎనిమిది రాష్ట్రాల నుండి 23 మంది స్కేటర్లు పాల్గొన్నారు, వీరిలో అత్యధికంగా హర్యానా (8), తరువాత ఆంధ్రప్రదేశ్ (4) మరియు ఉత్తరాఖండ్ (4) ఉన్నారు.

## బ్యాడ్మింటన్‌కు సైనా గుడ్‌బై

భారత బ్యాడ్మింటన్ దిగ్గజం సైనా నెహ్వాల్ రిటైర్మెంట్ ప్రకటించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్పందించారు. ఈ సందర్భంగా భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడుతూ ఎక్స్ వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. సైనా నెహ్వాల్ సాధించిన విజయాలు దేశానికే గర్వకారణమని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరోవైపు సైనా నెహ్వాల్ రిటైర్మెంట్‌పై ఏపీ మంత్రి నారా లోకేశ్ సైతం ఎక్స్ వేదికగా స్పందించారు. భారత బ్యాడ్మింటన్ గతిని మార్చిన క్రీడాకారిణిగా అభివర్ణించారు. సైనా నెహ్వాల్ క్రీడా ప్రస్థానం ఎందరో యువతకు ఆదర్శప్రాయం అని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు.

ఇదిలా ఉంటే భారత బ్యాడ్మింటన్‌పై చెరగని ముద్ర వేసిన సైనా నెహ్వాల్ తన సుదీర్ఘ కెరీర్‌ను ముగించింది. ఒలింపిక్ పతకంతో పాటు పలు టోర్నీల్లో విజేతగా నిలిచిన సైనా ఎందరో అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచింది. లండన్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించి భారతీయ బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్ని మార్చేసింది సైనా నెహ్వాల్. అయితే తాజాగా ఆమె రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులను కాస్త నిరాశకు గురిచేసినా, భారత బ్యాడ్మింటన్ రంగంలో ఆమె ఘనమైన వారసత్వం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది అని చెప్పక తప్పదు. మోకాలి గాయాల కారణంగా ఇక ఆడలేనంటూ సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్‌కు గుడ్ బై చెప్పేసింది.

**సైనా నెహ్వాల్ స్టేట్మెంట్**

'గత రెండేళ్లుగా నేను బ్యాడ్మింటన్ ఆడడం లేదు. నాకు నేనుగా ఈ ఆటలోకి వచ్చాను. అలానే నాకు నేనుగా నిష్క్రమిస్తున్నాను. కాబట్టి వీడ్కోలు ప్రకటించాల్సిన అవసరం లేదు ఇంకెంతమాత్రం ఆడగలిగే సామర్థ్యం లేనప్పుడు కథ ముగిసినట్లే.

వ ు ే ం ం



పర్వాలేదు

అని' అని ఒక పాడ్‌కాస్ట్‌లో సైనా నెహ్వాల్ పోస్ట్ చేసింది. అయితే మోకాళ్ల సమస్యే తన వీడ్కోలు నిర్ణయానికి ప్రధా కారణమని ఆమె ప్రకటించింది. రిటైర్ అవుతున్నట్లు లాంఛనంగా ప్రకటించడం అవసరమని తాను భావించడం లేదు అని సైనా నెహ్వాల్ పేర్కొంది.

## సమ్మర్‌కి స్వయంభూ



పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్, ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం స్వయంభుతో ప్రేక్షకులను అలరించ బోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్-ఇండియా విజన్ తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది. స్వయంభు ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్‌కి ఇది పర్ఫెక్ట్ డేట్. స్వయంభు నిఖిల్ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా. కార్తికేయ 2 తర్వాత పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ బజ్ వున్న సినిమా. తన పాత్ర కోసం నిఖిల్ పూర్తిగా ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడంతో పాటు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రమోషన్ కంటెంట్ సినిమా మీద భారీ అంచనాలను పెంచింది. కె.కె. సెంథిల్ కుమార్ సినిమాకి డిఓపి గా పనిచేయడం విశేషం. కేజీఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.



## రష్మికతో ముచ్చటగా మూడోసారి

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న వీడీ 14 మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు ప్రకటించారు. వీడీ 14 చిత్రాన్ని టీ సిరీస్ సమర్పణలో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వీడీ 14 సినిమా రూపొందుతోంది. 9వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వీడీ 14 సినిమా రూపొందుతోంది. గీత గోవిందం, డియర్ కామ్రేడ్ తర్వాత వీడీ 14లో మూడోసారి రశ్మిక, విజయ్ జంటగా కనిపించనున్నారు.


రష్మిక మందన్న

## మెగాస్టార్ చిరంజీవితో నటించడం నా అదృష్టం



నటన అంటే ఎంతో ఇష్టం కావడంతో సీఆర్‌పీఎఫ్ ఉద్యోగాన్ని వదిలి సినిమా రంగంలోకి అడుగుపెట్టి.. కమల్ హాసన్ నటించిన 'దశావతారం' చిత్రంలో జూనియర్ ఆర్టిస్టుగా తొలిసారి నటనకు శ్రీకారం చుట్టారు కరాటే కార్తి. 'సింగం-3', 'దబాంగ్-3', 'బిగిల్', 'పేట', 'ఖైదీ' వంటి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. సినీ రంగంలో తన 14 యేళ్ళ పోరాటానికి తగిన గుర్తింపు, విజయం 'డాక్టర్' చిత్రం ద్వారా దక్కిందని నటుడు కరాటే కార్తి అంటున్నారు. ఈ క్రమంలో హీరో శివ కార్తికేయన్ నటించిన 'డాక్టర్'తో మంచి గుర్తింపుతో పాటు విజయం కూడా వరించిందని కార్తి పేర్కొన్నారు. తాజాగా కరాటే కార్తి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమాలో విలన్ గా నటించి మెప్పించారు. మెగాస్టార్ చిరంజీవితో నటించడం అదృష్టమని అతని దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నానని, అసలు మెగాస్టార్ చాలా సాధారణ మనిషిలా ఉంటాడని అలా ఉండడం అతని గొప్పదనమని అలాగే అనిల్ రావిపూడి తో వర్క్ చేయడం చాలా ఎనర్జీ ఇచ్చిందని అతను చెప్పినట్లు చేస్తే చాలు ఎవరైనా మంచి ఆర్టిస్ట్ అవ్వొచ్చని ఆయన అన్నారు. సీఆర్‌పీఎఫ్‌లో పనిచేసిన తనకు బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సైతం వచ్చిందన్నారు. అఖిల భారత కరాటే పోటీల్లో ఏకంగా 13సార్లు చాంపియన్‌గా నిలిచిన ఆయన జిమ్నాస్టిక్, సిలంబాట్టం, జూడో, కిక్ బాక్సింగ్ క్రీడల్లో శిక్షణ తీసుకున్నట్టు పేర్కొన్నారు.

## దేవగుడి ట్రైలర్ లాంఛ్ 30న థియేట్రికల్ రిలీజ్



పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్ పై బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణ రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా రూపొందిన చిత్రం దేవగుడి. ఈ సినిమాలో ఈ అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ, రఘు కుంచె ప్రధాన పాత్రల్లో నటించారు. దేవగుడి సినిమా ఈ నెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. పలువురు సినీ పాత్రికేయుల సమక్షంలో హైదరాబాద్ లో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ - మీడియా మిత్రుల సమక్షంలో మా సినిమా ట్రైలర్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా సినిమా టీజర్ ను హీరో శ్రీకాంత్ గారు రిలీజ్ చేసి సపోర్ట్ అందించారు. ఈ చిత్రంలో స్నేహం, ప్రేమ, ఫ్యామిలీ ఎమోషన్స్ వంటి అన్ని అంశాలు ఆకట్టుకుంటాయి. నిజ జీవిత ఘటనల ఆధారంగా మంచి కథా కథనాలతో ఈ సినిమాను రూపొందించాను. స్క్రీన్ ప్లే చాలా షార్ప్ గా ఉంటుంది. సినిమాలోని ఒక్కో సీన్ అలా వెళ్తూ ఉంటుంది. ఎక్కడా ల్యాగ్ అనిపించదు. ఈ నెల 30న మా మూవీని థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నాం అన్నారు.

## 30న వరల్డ్ వైడ్‌గా త్రిముఖ

యోగేష్ కల్లె హీరోగా, సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా త్రిముఖ. అకృతి అగర్వాల్, సీఐడి ఆదిత్య శ్రీవాస్తవ, మొట్టా రాజేంద్రన్, ఆశు రెడ్డి, సాహితీ దాసరి, ప్రవీణ్, షకలక శంకర్, సుమన్, రవి ప్రకాష్, జీవా, సమ్మెట గాంధీ, జెమినీ సురేశ్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అఖిరా డ్రీమ్ క్రియేషన్స్ బ్యానర్ మీద శ్రీదేవి మద్దాలి, రమేష్ మద్దాలి నిర్మిస్తున్నారు. ఈ మూవీకి రాజేష్ నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. ఐదు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రానున్న త్రిముఖ సినిమాని ఈ నెల 30న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. త్రిముఖ సినిమా డేట్ అనౌన్స్ మెంట్ ప్రెస్ మీట్ హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజేశ్ నాయుడు మాట్లాడుతూ - ఒక మంచి కథతో, బలమైన స్క్రీన్ ప్లే తో త్రిముఖ చిత్రాన్ని రూపొందించాను. మూవీ ఫస్టాఫ్ అంతా ఎంటర్ టైన్ చేస్తుంది. సెకండాఫ్ తల పక్కకు తిప్పనంతగా ఎంగేజింగ్ గా థ్రిల్లింగ్ గా ఉంటుంది. సినిమాలోని ప్రతి క్యారెక్టర్ కు ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి పాత్ర ఒక మంచి విషయాన్ని తెలియజేస్తుంది. రొటీన్ సినిమాలకు తప్పకుండా భిన్నంగా ఉండేలా ప్రయత్నించాం. యోగేష్ కు నటుడిగా పేరు తెచ్చే మూవీ అవుతుంది. సన్నీ లియోన్ గారిని ఇప్పటిదాకా గ్లామర్ యాంగిల్ లోనే చూశారు. ఆమెలోనూ ఒక నటి ఉంటుంది. ఆమె నటిగా పర్ ఫార్మెన్స్ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో సన్నీ లియోన్ గారిని తీసుకున్నాం. ప్రవీణ్, జెమినీ సురేష్ క్యారెక్టర్స్ ఆకట్టుకుంటాయి. ప్రవీణ్ ఎంతో సపోర్ట్ చేశారు. జెమినీ సురేష్ చిన్న క్యారెక్టరైనా ఇంపాక్ట్ తెచ్చేలా నటించారు. 30న రిలీజ్ కు వస్తున్న త్రిముఖ చిత్రాన్ని ఆదరించాలి రిక్వెస్ట్ చేస్తున్నా. అన్నారు.



## ప్రశంసల వర్షం అందుకుంటున్న చీకటిలో



శోభిత ధూళిపాళ, విశ్వదేవ్ రచకొండ ప్రధాన పాత్రలలో నటించిన క్రైమ్ థ్రిల్లర్ చీకటిలో ఇటీవల ప్రైమ్ వీడియోలో విడుదలైంది. ప్రైమ్ వీడియో చాలా కాలంగా భారతదేశంలో ప్రముఖ వినోదాన్ని వేదికగా ఉంది. వివిధ జానర్‌లలో అనేక ఐకానిక్ షోలు, సినిమాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఓటీటీ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తోంది ప్రేమ్ వీడియో. తన అద్భుతమైన లైనప్‌కు జోడిస్తూ, ఈ ప్లాట్‌ఫారమ్ ఇటీవల మరో ఉత్కంఠభరితమైన తెలుగు క్రైమ్ థ్రిల్లర్ చీకటిలోను తీసుకువచ్చింది. ఇది ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తుందని చెప్పినట్లుగానే ఆ స్థాయిలో ప్రశంసలు అందుకుంటుంది. ప్రేక్షకులతో పాటు ప్రముఖుల చేత ఒకే విధంగా ఆసక్తిని రేకెత్తించిన దాని ట్రైలర్ ఆ తర్వాత జనవరి 23న ప్రైమ్ వీడియోలో విడుదలైంది. శోభిత ధూళిపాళ, విశ్వదేవ్ రచకొండ ప్రధాన పాత్రలలో నటించిన చీకటిలో ఒక సరికొత్త విభిన్నమైన కథను అందిస్తుంది. ఈ ఉత్కంఠభరితమైన క్రైమ్ థ్రిల్లర్ ప్రేక్షకులనే కాకుండా ప్రముఖుల హృదయాలను కూడా గెలుచుకుంటోంది. రానా దగ్గుబాటి, అభినవ్ గోమటం వంటి ప్రముఖులు సోషల్ మీడియాలో ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూ, దాని గురించి ప్రస్తావించారు. రానా దగ్గుబాటి సినిమా పోస్టర్‌ను షేర్ చేస్తూ, "చీకటిలో ఇప్పుడు ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్ అవుతోంది" అని రాశారు.

## క్రైమ్ థ్రిల్లర్ 'జమాన' సెన్సార్ పూర్తి



సూర్య శ్రీనివాస్, సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జమాన'. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తేజస్వి అడప నిర్మాత గా వ్యవహరించారు. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఇటీవల గ్రాండ్ గా జరిగింది, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి, యు/ఏ సర్టిఫికెట్ పొందిన ఈ మూవీ జనవరి 30న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదల కాబోతోంది. జమాన సినిమా డిఫరెంట్ గా ఉంటుంది, మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ తో ఈ సినిమాను తీయడం జరిగింది. సినిమా ఆద్యంతం వినోదంతో పాటు ఊహించని ట్విస్ట్ లు ఉంటాయి. ఈ సినిమాను దర్శకుడు భాస్కర్ చాలా గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో నడిపించారు. సినిమా తప్పకుండా అందరిని అలరిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.

## సుమతీ శతకం నుండి రెండవ పాట

విజన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాతగా ఎం.ఎం. నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్ట, జె.డి.వి ప్రసాద్, మలక్‌పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేయగా ఎస్. హలేష్ సినిమాటోగ్రాఫర్ గా చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ఫస్ట్ లుక్ ? టీజర్ కు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. ఫిబ్రవరి 6వ తేదీన మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఈ చిత్రం నుండి వచ్చిన పాట సుమతి సుమతి.... కృష్ణ మాదినేని రాసిన ఈ పాటకు గోల్డ్ దేవరాజ్ స్వరాన్ని అందించగా సుభాష్ ఆనంద్ సంగీతం ఈ పాటను మరింత వినసంపుడిగా మార్చింది.నా కుట్టీ కుట్టీ సుమతీ, నా చిట్టీ చిట్టీ సుమతీ... అంటూ సాగిన ఈ సాంగ్ విజువల్స్ చూస్తే అమర్దీప్ తాను ప్రేమించిన అమ్మాయి గురించి పాడుతున్నట్లు తెలుస్తుంది. అలాగే పాటలోని డాన్స్ స్టెప్స్ కూడా సింపుల్ గా ఉంటూనే సరికొత్తగా ప్రేక్షకులను ఆకర్షించేలా ఉన్నాయి.



## కామెడీ టైమింగ్‌తో రాకాస



సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా దూసుకుపోతోన్న నిహారిక కొణిదెల 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో జాతీయ స్థాయిలో నిర్మాతగా మంచి గుర్తింపుని సాధించిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు జీ స్టూడియోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక నిర్మిస్తోన్న చిత్రం 'రాకాస'. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ ఈ చిత్రంతో మొదటి సారి సోలో హీరోగా తెరపైకి రాబోతోన్నారు. ఈ సినిమాకి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని ఏప్రిల్ 3న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టైటిల్ మోషన్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలలిసిందే. ఈ క్రమంలో తాజాగా 'రాకాస' గ్లింప్స్ వదిలి అందరిలోనూ చిత్రం మీద ఆసక్తిని రేకెత్తించారు. 'యుగయుగాలుగా ప్రతీ కథలో ఒక సమస్య.. ఆ సమస్యను ఛేదించడానికి ఓ వీరుడు పుడతాడు.. ఆ వీరుడు ఎవరో అని తెలిసేలోపే నిశ్శబ్దంగా పని ముగిస్తాడు.. ఈ కథలో ఆ వీరుడు నేనే' అంటూ ఓ రేంజ్ లెవెల్ ఎలివేషన్ ఇస్తూ గ్లింప్స్ సాగింది. అయితే ఆ తరువాత ఒక్కసారిగా అది కామెడీ, సెటైరికల్ టర్న్ ఇచ్చుకుంది. ఇక ఇందులో సంగీత్ శోభన్ తన కామెడీ టైమింగ్‌తో మళ్లీ మెప్పిస్తాడని, అందరినీ ఆకట్టుకుంటాడని ఈ గ్లింప్స్‌తోనే చెప్పేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044